RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 66, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 08 - జూన్ - 2026 , వెల రూ.5/-

## విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలు కావద్దు.. భారత యువతకు నితిన్ నబిన్ పిలుపు!



భారతీయ యువత ఎవరి మాటలకు లొంగబోదన్న నితిన్ నబిన్

యువతను ప్రభావితం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని విమర్శలు

దేశ పురోగతి యువత కష్టపడే తత్వంపైనే ఆధారపడి ఉందన్న బీజేపీ చీఫ్

2లో

## భారత్‌పై ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు.. తగ్గుతున్న జననాల రేటుపై ఆందోళన




భారత్‌లో జననాల రేటు గణనీయంగా తగ్గుతోందన్న మస్క్

మీడియా సంస్థ 'ఏఎఫ్ పోస్ట్' షేర్ చేసిన డేటాను ప్రస్తావిస్తూ మస్క్ 'ఎక్స్' పోస్ట్

ప్రతిస్థాపన స్థాయి 2.1 కంటే కిందకు పడిపోయిన జననాల రేటు

2లో

## ఖనిజాన్వేషణలోనూ ఏఐ... రూ.100 కోట్లతో భారత్ భారీ ముందడుగు



ఖనిజాన్వేషణ కోసం రూ.100 కోట్లతో ప్రత్యేక కేంద్రం

బెంగళూరులో ఏర్పాటు చేయనున్న జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ వినియోగం

2లో

# రేవంత్ 'హిట్లర్' వ్యాఖ్యలపై కేటీఆర్ కౌంటర్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం
- మీకు హిట్లరే స్ఫూర్తి అంటూ ఎద్దేవా
- మీ హంతక ఏజెన్సీ పేరు హైడ్రా అని విమర్శ
- తమ పాలన అంబేద్కర్, గాంధీ ఆశయాలకు అనుగుణమని వెల్లడి
- బెంగళూరులో రేవంత్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా పోస్ట్



2

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డికి హిట్లరే స్ఫూర్తి అని, ఆయన నియంతలను పూజిస్తారని ఆరోపించారు. నిన్న బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో

# 'హైడ్రా'కు హిట్లరే స్ఫూర్తి.. సీఎం రేవంత్ వ్యాఖ్యలతో దుమారం

- హిట్లర్ స్ఫూర్తితోనే హైడ్రా ఏజెన్సీని ఏర్పాటు చేశానన్న సీఎం రేవంత్
- బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో వ్యాఖ్యలు
- రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల తీవ్ర ఆగ్రహం
- ఇది కాంగ్రెస్ హిట్లర్, ఎమర్జెన్సీ మనస్తత్వానికి నిదర్శనమన్న బీజేపీ
- చారిత్రకంగా రేవంత్ వాదనలో నిజం లేదంటున్న నిపుణులు



2లో

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో పెను దుమారం రేపుతున్నాయి. రాష్ట్రంలో ఆక్రమణల తొలగింపు, విపత్తుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన 'హైడ్రా' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) వ్యవస్థకు జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్ స్ఫూర్తితో పేరు పెట్టానని ఆయన స్వయంగా చెప్పడమే ఈ వివాదానికి కారణమైంది. బెంగళూరులో నిన్న జరిగిన 'ది హిందూ' హడిల్ సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. చెరువులు, ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణలపై హైడ్రా ఏజెన్సీ తీసుకుంటున్న కఠిన చర్యలను సమర్థించుకుంటూ రేవంత్ రెడ్డి మాట్లాడారు. "హైడ్రా అనే పదం హిట్లర్‌కు చాలా ఇష్టమైనది. ఆయన కోర్ టీమ్‌ను హైడ్రా అని పిలిచేవారు, వారు ఎవరినైనా హతమార్చగలరు. అందుకే నేను హిట్లర్ నుంచి స్ఫూర్తి పొంది దీనికి హైడ్రా అని పేరు పెట్టాను" అని ఆయన వివరించారు. అయితే, రేవంత్ రెడ్డి వాదనలో

## మోదీ ఇచ్చిన వజ్రాన్ని సొంతం చేసుకోలేకపోయిన జిల్ బైడెన్.. ఆత్మకథలో ఆసక్తికర విషయాల వెల్లడి

- ప్రధాని మోదీ బహూకరించిన ల్యాబ్-గ్రోన్ వజ్రంపై జిల్ బైడెన్ ఆసక్తి
- యూఎస్ నిబంధనల ప్రకారం వజ్రం ప్రభుత్వ సొత్తుగా గుర్తింపు
- మోదీ చెప్పిన ధర కంటే అమెరికా అధికారులు కట్టిన విలువే ఎక్కువ
- ధర భారీగా ఉండటంతో సొంతం చేసుకోలేకపోయిన మాజీ ఫస్ట్ లేడీ
- అధికారిక ఈవెంట్లలో ధరించి, వైట్ హౌస్ వీడాక తిరిగి ప్రభుత్వానికి అప్పగింత



2

ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ గతంలో తనకు బహూకరించిన ఒక అరుదైన వజ్రాన్ని తన వద్దే ఉంచుకోవాలని అనుకున్నానని, కానీ అమెరికా ప్రభుత్వ నిబంధనలు, దాని భారీ విలువల కారణంగా చివరికి దానిని వెనక్కి ఇచ్చేయాల్సి వచ్చిందని అమెరికా మాజీ ఫస్ట్ లేడీ డాక్టర్ జిల్ బైడెన్ వెల్లడించారు. ఈ వారం మార్కెట్లోకి విడుదలైన ఆమె ఆత్మకథ 'వ్యూ ఫ్రమ్ ద ఈస్ట్ వింగ్: ఎ మెమోయిర్' పుస్తకంలో వైట్ హౌస్ జీవితం, విదేశీ పర్యటనల్లో వచ్చే బహుమతులపై ఉండే కఠినమైన నిబంధనల గురించి ఆమె పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

## పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం.. ఉమ్మడి నెల్లూరు జిల్లా కమిటీల రద్దు



2

అమరావతి, : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పార్టీ నాయకత్వంలో క్రమశిక్షణ లోపించడం, పార్టీ విధి విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఉన్న అన్ని కమిటీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

## కూటమి ప్రభుత్వానికి ఏపీజేఏసీ హెచ్చరిక.. డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమమే!



2లో

ప్రభుత్వ ఉద్యోగుల డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్

మధ్యంతర భృతి, కొత్త పీఆర్సీ అమలుపై ప్రభుత్వం స్పందించాలని సూచన

డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమానికి సిద్ధమని ఏపీ జేఏసీ హెచ్చరిక

# ఏపీలో రేర్ ఎర్త్ హబ్.. రష్యా సంస్థతో మాస్కోలో మంత్రి లోకేష్ కీలక భేటీ

- మాస్కోలో రష్యా రేర్ ఎర్త్ సంస్థ 'గిరెడ్‌మెట్'తో మంత్రి నారా లోకేష్ భేటీ
- ఉత్తరాంధ్రలో రేర్ ఎర్త్ రిఫైనింగ్ హబ్ ఏర్పాటుకు ప్రతిపాదన
- నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ల తయారీ కేంద్రంపై చర్చలు
- భారత ఈవీ, పవన విద్యుత్ మార్కెట్లే లక్ష్యంగా ప్రాజెక్టులు
- మాస్కోలోని అణుశక్తి మ్యూజియాన్ని సందర్శించిన లోకేష్




2లో

అమరావతి: రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రష్యాలో పర్యటిస్తున్న ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్, మాస్కోలో కీలక సమావేశంలో పాల్గొన్నారు. రష్యాకు చెందిన ప్రముఖ రేర్ ఎర్త్ ఖనిజాల సంస్థ 'గిరెడ్‌మెట్ ఇనిస్టిట్యూట్' ప్రతినిధులతో ఆయన భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండు కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు గల అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాల్లో లభించే భారీ ఖనిజ వనరులను ఉపయోగించుకుని, ఒక డీప్ ప్రాసెసింగ్, రేర్ ఎర్త్ ఎలిమెంట్ (ఆర్ఈఈ) రిఫైనింగ్ హబ్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ ప్రతిపాదించారు. అలాగే, భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ), పవన విద్యుత్ మార్కెట్ల అవసరాలను తీర్చేందుకు గిరెడ్‌మెట్ సాంకేతికతతో నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ ఉత్పత్తి

## అవినీతిపై సీఎం విజయ్ ఉక్కుపాదం.. టాస్మాక్ అక్రమ వసూళ్లకు తొలి క్యాబినెట్ మీటింగ్‌లోనే చెక్!



- 'టాస్మాక్'పై విజయ్ కీలక నిర్ణయం
- మద్యం అమ్మకాల్లో లీకేజీలు, అనధికారిక 'పార్టీ ఫండ్' వసూళ్లను తక్షణమే అడ్డుకోవాలని ఆదేశం
- ఈ అక్రమ వసూళ్ల ద్వారా నెలకు రూ. 102 కోట్ల మేర ప్రభుత్వ ఖజానాకు గండి

ఢిల్లీ: తమిళనాడు ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం అధినేత సి.జోసెఫ్ విజయ్ తన మార్క్ పాలనను ప్రారంభించారు. శుక్రవారం జరిగిన తన తొలి క్యాబినెట్ సమావేశంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధిక ఆదాయాన్ని తెచ్చిపెట్టే ప్రభుత్వ మద్యం విక్రయాల సంస్థ

## 'జగన్ పాలన సంక్షేమం.. చంద్రబాబు పాలన సంక్షోభం'




2లో

రాష్ట్రానికి పట్టిన చంద్రగ్రహణం ఐదేళ్లు పట్టి పీడిస్తూనే ఉంటుంది

సూపర్ సిక్స్ పథకాలు.. సూపర్ సిక్స్ మోసాలు.

కూటమి ప్రభుత్వాన్ని ముంచే ప్రభుత్వం

"చంద్రబాబు పాలనలో ఏ వర్గమూ సంతృప్తిగా లేదు

## విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలు కావద్దు..
# భారత యువతకు నితిన్ నబిన్ పిలుపు!

ఢిల్లీ: భారత యువత విదేశాల్లో కూర్చున్న కొందరు వ్యక్తుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారిందని, వారు ఎవరి మాటలకూ లొంగరని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పేర్కొన్నారు. ప్రతికూల రాజకీయాలకు యువత దూరంగా ఉంటూ, సానుకూల దృక్పథంతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నీట్-యూజీ , సీబీఎస్ఈ పరీక్షల్లో జరిగిన అక్రమాలపై ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించిన భారీ నిరసన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఝార్ఖండ్ రాజధాని రాంచీలో శనివారం జరిగిన 'మేధావుల సదస్సు' లో నితిన్ నబిన్ ప్రసంగించారు. విదేశీ గడ్డపై నుంచి డిజిటల్ క్యాంపెయిన్ల ద్వారా భారతీయ యువతను ప్రభావితం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. "విదేశాల్లో కూర్చుని తామే భారత యువతకు దిశా నిర్దేశం చేయగలమని, వారిని కీలుబొమ్మలుగా మార్చవచ్చని కొందరు భావిస్తున్నారు. కానీ, భారత యువత గ్రామాల్లోని రైతుల మధ్య, కోచింగ్ సెంటర్లలో, కాలేజీ క్యాంపస్‌లలో నివసిస్తున్నారు. కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం వారు కీలుబొమ్మలుగా మారడానికి సిద్ధంగా లేరు" అని ఆయన ఉద్ఘాటించారు.

ప్రజాస్వామ్య నిరసనలు ఓకే.. కానీ..

దేశ భవిష్యత్తు యువత కష్టపడే తత్వంపైనే ఆధారపడి ఉందన్న నబిన్.. వారిని ప్రతికూల రాజకీయాల్లోకి లాగాలని చూస్తున్న శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలిపే హక్కు అందరికీ ఉందని, అయితే ప్రజాస్వామ్య ప్రమాణాలను కాలరాసే ప్రయత్నాలను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికలను దేశాభివృద్ధికి ఉపయోగించాలి తప్ప, సమాజంలో అలజడులు సృష్టించడానికి కాదని హితవు పలికారు. అమెరికా నుంచి తిరిగి వచ్చిన పొలిటికల్ సైంటిస్ట్ అభిజీత్ దిప్కే స్థాపించిన 'కాక్రోచ్ జనతా పార్టీ' కి సోషల్ మీడియాలో మిలియన్ల కొద్దీ ఫాలోవర్లు ఉన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ నిరసన కార్యక్రమం జరిగింది. పరీక్షల అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసనల వేడి దేశవ్యాప్తంగా రాజకీయ చర్చకు దారితీసిన తరుణంలో.. బీజేపీ జాతీయ అధ్యక్షుడి వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి.

## భారత్‌పై ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు..
# తగ్గుతున్న జననాల రేటుపై ఆందోళన

ఢిల్లీ: ప్రపంచ కుబేరుడు, స్పేస్ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ భారత్‌కు సంబంధించి చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. భారతదేశంలో జననాల రేటు గణనీయంగా తగ్గుతోందని, ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన ప్రతిస్థాపన స్థాయి (రీప్లేస్‌మెంట్ లెవెల్) కంటే కిందకు పడిపోయిందని ఆయన హైలైట్ చేశారు. ఈ అంశంపై మీడియా సంస్థ 'ఏఎఫ్ పోస్ట్' షేర్ చేసిన డేటాను ప్రస్తావిస్తూ మస్క్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "భారత్‌లో జననాల రేటు ప్రతిస్థాపన స్థాయి కంటే తగ్గింది. ముఖ్యంగా, బాగా చదువుకున్న వారిలో ఈ రేటు చాలా వేగంగా క్షీణిస్తోంది" అని తన పోస్టులో పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో తొలిసారిగా మొత్తం సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) ప్రతి మహిళకు 2.1 పిల్లల అనే ప్రతిస్థాపన స్థాయి కంటే కిందకు పడిపోయిందని 'ఏఎఫ్ పోస్ట్' నివేదిక వెల్లడించింది. గత దశాబ్ద కాలంలోనే ఈ రేటు 2.3 నుంచి 1.9కి క్షీణించిందని తెలిపింది. ఢిల్లీలో అయితే ఈ రేటు 1.28 పడిపోయిందని, ఇది ఫిన్లాండ్ కంటే కూడా తక్కువని నివేదిక పేర్కొంది. ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ (యూఎన్ఎఫ్‌పీఏ) విడుదల చేసిన 'స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ రిపోర్ట్ 2025' కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరించింది. భారతదేశంలో సంతానోత్పత్తి రేటు 1.9గా నమోదైందని, ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన 2.1 కంటే తక్కువ అని స్పష్టం చేసింది. సంతానోత్పత్తి రేటు ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో ప్రతి తరం మునుపటి తరం కంటే చిన్నదిగా మారి, దేశ జనాభా క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందని నివేదిక విశ్లేషించింది. అయితే, జననాల రేటు తగ్గుతున్నప్పటికీ, 146 కోట్లకు పైగా జనాభాతో భారత్ ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా కొనసాగుతోంది. 2023లో చైనాను అధిగమించి భారత్ ఈ స్థానానికి చేరుకుంది. విద్య, పట్టణీకరణ పెరగడం, మహిళలు ఉద్యోగాల్లో చేరడం, మారుతున్న కుటుంబ ప్రాధాన్యతలు వంటివి జననాల రేటు తగ్గడానికి ప్రధాన కారణాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు, దేశంలో ఇప్పటికీ సామాజిక, ఆర్థిక అసమానతలు, ప్రసూతి మరణాలు, లింగ వివక్ష వంటి సవాళ్లు ఉన్నాయని యూఎన్ఎఫ్‌పీఏ నివేదిక తెలిపింది.

## ఖనిజాన్వేషణలోనూ ఏఐ...
# రూ.100 కోట్లతో భారత్ భారీ ముందడుగు

ఢిల్లీ: భారత ఖనిజాన్వేషణ రంగంలో సాంకేతికతను అందిపుచ్చుకుంటూ కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో కీలకమైన, భూగర్భంలో లోతుగా ఉన్న ఖనిజ నిక్షేపాలను గుర్తించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం రూ.100 కోట్ల వ్యయంతో బెంగళూరులో "డేటా ప్రాసెసింగ్, ఇంటర్‌ప్రిటేషన్ అండ్ ఇంటిగ్రేషన్ సెంటర్" (డీపీఐఐసీ)ను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) నెలకొల్పనుంది. ఈ కేంద్రం దశాబ్దాలుగా సేకరించిన భూగర్భ, భౌగోళిక, రసాయన, ఉపగ్రహ డేటాను విశ్లేషించడానికి ఒక ప్రధాన హబ్‌గా పనిచేస్తుంది. ఏఐ, మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీల సహాయంతో ఖనిజాలు లభించే అధిక సంభావ్యత ఉన్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక మ్యాపులను రూపొందిస్తుంది. దీనివల్ల సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు నష్టభయం కూడా తగ్గుతుంది. రాబోయే ఐదేళ్లలో దాదాపు 8.5 లక్షల చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో ఖనిజ సంభావ్యతపై ఈ కేంద్రం విశ్లేషణ చేయనుంది. ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధనం, సెమీకండక్టర్లు, రక్షణ రంగాలకు అవసరమైన కీలక ఖనిజాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలన్న జాతీయ లక్ష్యంలో భాగంగా ఈ ప్రాజెక్టును చేపట్టారు. నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌లో ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఈ అత్యాధునిక కేంద్రం ఏర్పాటు ప్రణాళికలు కొంతకాలంగా కొనసాగుతుండగా, జూన్ 7న దీనిపై స్పష్టమైన ప్రకటన వెలువడింది. ఈ పరిణామం ఖనిజ భద్రత కోసం సాంకేతికతను ఉపయోగించుకోవడంలో ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోందని, ఇది దేశ ఖనిజాన్వేషణలో ఒక గేమ్-ఛేంజర్‌గా నిలుస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# రేవంత్ 'హిట్లర్' వ్యాఖ్యలపై కేటీఆర్ కౌంటర్

మొదటి పేజీ తరువాయి

ఆయన నియంతలను పూజిస్తారని ఆరోపించారు. నిన్న బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "మీ స్ఫూర్తి హిట్లర్! మీ హంతక విజన్కు పేరు హైడ్రా! మీరు నియంతలను పూజిస్తూ, కూల్చివేతల గురించి గొప్పగా చెప్పుకుంటున్నారు" అని కేటీఆర్ తన పోస్టులో ఘాటుగా విమర్శించారు. "మేం మీ అంత తెలివైన వాళ్లం కాదు రేవంత్! అందుకే మేం అంబేద్కర్ రాజ్యాంగం, గాంధీజీ దార్శనికత, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పాలించాం" అని పేర్కొన్నారు. నిన్న బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైడ్రా పేరు వెనుక తనకు స్ఫూర్తి హిట్లర్ అని వెల్లడించారు. హిట్లర్ కు హైడ్రా అనే టీమ్ ఉండేదని, హిట్లర్ ప్రత్యర్థుల పనిబట్టడమే ఆ టీమ్ పని అని పేర్కొన్నారు. రేవంత్ చేసిన ఈ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది.

## 'హైడ్రా'కు హిట్లరే స్ఫూర్తి..
## సీఎం రేవంత్ వ్యాఖ్యలతో దుమారం

మొదటి పేజీ తరువాయి

అందుకే నేను హిట్లర్ నుంచి స్ఫూర్తి పొంది దీనికి హైడ్రా అని పేరు పెట్టాను" అని ఆయన వివరించారు. అయితే, రేవంత్ రెడ్డి వాదనలో చారిత్రక నిజం లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో హిట్లర్‌కు 'హైడ్రా' పేరుతో ఎలాంటి హంతక బృందం లేదని, వాస్తవానికి నాజీ జర్మనీపై బ్రిటన్ వైమానిక దళం జరిపిన బాంబు దాడి ఆపరేషన్‌కు ఆ పేరుందని చరిత్రకారులు చెబుతున్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఇది కాంగ్రెస్ పార్టీ 'హిట్లర్, ఎమర్జెన్సీ మనస్తత్వానికి' నిదర్శనమని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు. దీన్ని 'తానాషాహి' (నియంతృత్వం) అని అభివర్ణించారు. గతంలో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీని గుర్తుచేస్తూ, ఇది కాంగ్రెస్ నైజమని విమర్శించారు. అటు బీఆర్ఎస్ పార్టీ కూడా రేవంత్ వ్యాఖ్యలను ఖండించింది. సోషల్ మీడియాలో సైతం ఈ వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

## పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం.. ఉమ్మడి నెల్లూరు జిల్లా కమిటీల రద్దు

మొదటి పేజీ తరువాయి

జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఉన్న అన్ని కమిటీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు. పార్టీ మద్దతుదారులు, జనసైనికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. జనసేన సిద్ధాంతాలు, విధానాలకు అనుగుణంగా పార్టీని బలోపేతం చేయాలని, అయితే కొందరు నాయకుల ప్రవర్తన ఆ లక్ష్యాలకు విరుద్ధంగా ఉందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారని పేర్కొన్నారు. జిల్లాలో నాయకుల మధ్య విభేదాలు, సమన్వయ లోపం, క్రమశిక్షణారాహిత్యం కారణంగా పార్టీ కార్యకర్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ పరిస్థితుల్లో పార్టీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఉమ్మడి నెల్లూరు జిల్లా, నగర, మండల, గ్రామస్థాయి కమిటీలన్నింటినీ రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అలాగే జిల్లా సమన్వయ బాధ్యతలు నిర్వహిస్తున్న వారితో పాటు కమిటీల్లోని ఇతర సభ్యులను కూడా తమ బాధ్యతల నుంచి తప్పిస్తున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. క్రమశిక్షణ లేని చోట పార్టీ వ్యవస్థ నష్టపోవాల్సి వస్తుందని, అందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పవన్ కల్యాణ్ వివరించారు. కొద్ది రోజుల క్రితం ఉమ్మడి ప్రకాశం జిల్లా కమిటీని కూడా ఇదే కారణాలతో రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కొత్త కమిటీ నియామకం జరిగే వరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ వ్యవహారాలు జనసేన కేంద్ర కార్యాలయం నేరుగా పర్యవేక్షిస్తుందని పవన్ కల్యాణ్ ప్రకటించారు.

# మోదీ ఇచ్చిన వజ్రాన్ని సొంతం చేసుకోలేకపోయిన జిల్ బైడెన్.. ఆత్మకథలో ఆసక్తికర విషయాల వెల్లడి

మొదటి పేజీ తరువాయి



విదేశీ పర్యటనల్లో వచ్చే బహుమతులపై ఉండే కఠినమైన నిబంధనల గురించి ఆమె పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 2023 జూన్‌లో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఆయన జిల్ బైడెన్‌కు భారతదేశంలో స్వదేశీ సాంకేతికతతో తయారు చేసిన 7.5 క్యారెట్ల కృత్రిమ వజ్రాన్ని బహూకరించారు. "ఆ వజ్రం చాలా అద్భుతంగా ఉంది. ల్యాబ్-గ్రోన్ వజ్రాల తయారీలో భారత్ సాధించిన ప్రగతికి అది ఒక ప్రతీకగా నిలిచింది. ఆ గిఫ్ట్ నన్ను ఎంతగానో ఆకర్షించింది" అని జిల్ బైడెన్ తన పుస్తకంలో రాసుకొచ్చారు.

రూల్స్ అడ్డువచ్చాయి

అమెరికా నైతిక నిబంధనల ప్రకారం వైట్ హౌస్ అధికారిక హోదాలో అందుకునే ఏ బహుమతి అయినా వ్యక్తిగత సొత్తు కాదు, అది అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి చెందుతుంది. అయితే, సదరు బహుమతిని మార్కెట్ ధర చెల్లించి సొంతం చేసుకునే అవకాశం ఉంటుంది. "ఈ వజ్రం తన సొంత ఊరిలో 2,500 డాలర్లు (దాదాపు రూ. 2 లక్షలు)తో తయారైందని, దానికి సంబంధించిన బిల్లు కూడా ఉందని ప్రధాని మోదీ నాతో చెప్పారు. దాంతో, అంత తక్కువ ధర అయితే నేనే డబ్బులు కట్టి ఆ వజ్రాన్ని కొనేద్దామని అనుకున్నాను" అని జిల్ బైడెన్ పేర్కొన్నారు. కానీ, ఆమె ప్లాన్ కాస్తా అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ వాల్యుయేషన్‌తో మారిపోయింది. అమెరికా అధికారులు ఆ వజ్రాన్ని పరిశీలించి దాని విలువ ఏకంగా 20,000 డాలర్లు (సుమారు రూ. 16.6 లక్షలు) గా నిర్ధారించారు. మోదీ చెప్పిన ధర కంటే అధికారులు కట్టిన విలువ చాలా ఎక్కువగా ఉండటంతో ఆమె ఆ వజ్రాన్ని సొంతం కొనాలనే ఆలోచనను విరమించుకున్నారు. ఆ తర్వాత నిబంధనల ప్రకారం ఆ వజ్రాన్ని కేవలం అధికారిక వేడుకల కోసం అద్దెకు తీసుకుని వేసుకునేలా ఉంచుకుంది.. జిల్ బైడెన్ దాన్ని ఒక ఉంగరంలో చేయించుకుని వైట్ హౌస్ ఈవెంట్లలో ధరించారు. అయితే, బైడెన్ ప్రభుత్వం ముగిసి వైట్ హౌస్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ఆ ఉంగరాన్ని తిరిగి ప్రభుత్వ స్టోరేజ్ రూమ్‌కు అప్పగించినట్లు ఆమె తెలిపారు. ఇదే సందర్భంలో ఫ్రెంచ్ ఫస్ట్ లేడీ బ్రిగిట్టే మాక్రాన్ ఇచ్చిన బ్రాస్‌లెట్ ధర తక్కువగా ఉండటంతో దానిని తానే సొంత డబ్బులు పెట్టి కొనుక్కున్నానని, ఉక్రెయిన్ ఇచ్చిన ఒక బ్రోచ్ విలువను అధికారులు 14,063 డాలర్లుగా తేల్చారని జిల్ బైడెన్ తన పుస్తకంలో గుర్తు చేసుకున్నారు.

## కూటమి ప్రభుత్వానికి ఏపీజేఏసీ హెచ్చరిక..
# డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమమే!

అమరావతి: ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ ఆర్థిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమ కార్యాచరణకు దిగుతామని ఏపీజేఏసీ అమరావతి ప్రభుత్వాన్ని హెచ్చరించింది. విజయవాడలో ఆదివారం ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 28 జిల్లాల ప్రతినిధులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు చెల్లించాల్సిన కరువు భత్యం (డీఏ) బకాయిలను వెంటనే విడుదల చేయాలని, మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని, కొత్త వేతన సవరణ సంఘం (పీఆర్సీ)ను అమలు చేయాలని నాయకులు ప్రధానంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ అంశాలపై త్వరగా స్పందించకపోతే ఉద్యమించడమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం 13 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ సోమవారం జూన్ 8 నుంచి తన కార్యాచరణను ప్రారంభిస్తుందని వెల్లడించారు. తమ పోరాటానికి ఇతర ఉద్యోగ సంఘాల నుంచి మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన ఈ కీలక అంశాలపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. కాగా, ఏపీఎన్జీఓ భవిష్యత్తు కార్యాచరణపై సోమవారం మరో ప్రత్యేక సమావేశం జరగనున్నట్లు నాయకులు తెలిపారు.

## 'జగన్ పాలన సంక్షేమం.. చంద్రబాబు పాలన సంక్షోభం'




తిరుపతి: రాష్ట్రానికి పట్టిన చంద్రగ్రహణం ఐదేళ్లు పట్టి పీడిస్తూనే ఉంటుందని వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. టీడీపీ అంటే తెలివిగా దోచుకునే పార్టీ, తెలుగు దొంగల పార్టీగా అభివర్ణించారు. కార్యకర్తల పేరుతో రౌడీలను పెంచిపోషిస్తున్నారంటూ భూమన మండిపడ్డారు. "వైఎస్ జగన్ పాలన సంక్షేమం.. కూటమి పాలన సంక్షోభం. సూపర్ సిక్స్ పథకాలు.. సూపర్ సిక్స్ మోసాలు. కూటమి ప్రభుత్వాన్ని ముంచే ప్రభుత్వమని ప్రజలు అనుకుంటున్నారు. ఆడబిడ్డ నిధి ఎక్కడని మహిళలు ప్రశ్నిస్తున్నారు. నిరుద్యోగ భృతి ఎక్కడని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. తల్లికి వందనం పథకాన్ని చంద్రబాబు ఎగ్గొట్టారు. ఫ్రీ బస్సు కష్టాలకుల తయారైంది. దీపం పథకం పేదల పాలిట శాపంగా మారింది. గ్రాఫిక్‌తో గ్యాస్ కొడుతూ వెలగని దీపాన్ని చంద్రబాబు ఇస్తున్నారు" అంటూ భూమన ఆగ్రహం వ్యక్తం చేశారు. "చంద్రబాబు పాలనలో ఏ వర్గమూ సంతృప్తిగా లేదు. అన్నదాతలకు కష్టాలు... చంద్రన్న దాతలకు సుఖీభవ. ప్రభుత్వ ఉద్యోగులను నిండా ముంచారు. విద్యారంగం కూటమి పాలనలో హీన దశకు వెళ్లింది. కూటమి పాలనలో పాఠశాలలు నిర్వీర్యమయ్యాయి, ప్రభుత్వ పాఠశాలలకు చంద్రగ్రహణం పట్టింది. ఆంధ్రప్రదేశ్‌ను అప్పులప్రదేశ్‌గా మార్చారు. తాగుడు ఆంధ్రాగా రాష్ట్రాన్ని చంద్రబాబు మార్చారు. ఇంటింటికి కాదు.. వీధివీధికి బెల్ట్ షాపు తెచ్చారు. గోల్డెన్ కట్టింది నేనే, సముద్రాన్ని తవ్వించింది నేనే అని బాబు చెప్పగలరు" అని భూమన ఎద్దేవా చేశారు. "ఎన్టీఆర్‌ను ఒక్కసారి వెన్నుపోటు పొడిచారు, ప్రజలను అనునిత్యం పొడుస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులను బానిసలుగా చూస్తున్నారు. చంద్రబాబు ధర్మపరిరక్షకుడు పవన్ కల్యాణ్. లోకేష్ సేవలో పవన్ లోకాలు మరిచిపోతున్నారు" అంటూ భూమన కరుణాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు.

## అవినీతిపై సీఎం విజయ్ ఉక్కుపాదం..
## టాస్మాక్ అక్రమ వసూళ్లకు తొలి క్యాబినెట్ మీటింగ్‌లోనే చెక్!

మొదటి పేజీ తరువాయి



శుక్రవారం జరిగిన తన తొలి క్యాబినెట్ సమావేశంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధిక ఆదాయాన్ని తెచ్చిపెట్టే ప్రభుత్వ మద్యం విక్రయాల సంస్థ 'టాస్మాక్' ప్రక్షాళనపై ఆయన ఉక్కుపాదం మోపారు. టాస్మాక్ హోల్‌సేల్, రవాణా, రిటైల్ విక్రయాలలో జరుగుతున్న భారీ నిధుల మళ్లింపును, అనధికారిక 'పార్టీ ఫండ్' వసూళ్లను తక్షణమే నిలిపివేయాలని అధికారులను ఆదేశించారు. మద్యం విక్రయాల ద్వారా వచ్చే ప్రతి రూపాయి నేరుగా ప్రభుత్వ ఖజానాకే చేరాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఉన్నతాధికారులు సీఎం విజయ్‌కు సమర్పించిన నివేదికల ప్రకారం.. టాస్మాక్ సరఫరా వ్యవస్థలో నెలకు సుమారు రూ. 102 కోట్ల మేర అనధికారిక వసూళ్లు జరుగుతున్నట్లు తేలింది. ఈ లెక్కన గత ఐదేళ్లలో దాదాపు రూ. 1,600 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు కాకుండా పక్కదారి పట్టినట్లు అంచనా వేస్తున్నారు. మద్యం తయారీదారుల నుంచి రిటైల్ దుకాణాల వరకు ప్రతి లిక్కర్ కేస్‌పై రూ. 90, బీర్ కేస్‌పై రూ. 40, వైన్ కేస్‌పై రూ. 20 చొప్పున ఈ అక్రమ వసూళ్ల నెట్‌వర్క్ నడుస్తోంది. దీనితో పాటు వివాదాస్పదంగా మారిన 'రూ. 10 ఖాళీ సీసాల డిపాజిట్ స్కీమ్'లో కూడా పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని గుర్తించారు. ఈ అక్రమాలను అరికట్టేందుకు జూన్ వివరం నాటికి డిపాజిట్ మొత్తాన్ని నేరుగా ఎంఆర్‌పీ (వీక్రా) లో కలపడం లేదా డిజిటల్ రీఫండ్స్ ప్రవేశపెట్టడం వంటి సంస్కరణలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

ఆదాయం పోయినా పర్లేదు

ఎన్నికల హామీల్లో భాగంగా పాఠశాలలు, ప్రార్థనా మందిరాలు, బస్టాండ్‌లకు 500 మీటర్ల పరిధిలో ఉన్న 717 మద్యం షాపులను మూసివేయాలని సీఎం విజయ్ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏడాదికి సుమారు రూ. 8,000 కోట్ల ఆదాయం తగ్గనుంది. అయినప్పటికీ, ఆ నష్టాన్ని భర్తీ చేయడానికి మద్యం ధరలను పెంచే ఆలోచన లేదని క్యాబినెట్ స్పష్టం చేసింది. ఈ సంస్కరణలపై మద్య నిషేధం, ఆబ్కారీ శాఖ మంత్రి కె. విగ్నేష్ మాట్లాడుతూ.. "అవినీతి ద్వారా లేదా ప్రజల బాధల ద్వారా వచ్చే ఆదాయం మా ప్రభుత్వానికి అవసరం లేదని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు. లీకేజీలను తక్షణమే అరికట్టి, ప్రజల సొమ్మును తిరిగి ప్రభుత్వ ఖజానాకు చేర్చడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. 'మద్య రహిత తమిళనాడు' లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రక్షాళనలో టాస్మాక్ తర్వాత మైనింగ్ శాఖలోని అక్రమాలపై సీఎం విజయ్ దృష్టి పెట్టనున్నట్లు సమాచారం. ఈ తొలి క్యాబినెట్ సమావేశంలో ఎన్నికల హామీలకు సంబంధించిన 436 పథకాలపై కూడా మంత్రుల బృందం సమగ్ర సమీక్ష నిర్వహించింది.

## ఏపీలో రేర్ ఎర్త్ హబ్..
## రష్యా సంస్థతో మాస్కోలో మంత్రి లోకేష్ కీలక భేటీ

మొదటి పేజీ తరువాయి



పవన విద్యుత్ మార్కెట్ల అవసరాలను తీర్చేందుకు గిరిడిమెంట్ సాంకేతికతతో నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పేందుకు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, "విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాల్లో ఉన్న భారీ ఖనిజ వనరులను ఆధారంగా డీప్ ప్రాసెసింగ్ ఓ రేర్ ఎర్త్ ఎలిమెంట్ (ఆర్ఈఈ) రిఫైనింగ్ హబ్ ఏర్పాటుకు, నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు భాగస్వామ్యం వహించాలని కోరాను" అని తెలిపారు. మాస్కోలోని అతిపెద్ద అణుశక్తి మ్యూజియాన్ని కూడా లోకేష్ సందర్శించారు. ఈ పర్యటన తనకు ఒక ప్రత్యేక అనుభూతినిచ్చిందని, విజ్ఞానం, చరిత్ర, సాంకేతికతల సమన్వయ వేదికగా ఈ మ్యూజియం నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

## కూటమి నేతలతో జూమ్ మీటింగ్..
# సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు



అమరావతి.: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి రెండేళ్లు, నరేంద్ర మోదీ ప్రధానిగా పాలన పగ్గాలు చేపట్టి 12 ఏళ్లు అయింది. ఈ నేపథ్యంలో డబుల్ ఇంజిన్ సర్కార్ పాలన విజయాలను రాష్ట్రంలో నిర్వహించే బహిరంగసభలను విజయవంతం చేయాలని కూటమిలోని రాజకీయ పక్షాల నేతలకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ఆదివారం రాజధాని అమరావతిలో కూటమి పక్షాల నేతలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జూన్ 9 వ తేదీన తిరుపతి వేదికగా జరగనున్న భారీ బహిరంగ సభ గురించి వారితో చర్చించారు. ఈ సభకు ఆయా పార్టీల కార్యకర్తలందరిని ఆహ్వానించాలని వారిని కోరారు. అలాగే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వారికి సోదాహరణంగా వివరించాలని వారికి సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మూడు ప్రాంతాలలో నిర్వహించే సభలను విజయవంతం చేయాలని వారిని సీఎం చంద్రబాబు కోరారు. టీడీపీ నుంచి పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు, జనసేన నుంచి మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ పి. హరిప్రసాద్, బీజేపీ నుంచి పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరయ్యారు. జూన్ 4వ తేదీన ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసంలో కూటమిలోని పార్టీల అగ్రనేతలు సమావేశమయ్యారు. ఏపీలో రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనతోపాటు కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఏర్పాటై 12 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో డబుల్ ఇంజిన్ సర్కార్ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఈ సమావేశంలో నేతలు చర్చించారు. అలాగే కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతల విమర్శల జోరుకు అడ్డుకట్ట వేయాలని భావించారు. ఈ నేపథ్యంలో డబుల్ ఇంజిన్ సర్కార్ పాలన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో జూన్ 9వ తేదీన తిరుపతిలో.. జూన్12 తేదీన రాజధాని అమరావతిలో.. జూన్ 15వ తేదీన విశాఖపట్నం వేదికగా ఈ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. దాంతో ఈ సభలను విజయవంతం చేయాలని ఈ జూమ్ మీటింగ్‌లో ఆయా పార్టీల అగ్రనేతలను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## వేమగిరి అభివృద్ధికి కృషి చేస్తున్నాం: హోంమంత్రి అనిత



అనకాపల్లి జిల్లా, : వేమగిరి అభివృద్ధికి ఎంతగానో తాము కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. వేమగిరిలో చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆదివారం ఎస్ రాయవరం మండలం వేమగిరిలో హోం మంత్రి అనిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనితకు ఘన స్వాగతం పలికారు గ్రామస్తులు. అడుగడుగున హారతులతో స్వాగతం పలికారు మహిళలు. వేమగిరిలో సాయిబాబా ఆలయంలో పూజలు చేశారు. రూ.70 లక్షల నిధులతో వేమగిరిలోని ధర్మవరం-యలమంచిలిలో నిర్మించిన రోడ్డును ప్రారంభించారు. అనంతరం విశాఖ డైరీ నిధులతో నిర్మించిన శ్రీ తులసి కల్యాణ మండపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. ప్రజల ఆశీర్వాదంతో మంచి మెజార్టీతో తాను గెలిచానని హోంమంత్రి అనిత చెప్పుకొచ్చారు. ఎన్నో కుటుంబాలకు వెలుగులు నింపిన వ్యక్తి ఆదారి తులసిరావు అని కొనియాడారు. తనను సొంత కూతురులాగే తులసిరావు చూసుకునేవారని చెప్పుకొచ్చారు. విశాఖ డైరీ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేస్తుంటారని ప్రస్తావించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో కూడా చాలా కార్యక్రమాలు చేశారని తెలిపారు. వేమగిరిలో రూ.70 లక్షలతో రోడ్డు నిర్మించామని అన్నారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాను.. ఇచ్చిన హామీ ప్రకారం రూ.70 లక్షలతో రోడ్డు వేశామని వెల్లడించారు. రూ.40 లక్షలతో రామాలయానికి నిధులు మంజూరయ్యాయని వివరించారు. రైతులకు సాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అడ్డరోడ్డు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. ఉపమాక ఆలయంలో హోం జరిగిన రెండు చోరీలల్లో దొంగలను పోలీసులు పట్టుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులను హోంమంత్రి అనిత అభినందించారు.

## విజయ్ ప్రభుత్వం మూడు నెలలు కూడా ఉండకపోవచ్చు..
# స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు..



ఢిల్లీ: డీఎంకే అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రస్తుత తమిళనాడు ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం మూడు నెలలైనా కొనసాగుతుందా అనే చర్చ ప్రజల్లో మొదలైందని అన్నారు. తమ కూటమిలోని పార్టీల మద్దతుతోనే ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోందని పేర్కొన్నారు. తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడిన స్టాలిన్.. విజయ్ ప్రభుత్వ పనితీరు గురించి స్పందించారు. 'విజయ్ ప్రభుత్వ పనితీరును ఆరు నెలల వరకు విమర్శించకూడదని నిర్ణయించుకున్నాం. అయితే ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ఆ నిర్ణయాన్ని పునఃపరిశీలించే పరిస్థితిని తీసుకొచ్చాయి. ఐదు, ఆరు నెలలు కాదు కదా.. మూడు నెలలైనా ఈ ప్రభుత్వం నిలుస్తుందా అనే సందేహం ప్రజల్లో కలిపిస్తోంది' అని స్టాలిన్ విమర్శించారు. ఓటర్లను కలవకుండా, బూత్ ఏజెంట్లను కూడా నియమించకుండా గెలిచిన పార్టీ ఎక్కువ రోజులు ఉంటుందని తాను అనుకోవడం లేదన్నారు. తమిళనాడులోని రాష్ట్రపతి పాలన విధించాలన్న డిమాండ్లను కూడా ఎదుర్కోవాల్సిన ఈ ప్రభుత్వం మనుగడ తమ కూటమిలోని భాగస్వామ్య పక్షాలను అనుమానించాల్సిన పరిస్థితిని స్టాలిన్ తెలిపారు (ఇవే అంతా చిదంబరం ఆరోపణలే). తాము అలా చేయకపోతే తమిళనాడులో బీజేపీ పాలనకు మార్గం సుగమమయ్యేదని, తమ కూటమిలోని పార్టీల మద్దతుతోనే ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోందని స్టాలిన్ పేర్కొన్నారు.

## రూ.1,511కోట్ల అభివృద్ధి పనులకు
# సీఎం రేవంత్ శంకుస్థాపన




హైదరాబాద్: ఉప్పల్ భగాయత్ లేఅవుట్‌లో రూ.1,511 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. 10 ఎకరాల్లో రూ.98కోట్లతో నిర్మించే మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణానికి సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. రూ.960 కోట్లతో ఏవోసీ సెంటర్‌లో ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టారు. అలాగే రూ.416కోట్లతో టీకేఆర్ కాలేజ్ జంక్షన్‌లో 6 లేన్ల ఫ్లై ఓవర్ నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. రూ.37.50కోట్లతో 100పడకల మల్కాజ్‌గిరి జిల్లా ఆస్పత్రి నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మరోవైపు క్యూర్ వన్ యాప్‌ను ప్రారంభించారు. కాగా, ఈ కార్యక్రమానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంత రావు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. అలాగే భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, శ్రీ గణేశ్ పాల్గొన్నారు.

## నేటి మధ్యాహ్నం 2 గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 17 వార్డులకు 'ప్రజా దర్బార్'

**– వరంగల్ క్రాస్ రోడ్డు సెయింట్ జోసెఫ్స్ హైస్కూల్ మైదానంలో నిర్వహణ**

– వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం, నేటి శుభోదయ ::: సామాన్యుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలనే సంకల్పంతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేపట్టిన 'ప్రజా దర్బార్' కార్యక్రమం పాలేరు నియోజకవర్గంలో విజయవంతంగా జరుగుతోంది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా, అధికారులే నేరుగా ప్రజల వద్దకు వచ్చి వినతులు స్వీకరిస్తుండటంతో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఇందులో భాగంగా నేడు (సోమవారం) మధ్యాహ్నం 2:00 గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు ప్రాంతంలో గల సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్ మైదానంలో చివరి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ దర్బార్‌కు మున్సిపాలిటీ పరిధిలోని 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 25, 26, 27, 28, 29 వార్డుల ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కోరారు. – వేదికలపైనే పరిష్కారం ప్రధానంగా భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కార దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని ఇప్పటికే మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు ఈ వేదికపై అందుబాటులో ఉంటారు. ప్రజల ప్రతి విన్నపాన్ని నేరుగా పర్యవేక్షిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. పైన పేర్కొన్న 17 వార్డుల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## మోదీపై విమర్శలు మానుకుని ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలి

**– రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన బీజేపీ నేతలు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: దేశ ప్రధాని నరేంద్ర మోదీపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేపీ అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్ర ప్రదీప్ లు తీవ్రంగా ఖండించారు. దేశాన్ని, రాష్ట్రాలను దశాబ్దాల కాలం పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ సాధించలేని అభివృద్ధిని గత 12 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేసి చూపించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సుమారు ఆరు దశాబ్దాల పాలనలో ప్రస్తుతం ఉన్న మెట్రో రైళ్లు, జాతీయ రహదారులు, గ్రామాల్లో సీసీ రోడ్లు, ఆధునిక రైల్వే సౌకర్యాలు ఎందుకు అందుబాటులోకి రాలేదని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సమానంగా నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల ఎలాంటి వివక్ష చూపలేదని స్పష్టం చేశారు. మోదీ హయాంలో అనేక నూతన రైల్వే లైన్లు, రైల్వే స్టేషన్లలో లిఫ్టులు, ఎస్కలేటర్లు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు మెట్రో రైలు, బుల్లెట్ ట్రైన్ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు అమలవుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణకు కేంద్రం వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినప్పటికీ వాటిని సద్వినియోగం చేసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. వరంగల్‌లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు వంటి అంశాల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు మానుకుని ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. చేతకాకపోతే ప్రజలు ప్రత్యామ్నాయాన్ని ఎంచుకుంటారని హెచ్చరించారు.

## నాన్ వెజ్ ప్రియులు జర జాగ్రత్త

**– మీరు తినే చికెన్ మటన్ కు సంబంధించిన కోళ్లు జంతువులు ఆరోగ్య కార్యమైనవేనా– ఖమ్మం ఉమ్మడి జిల్లాలో చికెన్ మటన్ దుకాణాలపై కొరవడిన అధికారుల పర్యవేక్షణ**



ఖమ్మం, నేటి శుభోదయ :::ఖమ్మం ఉమ్మడి జిల్లాలో పలు చోట్ల ఉన్న చికెన్, మటన్ దుకాణ యజమానులు అనారోగ్యంగా ఉన్న కోళ్లను జంతువుల యొక్క మాంసాన్ని అమ్ముతున్నట్లు సమాచారం. ఖమ్మం, మధిర, సత్తుపల్లి, వైరా, పాలేరు, కూసుమంచి, ఇల్లందు, కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, అశ్వారావుపేట, దమ్మపేట, బోనకల్ తదితర ప్రాంతాల్లో చికెన్, మటన్ షాపుల మాంసం అమ్మకాలపై అధికారుల పర్యవేక్షణ కొరవడిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారులు ఎవరూ కూడా అటువైపు కన్నెత్తి చూడడం లేదు దీనివల్ల మాంసం దుకాణ యజమానులు వాళ్ళు ఇష్టాను రాజ్యంగా రోగాలు వచ్చిన జంతువులను కోళ్లను ప్రజలకు అంటగడు తున్నారని వీటివల్ల అనేక జబ్బులు ప్రజలే అవకాశం లేకపోలేదు అని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఖమ్మం నగరంలో ప్రాధాన కూడళ్లలో ఉన్న దుకాణాల్లో నియంత్రణ లేకపోవడం దీనికి ముఖ్య కారణం అని ప్రజలు అంటున్నారు. అదేవిధంగా ఇతర జంతువుల మాంసం తో పాటు పంది మాంసాన్ని బహిరంగ ప్రదేశాలలో అమ్మటంపై కూడా ప్రజల అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్వచ్ఛమైన మాంసాన్ని మాంసం ప్రియులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లాలోని ప్రజలు కోరుతున్నారు.

## మహిళాభ్యున్నతికై అంబేద్కర్ కృషిని కొనసాగిద్దాం

**– పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు**



బోనకల్, నేటి శుభోదయ ::: మహిళల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేసిన కృషిని అభ్యుదయ వాదులు కొనసాగించాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం స్థానిక సి.పి.ఎం కార్యాలయంలో మహిళాభ్యున్నతి – అంబేద్కర్ కృషి అనే అంశంపై స్టడీ సర్కిల్ జరిగింది. కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. అంబేద్కర్ ప్రపంచ మేధావి, సామాజిక శాస్త్రవేత్త కాగా కేవలం దళిత నాయకుడిగా చూస్తూ దళిత వాడల్లో ఆయన విగ్రహాలు పెట్టడం తప్పన్నారు. అంబేద్కర్ అంటే రిజర్వేషన్ మాత్రమే గుర్తుకు రావడం అంటే ఆయనను సంపూర్ణంగా అధ్యయనం చేయకపోవడం వల్ల జరిగే లోపం అన్నారు. జాతీయ నేతల్లో సమగ్ర దేశాభివృద్ధి, అణచివేత, పీడన, మూఢత్వం, అసమానతలన్నింటిపైనా తనదైనశైలిలో పరిష్కారాలు సూచించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఓ సమాజం ఎంతగా అభివృద్ధి చెందింది అన్నది ఆ సమాజంలో స్త్రీల పరిస్థితిని బట్టి అంచనా వేయాలన్న మేధావి అంబేద్కర్ అన్నారు. స్త్రీలు హక్కులు, అభ్యున్నతి కోసం పరిష్కారం చెప్పడమే కాకుండా హిందూ కోడ్ బిల్లు రూపొందించారని గుర్తు చేశారు. ఆ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందనందున నిరసనగా న్యాయశాఖ మంత్రి పదవికి ఏకంగా రాజీనామా చేసిన ధీశాలి అన్నారు. ప్రపంచ పార్లమెంటరీ చరిత్రలో ఇది అరుదైన ఘట్టం అన్నారు.మహిళా విద్య, రాజకీయ, ఆర్థిక అవకాశాలు, సమాన పని, వేతనాలు, ప్రసూతి సెలవులు, గర్భిణీ స్త్రీలకు రక్షణ, ఆస్తి హక్కు, వారసత్వపు హక్కు, దత్తత హక్కు, సమాన గౌరవం కోసం చట్టాలు రూపొందించి పార్లమెంట్ లో వాటి ఆమోదం కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ కు భారతదేశంలో మహిళలు ఋణపడి ఉంటారన్నారు. బోధించు–సమీకరించు–పోరాడు అన్న అంబేద్కర్ పిలుపు వింటే కేవలం దళితుల కోసం మాత్రమే కాకుండా భారత దేశం సమగ్ర అభివృద్ధి కోసం అంబేద్కర్ సూచించిన విషయాల్లో యువత, మహిళలు ముందుండి పోరాడాలన్నారు. మహిళలు చదువుకుని చైతన్యం పొంది పోరాటాల్లో భాగస్వామ్యం వహిస్తే మెరుగైన సమాజం ఏర్పడడం ఖాయమని తెలిపారు. చదువుకున్న తల్లి పిల్లల పెంపకంలో ఆడా,మగా సమానంగా పెంచుతుందని, బానిస, మత ఛాందస భావాలను మెదళ్ళకు నుండి సమూలంగా ప్రక్షాళన చేసి సమగ్రంగా, చైతన్యవంతంగా ఆలోచింపజేసే భావి భారత పౌరులను తయారు చేయగలుగుతుంది న్నారు. మత ఛాందసం, పెట్టుబడిదారీ వ్యవస్థ సృష్టించే టీవీ సీరియల్స్ వల్ల మహిళలే మహిళలకు శత్రువులన్నట్లు పరిస్థితి ఉందన్నారు. మహిళలు చైతన్యం పెంచుకుని అభ్యుదయ శక్తులతో కలిసి సమాజంలో మత ఛాందసం, మూఢత్వం, మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు సంపూర్ణంగా చెక్ పెట్టేందుకు పోరాటాలలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షులు జొన్నలగడ్డ సునీత, కృష్ణవేణి, సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ , వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, సిఐటియు మండల నాయకులు గుగులోత్ నరేష్, బూర్గుల అప్పాచారి, కుక్కల కోటేశ్వరరావు, బొప్పాల రమేష్, అజెయ్ కుమార్, జయరాజ్, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారావు కి మాతృ వియోగం



ఖమ్మం, నేటి శుభోదయ :: ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం పెద్దగోపతి గ్రామానికి చెందిన ఆమ్‌ఆద్మీపార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు మాతృమూర్తి స్వర్ణ నర్సమ్మ (85) ఆదివారం ఉదయం అనారోగ్యం తో కన్ను మూశారు. అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. ఆమె భౌతికకాయాన్ని పలు పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, బంధువులు, స్నేహితులు తదితరులు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. తొలుత ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఆమె మృతి పట్ల సంతాపం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# ముదిగొండలో అభివృద్ధి పరుగులు

**– రూ. 3.15 కోట్లతో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి శ్రీకారం**

**– రూ. 33 కోట్లతో జాతీయ రహదారుల అనుసంధాన పనులకు భూమిపూజ**

**– పలు పనులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



ఖమ్మం, ముదిగొండ, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మండల వ్యాప్తంగా కోట్లాది రూపాయల నిధులతో చేపట్టనున్న పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేస్తూ, అభివృద్ధి పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు. నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభంమండలంలోని ఎడవల్లి లక్ష్మీపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎన్ ఆర్ ఈజీఎస్) నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. సుమారు రూ. 20 లక్షల వ్యయంతో సర్వాంగ సుందరంగా నిర్మించిన ఈ భవనం ద్వారా గ్రామస్తులకు పరిపాలలను మరింత చేరువ అవుతుందని అన్నారు. నాణ్యమైన విద్యుత్ కోసం సబ్ స్టేషన్‌రైతులకు, గృహ మరియు వాణిజ్య అవసరాలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్‌ను అందించే దిశగా ఎడవల్లి గ్రామంలో నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. రూ. 3.15 కోట్ల వ్యయంతో ఈ సబ్ స్టేషన్‌ను నిర్మించనున్నారు. ముదిగొండ మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం రూ. 25 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ఈఆర్వో (ఈఆర్ఓ) కార్యాలయానికి ఆయన శంకుస్థాపన చేశారు.

**- రహదారుల విస్తరణ రవాణాకు మహర్దశ**

ముదిగొండ మండల పరిధిలో రవాణా రంగాన్ని బలోపేతం చేసేందుకు, గ్రామీణ ప్రాంతాల మధ్య కనెక్టివిటీ పెంచేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. అందులో భాగంగా పలు కీలక రహదారుల నిర్మాణ, విస్తరణ పనులకు డిప్యూటీ సీఎం కొబ్బరికాయ కొట్టారు. అందులో భాగంగా ఎడవల్లి నుంచి తల్లంపాడు వరకు రహదారి విస్తరణ పనులు. ఎడవల్లి నుంచి లక్ష్మీపురం మీదుగా తెల్దారుపల్లి వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.రూ. 33 కోట్లతో జాతీయ రహదారుల అనుసంధానంఈ పర్యటనలో అత్యంత కీలకమైన జాతీయ రహదారుల అనుసంధాన ప్రాజెక్టు పనులను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఎన్.హెచ్ 365ఏ (కోదాడ-ఖమ్మం-కురివి), ఎన్.హెచ్ 365బీబీ (సూర్యాపేట-అశ్వారావుపేట) జాతీయ రహదారులను అనుసంధానం చేసేలా రూ. 33 కోట్ల భారీ నిధులతో చేపట్టనున్న పనులకు ఆయన లాంఛనంగా శంకుస్థాపన చేశారు. ఈ రహదారుల అభివృద్ధితో ఈ ప్రాంత వాసుల రవాణా కష్టాలు శాశ్వతంగా తీరడమే కాకుండా, పారిశ్రామికంగా, వ్యవసాయ పరంగా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ముదిగొండ మండల కేంద్రంలో 50 పడకలతో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణ పనులను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. నిర్మాణ పనులలో ఎక్కడ అలసత్వం ప్రదర్శించరాదని అన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా ఛైర్మెన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



## "శ్రీరక్ష" ఆరోగ్య యాత్రలో ఆరోగ్యంపై అవగాహన సదస్సు

**: డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (డాక్టర్ జివి)**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీ మయూరి రెసిడెన్సీ, 47వ డివిజన్, మామిళ్లగూడెం ప్రాంతంలో శ్రీరక్ష హాస్పిటల్ అధినేత, శ్రీరక్ష చారిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (డా.జి.వి.)ఆధ్వర్యంలో "ఇంటి ఇంటికి శ్రీరక్ష" కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మెడికల్ ప్రాక్టీషనర్ బూరుగడ్డ గోపాల్, ప్రముఖ న్యాయవాది కొండపల్లి జగన్మోహన్ రావు పాల్గొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన "జయ జయహే తెలంగాణ" గీతాన్ని 1556 రోజుల పాటు నిరంతరాయంగా కోర్టు ప్రాంగణంలో ప్రతిరోజూ ఉదయం 10:10 గంటలకు ఆలపిస్తూ విశిష్ట గుర్తింపు పొందిన కొండపల్లి జగన్మోహన్ రావు ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. శ్రీరక్ష ఆరోగ్య యాత్ర బృందం ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశు భ్రత,జీవనశైలి మార్పులు,వ్యాధి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల ఆరోగ్యంపై,పర్యావరణంపై కలిగే దుష్ప్రభావాలను వివరించి, సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్ జి.వి. మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని,ప్రతి కుటుంబం ఆరోగ్య పరిరక్షణ పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఆరోగ్య అవగాహనతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా ప్రతి పౌరుని సామాజిక బాధ్యత అని ఆయన అన్నారు. స్థానిక ప్రజలు కార్యక్రమానికి విశేష స్పందన తెలియజేసి,శ్రీరక్ష సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.ప్రజారోగ్యం,సామాజిక చైతన్యం,పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా శ్రీరక్ష సంస్థ మరిన్ని కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## సోనూ సూద్ చేత ఎం ఏ ఫరహా ఘన సత్కారం

**– మహిళా సాధికారతకు ప్రేరణాత్మక సందేశం**



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరానికి చెందిన మిస్ ఇండియా ఎం ఏ ఫరహా ని ప్రముఖ బాలీవుడ్ నటుడు, హ్యూమనిటేరియన్ సోనూ సూద్ ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారతను ప్రోత్సహించే ఒక ప్రేరణాత్మక వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా సోనూ సూద్ మాట్లాడుతూ ప్రతి మహిళ తనను తాను ప్రతిభా చూపి నిరూపించుకోవాలని, తన లక్ష్యాలను ఎప్పుడూ కొనసాగించాలన్నారు. వివాహం అనంతరం కూడా కలలు, ఆశయాలను వదులుకోకుండా ముందుకు సాగాలని ఆయన సూచించారు. మహిళ తన గుర్తింపును కోల్పోకూడదని, తన శక్తిని సమాజానికి ఉపయోగపడేలా మార్చుకోవాలని ఆయన ప్రేరేపించారు.ఈ సత్కారం ఖమ్మం నగరానికి గర్వకారణంగా నిలిచింది. స్థానికంగా ఉన్న ప్రతిభకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం ఆనందకరమైన విషయమని పలువురు అభిప్రాయపడ్డారు.అనంతరం ఎం ఏ ఫరహా మాట్లాడుతూ మహిళలు తమ సామర్థ్యాన్ని గుర్తించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలిపారు. సమాజంలో బలమైన స్థానాన్ని ఏర్పరచుకోవడమే కాకుండా ఇతర మహిళలకు ప్రేరణగా మారాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమం కేవలం వ్యక్తిగత విజయాన్ని మాత్రమే కాకుండా, మహిళా సాధికారతకు బలమైన సందేశాన్ని అందిస్తూ సమాజంలో సానుకూల మార్పుకు దారి చూపిందని నిర్వాహకులు తెలిపారు.

## నూతన గ్రంథాలయం ఏర్పాటుకు ఖాదర్ బాబా చొరవ

**– ముదిగొండ ప్రజల హర్షం**



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: కాలం చెల్లిన గ్రంథాలయం స్థానంలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా చొరవ తీసుకున్నారు. ముదిగొండలో శిథిలావస్థలో వున్న భవనాన్ని తొలిగించి నూతన భవన నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఆర్డీవో కు ఖాదర్ బాబా వినతి పత్రం సమర్పించగా ఆర్డీవో శ్రీనివాస్ స్థలం సేకరించి గ్రంథాలయానికి కేటాయించాలని సంబంధిత తహశీల్దార్ ను ఆదేశించారు.ఇదిలా వుండగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సహకారంతో నూతన డిజీటల్ గ్రంథాలయ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నలభై లక్షల రూపాయలను మంజూరు చేయించడంపట్ల ఖాదర్ బాబా ధన్యవాదాలు తెలిపారు. దీంతో గ్రంథాలయ నిర్మాణ పనులు వేగవంతం అవుతాయని,పోటీ పరీక్షలకు సిద్ధపడే ఉద్యోగార్థులకు త్వరలోనే విజ్ఞాన వేదిక అందుబాటులోకి వస్తుందన్న ఆశాభావాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఆకుల,శీలంశెట్టి,ఆకుతోట తదితర ప్రముఖులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, టీయుడబ్ల్యూజే ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ తదితర ప్రముఖులు చిన్నారులు రిత్వికశ్రీ, అభిరామ్ లకు తమ ఆశీస్సులు అందజేశారు. ఖమ్మం జిల్లా తనికెళ్ల వాస్తవ్యులు యాసా విష్ణుమూర్తి-తులిశమ్మ ప్రథమ కుమారుడు తిరుపతిరావు-మమతల కూతురు రిత్వికశ్రీ ఓణీల అలంకరణ, కుమారుడు అభిరామ్ పంచెకట్టు వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. తనికెళ్లలోని స్వగృహంలో జరిగిన ఈ వేడుకకు గాంధీ, వీరభద్రం, ఆదినారాయణ,ఆకుల సురేష్, బండి లక్ష్మీనారాయణ, బండి చిన్న వెంకటేశ్వర్లు,యాస సత్యనారాయణ,లేడిపోయిన నాగేశ్వరరావు, తదితర ప్రముఖులు హాజరై అక్షింతలు వేసి చిన్నారులకు తమ ఆశీస్సులు అందజేసి,వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఫామ్ ల్యాండ్,వెంచర్ల అక్రమ బోర్డుల ను తొలగించిన గ్రామపంచాయతీ సిబ్బంది




నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 07 సంగారెడ్డి జిల్లా మనూరు మండలం దవ్వూరు గ్రామా శివారులోని ప్రధాన రహదారికి ఇరువైపులా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఫామ్‌ల్యాండ్,వెంచర్ల అక్రమ ప్రకటన బోర్డులను గ్రామ పంచాయతీ సిబ్బంది ఆదివారం తొలగించారు.ఈ బోర్డుల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం పెరగడంతో పాటు వాహనదారులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందాయి. దీంతో అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి అక్రమంగా ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించారు.రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇకపై ఎవరూ అనుమతులు లేకుండా రహదారుల వెంట బోర్డులు ఏర్పాటు చేయవద్దని గ్రామ పంచాయతీ అధికారులు హెచ్చరించారు.నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## కూసుమంచి మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన కందాళ

**– నాకు నా పాలేరు ప్రజలే ముఖ్యం**

**– పాలేరు ప్రజల కష్టసుఖాల్లో తోడుండే నాయకుడు కందాళ**



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం కోక్యతండ గ్రామం ఇటీవల కాలంలో యాక్సిడెంట్ కి గురి అయిన హలవత్ ప్రతాప్, బద్రు, కేశవాపురం గ్రామం డీలర్ ఇంటూరి నారాయణ సతీమణి ప్రమీల దశదిన కార్యక్రమానికి హాజరైన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఫోటోకి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలేరు ప్రజలకు తాను నిత్యం జనంలోనే ఉంటూ వారికి ఏ కష్టం వచ్చినా వారికి అందుబాటులో ఉండి సేవ చేసే కొనే విధంగా ఉంటాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## యువ కవి ధారా శ్రీకాంత్ కి రాజమండ్రిలో ఘన సన్మానం

**శ్రీ శ్రీ కళా వేదిక 7 వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలలో పాల్గొన్న యువ కవి దారా శ్రీకాంత్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సాహితి సేవా సంస్థ ,చైతన్య సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ,రాజమహేంద్రవరం లో తెలుగు భాష, సంస్కృతి, వైభవం, సాహిత్యం, కళలు, తెలుగు సాంప్రదాయాలు వైభవం లో భాగంగా జూన్ 6,7 -2026 జరుగుతున్న 7 వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జెక్కేపల్లి పల్లి గ్రామానికి చెందిన యువ కవి దారా శ్రీకాంత్ కార్యక్రమంలో పాల్గొని కవితా గానం చెయ్యటం జరిగింది.ఈ కార్యక్రమునకు దేశ, విదేశాల నుండి కవులు,కళాకారులు ,రాజకీయ ప్రముఖులు, విద్యావేత్తలు పాల్గొని సభలను విజయవంతం చెయ్యటం జరిగింది. కార్యక్రమంలో యువ కవి దారా శ్రీకాంత్ ని ఘనంగా సన్మానించటం జరిగింది.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## ఏ ఎస్ ఆర్ కాలనీలో జలకం రత్తమ్మకి ఘన నివాళి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 07, (నేటి శుభోదయ), భద్రాచలం అల్లూరి సీతారామరాజు కాలనీలోని ఆదివాసీ కుల పెద్ద జలకం రత్తమ్మ భౌతికకాయాన్ని ఆదివాసీ నాయకులు సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 1988లో అల్లూరి సీతారామరాజు కాలనీ సాధన కోసం రత్తమ్మ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. అలాగే కొత్త మార్కెట్‌లో నిర్మించిన షాపులను ఆదివాసీలకు కేటాయించే విషయంలో ఆమె విశేష కృషి చేశారని పేర్కొన్నారు. కాలనీలో నిర్వహించే సమ్మక్క--సారలమ్మ జాతర ఏర్పాట్లు, నిర్వహణలోనూ ఆమె ఎప్పుడూ ముందుండి సేవలందించేవారని కొనియాడారు. ఆదివాసీ సమాజ అభివృద్ధి కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.అనంతరం నాయకులు రత్తమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష్ణ, కుంజా ధర్మారావు, మానె రామకృష్ణ, పూనెం వీరభద్రం, గుండి శరత్, జగ్గా పుల్లయ్య, జగ్గా కుమారి, సున్నం భూలక్ష్మి, కోర్సా చినబాబు దొర, కుంజా శ్రీను, కుంజా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## జిహెచ్ఎంసి తెలంగాణ జలమండలి ఎన్నికలలో ఐఎన్టియుసి బిఆర్ఎస్ పై మొగుళ్ళ రాజిరెడ్డి ఘనవిజయం



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ మాట్లాడుతూ... జిహెచ్ఎంసి తెలంగాణ జలమండలి ఐఎన్టియుసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి.. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిపై ఘనవిజయం మొత్తం ఓటర్లు 2900 పోలైన ఓట్లు 2761 ఎం రాజిరెడ్డి తెలంగాణ జిల్లా మండలి ఎంప్లాయిస్ యూనియన్ గా 1739 ఓట్లు సాధించారు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాంబాబు యాదవ్ కి , 983 ఓట్లు రాగా చల్లని ఓట్లు 39 మొత్తం మెజార్టీ 717 ఓట్ల మెజారిటీతో మొగుళ్ళ రాజిరెడ్డి ఘన విజయం సాధించారు సంజీవరెడ్డి ఆల్ ఇండియా ఐఎన్టియుసి ప్రోత్సాహం వల్ల ఈ విజయం సాధించినట్లు తెలియజేశారు ఎన్నికైన సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది తెలంగాణ జనరల్ సెక్రెటరీ ఎర్రగని నాగన్న గౌడ్, మరియు తెలంగాణ ఐఎన్టిసి అడ్వైజర్ ఆర్ డి చంద్రశేఖర్, మరియు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఐలేష్ గౌడ్ మహేశ్వరం నియోజకవర్గం నడికుడ శివ డివిజన్ ప్రెసిడెంట్ కప్పల రాజు మరియు ఐఎన్టి నాయకులు పాల్గొనట్టుగా నడికుడ శివ ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## మహేశ్వరం పట్టణ శాఖ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా దుంపల ప్రకాష్ నియామకం



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం లో మహేశ్వరం పట్టణ శాఖ ఉపాధ్యక్షులుగా దుంపల ప్రకాష్ నీ నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొహమ్మద్ అబ్దుల్ జావిద్, అల్లే బిక్షపతి, శివగంగా ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్, . కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్, సేవాదళ్ మండల అధ్యక్షులు శెట్టి అశోక్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ 8 వ వార్డు ఇంచార్జ్ మహమ్మద్ ఇర్షాద్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడా రాకేష్ ముదిరాజ్ యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు స్వర్ణగంటి ఆకాష్, యువ నాయకులు కాకి శివ రామకృష్ణ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మహేశ్వరం గ్రామ 2 వ వార్డు ఇంచార్జ్ గదగుటి మహేందర్ ముదిరాజ్,14 వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు, యూత్ క్రికెటర్ ముచ్చంతల శ్రీను, రెడ్డి సంఘం నాయకులు గడ్డం నారాయణరెడ్డి,సీనియర్ నాయకులు రేవెళ్ల జంగయ్య, మోతే యాదయ్య, గగనం ఆంజనేయులు,స్వర్ణగంటి చంద్రయ్య, మోదిని నాగరాజు, రేవెల్ల ఉదయ్, తదితరులు పాల్గొన్నారు

## బాసరలో సీట్లు సాధించిన సిరికొండ పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల విద్యార్థులు!











(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )జూన్ 07:పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం ఘన అభినందనలు నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణా ఆదర్శ పాఠశాల కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ప్రతిష్టాత్మకమైన బాసర ప్రవేశాలలో ఈ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు సీట్లు సాధించి, పాఠశాల కీర్తిని దశదిశలా చాటారు.2025-26 విద్యా సంవత్సరానికి గాను ఈ క్రింది విద్యార్థులు బాసరకు ఎంపికయ్యారు:గాండ్ల అభిజ్ఞవేంపల్లి శ్రీజకీసాపురం ప్రణతిరొండ్ల వైష్ణవిగుగ్లోత్ శివంజలిమాలవత్ యువరాజ్ ప్రిన్సిపాల్ మరియు చైర్మన్ అభినందనలు:ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్ రెడ్డి గారు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కాంతమ్మ గారు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థుల పట్టుదల, కఠిన శ్రమకు, ఉపాధ్యాయుల సరైన మార్గదర్శకత్వం, పర్యవేక్షణ తోడవ్వడం వల్లే ఈ అద్భుత విజయం సాధ్యమైందని కొనియాడారు.గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాల నుండి ఒకేసారి ఆరుగురు విద్యార్థులు ఐఐఐటీకి ఎంపికవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. విజయం సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు సిబ్బంది హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# అభివృద్ధి పనులు నాణ్యతతో గడువు లోగా పూర్తి చేయాలి

**: ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క – రూ. 3.15 కోట్లతో 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శ్రీకారం– రూ. 33 కోట్లతో రహదారుల అభివృద్ధి, జాతీయ రహదారుల అనుసంధాన పనులకు భూమిపూజ– 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఉపముఖ్యమంత్రి**





ఖమ్మం, ముదిగొండ, నేటి శుభోదయ ::: క్షేత్ర స్థాయిలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో గడువులోగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలికి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ముదిగొండ మండలంలోని యడవల్లి గ్రామంలో రూ.3.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు, ముదిగొండ మండల కేంద్రంలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈఆర్‌వో (ఈఆర్ఓ) కార్యాలయ భవనానికి, మండలంలో రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.33 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు రహదారుల అభివృద్ధి పనులకు కూడా ఉప ముఖ్యమంత్రి భూమిపూజ నిర్వహించారు. అనంతరం యడవల్లి లక్ష్మీపురం గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ముదిగొండ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని ఉప ముఖ్యమంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం ద్వారా పరిసర గ్రామాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందని,



గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు గ్రామ పంచాయతీ భవనం భవనం ఉపయోగపడనుందని తెలిపారు. ప్రజలకు విద్యుత్ సంబంధిత సేవలు మరింత సులభంగా అందించేందుకు ఈఆర్ఓ భవనం దోహదపడనుందని అన్నారు. ముదిగొండ మండలంలో 33 కోట్లతో చేపట్టిన రహదారుల నిర్మాణం పనులు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగు పడటంతో పాటు జాతీయ రహదారులతో అనుసంధానం బలోపేతం కానుందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అన్నారు. ఆసుపత్రి భవన నిర్మాణ అన్ని పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిర్మాణ పనుల నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించాలని, సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.



పనుల పురోగతిపై నిరంతర సమీక్ష నిర్వహిస్తూ, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ప్రజలకు మెరుగైన మౌళిక సదుపాయాలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా ఛైర్మెన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ క్రీడాకారుల అద్భుత ప్రతిభ

**– రాష్ట్రస్థాయి ర్యాంకింగ్స్‌లో మెరిసిన చాంపియన్స్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ (టి ఎస్ టిటిఏ) తాజాగా విడుదల చేసిన రాష్ట్రస్థాయి క్రీడాకారుల ర్యాంకింగ్స్‌లో ఖమ్మం జిల్లాకు చెందిన టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు అద్భుతమైన ర్యాంకులు సాధించి సరికొత్త రికార్డు సృష్టించారు. ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ (కేడిటిటిఏ) సర్దార్ పటేల్ స్టేడియం అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న పలువురు క్రీడాకారులు బాలికల, బాలుర విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ ఘనత సాధించిన క్రీడాకారులను ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలాసాని విజయ్ కుమార్, జిల్లా యువజన క్రీడల అధికారి (డివైఎస్ఓ) సునీల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా అభినందించారు.ఈ సందర్భంగా ప్రెసిడెంట్ బాలాసాని విజయ్ కుమార్ మాట్లాడుతూ క్రీడాకారుల కఠోర శ్రమ, అంకితభావం వల్లే రాష్ట్రస్థాయిలో ఖమ్మం జిల్లాకు ఈ అరుదైన గౌరవం దక్కిందని కొనియాడారు. రాబోయే రోజుల్లో వీరు జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.డివైఎస్ఓ సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికితీయడంలో అసోసియేషన్, కోచ్‌లు చేస్తున్న కృషి అభినందనీయమని, యువ క్రీడాకారులకు జిల్లా క్రీడా విభాగం నుండి ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన క్రీడాకారుల వివరాలను



వెల్లడించారు.

బాలికల విభాగం

అండర్-11 లో బి. హార్విక లక్ష్మి (14వ ర్యాంక్), పి. ఆరాధ్య (17వ ర్యాంక్), టి. రోస్మిత (27వ ర్యాంక్).

అండర్-13 లో బి. సాయి శివాని (18వ ర్యాంక్).

అండర్-17 లో జి. సిరి (22వ ర్యాంక్).

అండర్-19 లో జి. సిరి (16వ ర్యాంక్), బి. సాయి శివాని (22వ ర్యాంక్).

బాలుర విభాగంలో

అండర్-11 లో ఎ. యశ్వంత్ (23వ ర్యాంక్).

అండర్-13 లో ఇ. హరి (22వ ర్యాంక్).

అండర్-19 లో పి. జ్వలిత్ (23వ ర్యాంక్), ఇ. హరి (29వ ర్యాంక్)

క్రీడాకారుల అద్భుత విజయానికి కారణమైన కోచ్‌లను, అలాగే క్రీడాకారుల తల్లిదండ్రులను అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడా ప్రేమికులు ప్రత్యేకంగా అభినందించారు.

## మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణగా ఈర్లపూడి గ్రామానికి చెందిన గోపి



ఖమ్మం, నేటి శుభోదయ ::: మానవత్వాన్ని చాటుకున్న ఈర్లపూడి గ్రామానికి చెందిన గోపి మరోసారి తన గొప్ప మనసున్న మనిషి గా నిరూపించారు. గత కొద్ది రోజులుగా లివర్ ఇన్ఫెక్షన్‌తో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న, కాల్వొడ్డు ప్రాంతంలో నివసిస్తున్న ప్రసాద్ కి అత్యవసరంగా రక్తం అవసరం ఏర్పడింది.ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఎలాంటి ఆలస్యం లేకుండా నా తమ్ముడు గోపి స్పందించి, స్వయంగా ముందుకు వచ్చి అవసరమైన రక్తాన్ని దానం చేశారు. అత్యవసర పరిస్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడేందుకు తన వంతు సహాయం చేస్తూ, మానవత్వానికి నిజమైన అర్థాన్ని తన కార్యచరణ ద్వారా చూపించారు.అవసరంలో ఉన్న వారికి అండగా నిలబడటం, ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావడం వంటి గొప్ప గుణాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయి. గోపి ఈ సేవా భావం నిజంగా ప్రశంసనీయం, అనుసరణీయమైనది.ఇలాంటి మానవతా సేవలు సమాజంలో మరింత మంది ముందుకు రావడానికి ప్రేరణ కలిగించాలి అని కోరుకుందాం.

## బదిలీ అయిన ఏ ఈ ఓ బాలకృష్ణకు ఘన సన్మానం




తిరుమలాయపాలెం/ జూన్ 7 /శుభోదయ : పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామ రైతు వేదికలో అగ్రికల్చర్ ఏఈఓ బాలకృష్ణ బదిలీ అయిన సందర్భంగా రైతులు శాలువాతో సన్మానం చేసినారు. రైతులకు చేసిన సేవలను కొనియాడిన,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి గ్రామ సర్పంచ్ శ్రీమతి స్వాతి సుమన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపసర్పంచ్ భూక్యా కానీల్ కుమార్, మండల అగ్రికల్చర్ ఏఓ సీతారామ్ రెడ్డి, హస్నాబాద్ గ్రామ ఉపసర్పంచ్ మాగి బాలకృష్ణ, వార్డ్ మెబర్ గంధసిరి శ్రీనివాస్,గడ్డం కృష్ణ రెడ్డి, గడ్డం అనిల్ రెడ్డి,గంధసిరి లింగమూర్తి,పోలేపొంగు సాయికుమార్, గంధసిరి విజయ్, గంధసిరి శ్రీకాంత్, గంధసిరి శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో ఘనంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు

**జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ జర్నలిస్టు ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్న ప్రముఖ నాయకుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తొలి రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య 61వ జన్మదిన వేడుకలు స్థానిక ఖమ్మం నగరంలో గల అన్నం ఫౌండేషన్ వారి అనాథ శరణాలయంలో కేక్ కట్ చేసి అనంతరం, పండ్లు కూడా పంచుతూ మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు ఖమ్మం జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది. అనంతరం శ్రీ కుసుమా రియల్ ఎస్టేట్ వారి గార్డెన్ లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి సోమయ్య పేరు మీద శివుడికి ఇష్టమైన కదంబ చెట్టును నాటడం జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్ మాట్లాడుతూ సోమయ్య ప్రస్థానం ఉమ్మడి నల్గొండ జిల్లా గా ఉన్నప్పుడు మొదలై ఇప్పుడు ప్రస్తుతం సూర్యాపేట జిల్లా గా మార్పు చెందింది. ఆనాడు నల్లగొండ జిల్లా లోని సూర్యాపేట కు చెందిన, సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన సోమయ్య, హైదరాబాద్‌లో పీ.జీ (పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్) పూర్తి చేసి, జర్నలిజాన్ని సామాజిక సేవా సాధనంగా మల్చుకున్నారు. ఉద్యమ ప్రస్థానం 2008లో 1300 మంది సభ్యులతో కూడినగ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ ని స్థాపించారు. 2009లో హైదరాబాద్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సంస్థల నిర్మాణం ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో పాత్రికేయులను ఏకం చేస్తూ 2010లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్‌ను, ఆ తర్వాత 2014 జూన్ 12న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ను స్థాపించి 33 జిల్లాలకు విస్తరించారు. ముఖ్య పోరాటాలు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, బీమా, పింఛన్లు, పాత్రికేయ స్వేచ్ఛ మరియు











రక్షణ కోసం మూడు దశాబ్దాలుగా నిరంతర పోరాటాలు సాగించారు. అందుకున్న ప్రతిష్ఠాత్మక పురస్కారాలు. గౌరవ డాక్టరేట్ (2020) గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుండి 'డాక్టర్ ఆఫ్ జర్నలిజం' పట్టా. రాష్ట్రస్థాయి అవార్డులు. పాత్రికేయ శిరోమణి పురస్కారం' (2019), 'పాత్రికేయ సేవా రత్న పురస్కారం', నల్లగొండ జిల్లాలో 'ఉగాది శ్రేష్ఠ పాత్రికేయ పురస్కారం (2026)' జాతీయ పురస్కారం. సామాజిక బాధ్యత గల జర్నలిజానికి గాను జాతీయ స్థాయి స్పైస్ అవార్డు 60 ఏళ్ల జీవన ప్రస్థానాన్ని, 30 ఏళ్ల ఉద్యమ ప్రయాణాన్ని పూర్తి చేసుకుని 61వ వసంతంలోకి అడుగుపెడుతున్న మామిడి సోమయ్యకు ఖమ్మం జిల్లా టీడబ్ల్యూజెఎఫ్ (హెచ్ -2843), అధ్యక్షులు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్, కోశాధికారి వేములకొండ రమేష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్ల రాకేష్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ పసుపులేటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ మరియు మామిడాల కిరణ్, టీబీజేఏ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి కరుణాకర్ సుదగాని, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్, టీబీజేఏ నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, పులిపాటి పాపారావు, ఫెడరేషన్ సభ్యులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలనిఆకాంక్షించారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంపై బీఎల్ఏ-2లు,బూత్ అధ్యక్షులు,శక్తికేంద్ర ఇన్‌చార్జ్‌లు, సీనియర్ నాయకులతో సమావేశం



రాజేంద్రనగర్,జూన్07(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ డివిజన్‌లో బీఎల్ఏ-2లు,సీనియర్ నాయకుల సమావేశం రాజేంద్రనగర్ డివిజన్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంపై బీఎల్ఏ-2లు,బూత్ అధ్యక్షులు,శక్తికేంద్ర ఇన్‌చార్జ్‌లు,సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించబడిందన్నారు.ఈ సమావేశానికి రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్ అధ్యక్షత వహించారు.ఇన్‌చార్జ్ వై.శ్రీధర్,రంగారెడ్డి జిల్లా కార్యదర్శి,బిఎల్ ఏ-1 పి. మల్లేష్ యాదవ్,సర్ జిల్లా కన్వీనర్ ఎన్.మల్లారెడ్డి,సర్ జోనల్ ఇంచార్జ్ సోల్కర్ రెడ్డి,జిల్లా కార్యాలయ కార్యదర్శి విజయ్ కుమార్,రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు రవి,సాధానంద్,బీసీ మోర్చా నాయకులు హరికిషన్,రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సదాల రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు సర్ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించి,ఓటరు జాబితాల సవరణలో బీఎల్ఏ-2ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన చర్యలపై నాయకులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేయగా,పార్టీ శ్రేణులు పూర్తి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో బీఎల్ఏ-2లు,బూత్ స్థాయి కార్యకర్తలు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యాచారం మండలం వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

-నూతన అధ్యక్ష కార్యదర్శులుగా సిహెచ్ పుష్ప కావలి జగన్ ఎన్నికయ్యారు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జూన్ 7:తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 12వ యాచారం మండల మహాసభలు కొత్తపల్లి గ్రామంలో రంగారెడ్డి ఫంక్షనల్లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జగన్, పి అంజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఉపాధి హామీ పనిచేసిన కూలీలందరికీ



రోజు వేతనం చేశారు. రెండుసార్లు ఫోటో చేసే విధానాన్ని రద్దు చేయాలని కోరారు.బిజెపి ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధుడు మహాత్మాగాంధీ ఉపాధి పేరును తీసేసి జి రాంజీ పేరును తీసుకొచ్చారన్నారుఉదయం 6 గంటలకు 9. గంటల వరకు ఉన్న దాని సిగ్నల్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నెల 14వ షాద్నగర్ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాచారం మండల నూతన కమిటీని ఇవ్వడం జరిగింది.అధ్యక్షులుగా సిహెచ్ పుష్ప కార్యదర్శిగా కావలి జగన్ఉపాధ్యక్షులు, లాజర్ ,జంగయ్య,సహకారదర్శిగా కుమార్, రాములు జంగయ్య సత్తనరీ సురేష్ సత్యం జగన్ ఇంద్రమ్మ అంజయ్య శివ శోధన రాములు రాములు కమిటీ సభ్యులను ఎన్నుకోవడం కార్యక్రమంలో కార్మికులు తదితర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నగర ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతానికి కృషి

- మేధన్స్ ఫుడ్ జోన్ ను టిఏఎన్ జిఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావు తో కలిసి ప్రారంభించిన యర్రం బాలగంగాధర్ తిలక్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర ప్రజలకు సరికొత్త రుచులను, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి 'మేధన్స్ ఫుడ్ జోన్' సిద్ధమైంది. ఖమ్మం నగరం గుట్టల బజార్, కిన్నెరసాని థియేటర్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఈ హోటల్‌ను ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , త్రీ టౌన్ ఏరియా కో-ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్, టిఏఎన్ జిఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ప్రారంభించారు. హోటల్ నిర్వాహకులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. హోటల్‌ను ప్రారంభించిన అనంతరం యర్రం బాలగంగాధర్ తిలక్ మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో ఖమ్మం నగరం రోజురోజుకూ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. పెరుగుతున్న జనాభా, నగర విస్తరణకు అనుగుణంగా ఇలాంటి ఆధునిక వసతులతో కూడిన హోటళ్లు రావడం శుభపరిణామన్నారు. వ్యాపార రంగాలు విస్తరించడం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, నగర ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు."ప్రజలకు కేవలం ఆహారాన్ని రుచిగా అందించడమే కాకుండా నాణ్యత, శుభ్రత పాటించినప్పుడే వ్యాపారం దీర్ఘకాలం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. మేదాన్స్ ఫుడ్ జోన్ నిర్వాహకులు కూడా అదే బాటలో పయనించి కస్టమర్ల మనసులు గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు శ్రీనివాసరావు, బాలగంగాధర్ తిలక్ మేధాన్స్ ఫుడ్ జోన్ యొక్క ప్రొప్రైటర్స్ కూచిపూడి శ్రీనివాసరావు, కూచిపూడి ఉదయ్ కుమార్ ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఏఎన్జిఓ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, టిఏఎన్జిఓ జిల్లా కార్యదర్శి కొనిదేనా శ్రీనివాస్, టిఏఎన్జిఓ అసోసియేషన్ అధ్యక్షులు కోటగిరి దుర్గ ప్రసాద్, టిఏఎన్జిఓ జాయింట్ సెక్రటరీ వల్లూరి శ్రీకాంత్, కూరపాటి రుక్మారావు, జిల్లా సెక్రెటరీ కాంగ్రెస్ పార్టీ డి.శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచిపూడి ముద్దు కృష్ణ, మెట్టు సల్మాన్, కూచిపూడి ప్రవీణ్ కుమార్, కూచిపూడి ఉపేందర్, దేవరకొండ ఫని, సురవెల్లి శ్రీనివాస్, కలకోట వెంకన్న, వెంపటి సాయి తదితరులు పాల్గొన్నారు.



# అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

- లక్ష్మీపురం గురుకుల విద్యాలయ నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలి

విద్యపై పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్ తరాల కోసం చేసే పెట్టుబడి

- బోనకల్ మండలం లక్ష్మీపురంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణ పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం





ఖమ్మం, బోనకల్, నేటి శుభోదయ ::: అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం చేపట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ పరిధిలోని బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల విద్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సంబంధిత శాఖల అధికారులు ఉప ముఖ్యమంత్రికి నిర్మాణ పనుల పురోగతిని వివరించారు.విద్యాలయ ఆవరణలో కాలినడకన తిరుగుతూ పరిపాలనా భవనం, జూనియర్, సీనియర్ హాస్టళ్లు, తరగతి గదులు, ల్యాబ్ గదుల నిర్మాణ పనులను ఉప ముఖ్యమంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. విద్య కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి వ్యయం కాదని, భవిష్యత్ తరాలను శక్తివంతంగా తీర్చిదిద్దే పెట్టుబడి అని అన్నారు. దేశంలోనే అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని ప్రభుత్వ విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తోందన్నారు.నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతూ నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా అత్యున్నత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.విద్యార్థుల భవిష్యత్‌కు పునాదిగా నిలిచే ఈ విద్యా సంస్థ నిర్మాణంలో, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని స్పష్టం చేశారు. పనుల పురోగతిపై అధికారులు పరిపాలనా భవనానికి సంబంధించిన బ్లాక్-2, 3, 4 ల్యాబ్ భవనాల జీ ప్లస్ వన్ స్లాబ్ పనులు పూర్తయ్యాయని, బ్లాక్-4 తరగతి గదుల జీ ప్లస్ టూ స్లాబ్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. సీనియర్ హాస్టళ్లలో ఒక బ్లాక్‌లో గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ పనులుకొనసాగుతుండగా, మూడు బ్లాక్‌ల పునాది పనులు పూర్తయ్యా యని వివరించారు.జూనియర్ హాస్టళ్లలో రెండు బ్లాక్‌ల నిర్మాణ పనులు పూర్తికాగా, మరో రెండు బ్లాక్‌ల పునాది పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మెన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలి

: జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య- వర్షాలు ఆలస్యమైతే ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక అమలు చేయాలి- గ్రామసభల ద్వారా రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రస్తుతం వాతావరణ శాఖ అంచనాల ప్రకారం 2026 వానాకాలంలో ఎల్‌నినో ప్రభావం వల్ల సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లావ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ శాఖ, నీటిపారుదల శాఖ, ఉద్యానవన శాఖ, భూగర్భ జల వనరుల శాఖలు సంయుక్తంగా గ్రామాల్లో రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సిద్ధం చేసిందన్నారు.జూలై 15 వరకు వర్షాలు పడకపోతే సాగు చేయవలసిన పంటలు, జూలై 30 వరకు వర్షాలు ఆలస్యమైతే చేపట్టాల్సిన పంటల ప్రణాళిక, అలాగే ఆగస్టు 15 వరకు వర్షపాతం నమోదుకాకపోతే సాగు చేయాల్సిన పంటలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.వర్షాలు ఆలస్యమైన పరిస్థితుల్లో వరి సాగు చేసే రైతులు సంప్రదాయ నాటు విధానానికి బదులుగా వెదజల్లే పద్ధతిని అనుసరించాలని సూచించారు.స్వల్పకాలిక వరి రకాలైన బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-15048, డబ్ల్యూజీఎల్-44, జేజీఎల్-1978, ఎంటీయూ-1010, జై శ్రీరామ్, హెచ్ఎంటీ సోనా వంటి రకాలను సాగు చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చని తెలిపారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటల సాగు విస్తీర్ణం తగ్గిన పక్షంలో వాటి స్థానంలో పెసర, మినుము, బొబ్బర, కంది, వేరుశనగ వంటి పంటలను సాగు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. రైతులకు అవసరమైన పెసర విత్తనాలను ఆత్మనిర్భరత మిషన్ పథకం క్రింద రాయితీపై అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభల ద్వారా రైతులకు విస్తృత అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం పత్తి సాగు చేసే రైతులు తొందరపడి విత్తనాలు వేయవద్దని, భూమిలో తగినంత తేమ ఉన్నప్పుడే విత్తనాలు వేయాలని సూచించారు. కనీసం 60 నుంచి 70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైన తర్వాతే పత్తివిత్తనాలు వేయడం మంచిదని, జూలై 15 వరకు పత్తి సాగుకు అనుకూల సమయం ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎస్ ఐ తేజస్వర్ రెడ్డి దంపతులకు ఆశీర్వాదం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎస్ ఐ తేజస్వర్ రెడ్డి దంపతుల ఎంగేజ్‌మెంట్ ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు శ్రీను పాల్గొన్ని ఆశీర్వాదం తెలిపారు. రఘునాధపాలెం మండలం పోలీస్ స్టేషన్‌లో ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న తేజస్వర్ రెడ్డి ఎంగేజ్‌మెంట్ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ శుభ సందర్భంలో రఘునాధపాలెం మండలం హర్యతండా ఉపసర్పంచ్ బానోతు శ్రీనునాయక్, రాంబాబు, రమేష్ పాల్గొని, నూతన జంటకు అక్షింతలు వేసి హృదయపూర్వకంగా ఆశీర్వదించారు.ఈ వేడుకలో కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొని నూతన జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సంతోషకరంగా జరిగింది.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

: జిల్లా కలెక్టర్ అంకిత్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 07, (నేటి శుభోదయ), సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# సింగరేణి యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలి

- కార్మిక సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు ఉధృతం

- గుర్తింపు సంఘం కేంద్ర కౌన్సిల్ సమావేశంలో కూనంనేని



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కార్మికుల శ్రమతో సింగరేణి సంస్థ మనుగుడా సాగిస్తోందని. ఆ యాజమాన్యం సంస్థ కు మూలాధారమైన కార్మికులను చిన్న చూపు చూస్తోందని. కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న యాజమాన్యం ఇకనైనా మానుకోవాలని మానుకోవాలని, కార్మిక సమస్యలు పరిష్కరించుకుంటే పోరాటాలు చేయక తప్పదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం ఆర్‌సీఓఏ క్లబ్‌లో ఆదివారం జరిగిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్ర కౌన్సిల్ సమావేశం తొలి రోజు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సింగరేణి సంస్థలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రతకు విఘాతం కలిగించే విధానాలను యాజమాన్యం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణికి రావలసిన రూ.56 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కొత్త గనుల ప్రారంభానికి చర్యలు చేపట్టాలని, నిలిచిపోయిన మెడికల్ బోర్డులను పునరుద్ధరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాలు, ప్రమోషన్లు, క్లర్క్ పోస్టుల భర్తీ, డిస్మిస్ అయిన కార్మికులకు ప్రత్యేక అవకాశం కల్పించడం వంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గత నెల గోలేటి నుంచి కొత్తగూడెం వరకు నిర్వహించిన సింగరేణి జాత విజయవంతం కావడంలో సహకరించిన కార్మికులు, నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడుతూ సింగరేణిలో కార్మిక వ్యతిరేక విధానాలు పెరుగుతున్నాయని విమర్శించారు. పెర్క్స్‌పై ఆదాయపు పన్నును యాజమాన్యమే భరించాలని, స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్లను అమలు చేయాలని కోరారు. సహజ మరణం పొందిన కార్మికుని కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అన్ని పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మైనింగ్ స్టాఫ్ ప్రమోషన్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని నాయకులు కోరారు. సమస్యల పరిష్కారంలో యాజమాన్యం సానుకూలంగా స్పందించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం 4 గంటలకు సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు యూనియన్ నాయకుడు కొమురయ్య కాంస్య విగ్రహ పునఃప్రారంభోత్సవ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో అదనపు కార్యదర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు సారయ్య, కందికట్ల వీరభద్రయ్య, వై.వి.రావు, ముస్కే సమ్మయ్య, సెంట్రల్ సెక్రటరీలు వంగ వెంకట్, వీరస్వామి, వివిధ ఏరియాల బ్రాంచ్ కార్యదర్శులు, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని / రామగిరి, జూన్ -07, నేటిసిభోదయ:మంథని డివిజన్ రామగిరి మండలం సెంటనరీకాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ లో కమాన్ పూర్ మండల భిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్ సోదరుడు బొమ్మగాని రాజు గౌడ్ - సునీత దంపతుల పుత్రిక నయన కార్తిక నూతన వస్త్రాలంకరణ మహోత్సవం లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.

# పేదలకు "ఖద్దర్ దుస్తులు" పంపిణి



మధిర, నేటి శుభోదయ :::ఇంకా తగ్గని మండు టెండలు, ఆపై విపరీతంగా ఉక్కపోత, చెమటలు, సిల్క్ బట్టలైతే ఇంకా ఇబ్బందులు. కనుక ప్రతి ఒక్కరు చలువ నిచ్చే, చలువ ఖద్దర్ (ఖాది బండారు లోనే దుస్తులు) బట్టలు వాడితే మంచిదని, ప్రముఖ సంఘ సేవకులు, మధిర ఆశమిత్ర లంకా కొండయ్య అన్నారు. అదివారం స్థానిక మధిర పట్టణం అజాద్ రోడ్ లో కొండయ్య గృహం వద్ద మహాత్మాగాంధీ ఉచిత పాత బట్టల కేంద్రం హెల్పింగ్ హోమ్ ద్వారా నిరుపేద వృద్ధులకు కొంతమంది మధ్యవయసు గల నిరుద్యోగులకు మధిర ప్రాంత ధనవంతులు మానవతా దృక్పధంతో ఇచ్చిన ఖద్దర్ చొక్కాలను ఈరోజు కొండయ్య చేతుల మీదుగా ఉచితంగా పంచి పెట్టారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ ఆర్య వైశ్య మిత్రులు రైతు సోదర్లు, ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు రాజకీయ నాయకులు వారికీ బిగుతైన వస్త్రాలను ఈ పాత బట్టల కేంద్రంనకు వితరణ చేయగా మానవ సేవే భగవంతుని సేవగా భావించి ఈ కార్యక్రమం ను స్వచందంగా అందరి ఆధారాభిమానాలతో సేవ, సహాయం చేస్తూ ప్రతి ఒక్కరుకు హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కొండయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.



# సమాధుల తొలగింపు పై ఆందోళన

**పోలీసుల అదుపులో దళితులు..!!**



హనుమకొండ జిల్లా ప్రతినిధి నేటి శుభోదయం (జూన్ 7);హనుమకొండ జిల్లా గోపాల్పూర్ గ్రామంలో ఊర చెరువు పరిధిలో ఉన్న సమాధులను తొలగించే ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఆదివారం దళితులు ఆందోళనకు దిగారు. తమ పూర్వీకుల సమాధులను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించవద్దని డిమాండ్ చేస్తూ గ్రామానికి చెందిన దళిత కుటుంబాలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. సమాధులు తమ సామాజిక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలని, వాటిని తొలగించడం తమ మనోభావాలను దెబ్బతీసే చర్య అవుతుందని ఆందోళనకారులు పేర్కొన్నారు. చెరువు అభివృద్ధి లేదా ఇతర పనుల పేరుతో సమాధులను తొలగించే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు. దళితులు చేపట్టిన ఈ ఆందోళనకు పలు ప్రజా సంఘాలు, సామాజిక సంస్థల ప్రతినిధులు సంఘీభావం ప్రకటించారు. ఆందోళన తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందన్న సమాచారంతో కేయూ పోలీస్ స్టేషన్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా నిరసనలో పాల్గొన్న పలువురు దళితులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ ఘటనతో గ్రామంలో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, సమాధుల అంశంపై సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, దళిత సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యకు పరిష్కారం కనుగొనాలని స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం పరిస్థితి పోలీసుల పర్యవేక్షణలో కొనసాగుతోంది.

# ఘనంగా మామిడి సోమయ్య 61వ జన్మదిన వేడుకలు

**--లేబర్ కార్మికులకు పండ్ల పంపిణీ**




వరంగల్ ప్రతినిధి,జూన్ 07 (నేటి శుభోదయ) :జర్నలిస్టు ఉద్యమానికి చిరునామా.. తెలంగాణ పాత్రికేయ సమాజానికి మార్గదర్శి..తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య 60వ సంవత్సరం పూర్తి చేసుకొని,61వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నా శుభ సందర్భంగా ఆదివారం ఆయన పుట్టినరోజు పురస్కరించుకొని వరంగల్ పోచమ్మ మైదాన్ అటోనగర్ క్రాస్ రోడ్,లేబర్ అడ్డా నందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ, అధ్యక్ష కార్యదర్శులు, జక్కుల విజయ్ కుమార్, బొట్ల స్వామి దాస్, ఆధ్వర్యంలో సహచర జర్నలిస్టుల మధ్యలో ఘనంగా నిర్వహించారు.అనంతరం లేబర్ అడ్డాలో కార్మికులకు వృద్ధులకు మహిళలకు సోమయ్య పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీనియర్ జర్నలిస్టు మామిడి సోమయ్య ఆయన పని చేసిన వివిధ పత్రిల్లో అనేక కథనాలను వెలుగులోకి తీసుకొచ్చి పరిష్కారం మార్గం చూపారని కొనియాడారు. హోదాల కోసం కాకుండా సామాజిక స్పృహ,సామాజిక భద్రత, సామాజిక బాధ్యత కోసం కృషి చేసేవారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీస్తూ నిత్యం తాడిత, పీడిత, బడుగు బలహీన వర్గాల వారికి బాసటగా నిలుస్తూ వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. అంతేకాకుండా సహచర జర్నలిస్టులకు బాసటగా నిలుస్తూ జర్నలిస్టులకు ఏమైనా సమస్యలు వస్తే వాటి కోసం పోరాడే వ్యక్తి అని పేర్కొన్నారు.వేలాది జర్నలిస్టుల సమస్యల పరిష్కరించడం కోసం జర్నలిస్టు సంఘాల్లో చురుకైన పాత్ర పోషించారన్నారు అందుకే ఆయనను ఇటు అధికారులు, అటు అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు గౌరవిస్తారని తెలిపారు. అటువంటి సీనియర్ జర్నలిస్టు అయిన సోమయ్య భవిష్యతుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు! తెలుపుతూ ఆ దేవుడు మిమ్మల్ని ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు చల్లగా చూడాలని మనస్ఫూర్తిగా కోరారు.అనంతరం కేక్ కట్ చేయించారు. సహచర జర్నలిస్టులకు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,పాలడుగుల సురేందర్, జిల్లా ఉపాధ్యక్షులు వెల్ది రాజేందర్, జిల్లా సహాయకార్యదర్శి, రాంపెల్లి శ్రీనివాస చారి, సీనియర్ జర్నలిస్ట్ జిల్లా కమిటీ సభ్యులు,పెండెల శ్రీనివాస్,నల్ల మహేష్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా లక్ష్మి అమ్మ ఫౌండేషన్,హెల్ప్ టు నీడ్ సంస్థలు జెన్కో కానిస్టేబుల్స్.



జయశంకర్ భూపాలపల్లి, జూన్ 07(నేటి శుభోదయ):లక్ష్మి అమ్మ ఫౌండేషన్,హెల్ప్ టు నీడ్ (జెన్కో కానిస్టేబుల్స్)స్వచ్ఛంద సంస్థ లు సంయుక్తంగా నిరుపేదలకు సహాయమ్ చేయాలనే సంకల్పంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వివిధ గ్రామాలలో 125 కుటుంబాలకు 5వేల రూపాయల విలువ చేసే 25కిలోల రైస్‌డనిత్యావరుకులు. అందించారు.గాంధీనగర్ సర్పంచ్ డా:ఇంజపల్లి శ్రీనివాస్ అభ్యర్తన మేరకు గాంధీనగర్ గ్రామాన్ని దత్తత తీసుకొని.గడిచిన నెల రోజుల్లో గాంధీనగర్ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు.ఒక్కొక్క కుటుంబానికి 5వేల రూపాయల విలువ చేసి నిత్యావసర సరుకులు అందిస్తున్నారు.అందులో భాగంగా తడుక అఖిల్ అనే దివ్యాశీగుడి కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇంజపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..జెన్కో కానిస్టేబుల్స్ఆధ్వర్యంలో నడుస్తున్న హెల్ప్ టు నీడ్ స్వచ్ఛంద సంస్థ,లక్ష్మి అమ్మ ఫౌండేషన్ ల ప్రతినిదులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీసింగిల్విండో డైరెక్టర్ సెగ్గం శ్రీనివాస్,స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు హాజరయ్యారు

# నిరంతరం విద్యుత్ సరఫరా ప్రభుత్వ లక్ష్యం



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: నిరంతరం విద్యుత్ ను సరఫరా చేయటమే ప్రభుత్వ లక్ష్యమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కోన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు లో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కెవీ విద్యుత్ ట్రాన్సఫార్మర్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతీ పల్లెలో విద్యుత్ వెలుగులు అందించేందుకు ప్రభుత్వం అధనంగా ట్రాన్స్ ఫార్మర్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు నాణ్యమైన విద్యుత్ మరియు అంతరాయం లేకుండా అందించేందుకు మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ను అనేక మంది పేదలు లబ్ధిపొందు తున్నారని అన్నారు. గత పాలకుల వలన చీకట్లో బ్రతుకులు వెళ్లదీశారని పేర్కోన్నారు. ఆర్ధిక భారమైనప్పటికీ ఉచిత విద్యుత్ ను అందించేందుకు ప్రభుత్వం సంకల్పంచిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాళోత్ కవిత, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, వార్డు సభ్యులు బొల్లగాని వెంకటరామారావు, గుగులోత్ వెంకటి, ఠాగూర్సింగ్, గ్రామ పెద్దలు మాలోత్ అయోధ్య, రామయ్య, జ్యోతిబస్సు, వల్లాల కృష్ణ, కోటేశ్వరరావు, చావా వెంకటేశ్వరరావు, రవి, హనుమా, కాకామాను మల్లిఖార్జున్రావు, మూడు రమేష్, సత్యనారాయణ, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మంలో ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం

**- ఘనంగా 'ఫోస్టాక్' శిక్షణ కార్యక్రమం**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో స్థానిక గాంధీచౌక్‌లోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో 'ఫోస్టాక్' శిక్షణ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆహార వర్తక, వ్యాపారులు, నిర్వాహకులు పాటించాల్సిన సురక్షిత ప్రమాణాలపై ఈ సందర్భంగా వారికి విస్తృత అవగాహన కల్పించారు.ప్రముఖుల సమక్షంలో అవగాహన సదస్సుఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, వక్తలుగా ఫోస్టాక్ ట్రైనర్ గా చెన్నయ్ కి చెందిన నాగలక్ష్మి, గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ లోకేష్, సీసీసీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ళ ప్రవీణ్, ఫుడ్ అనలిస్ట్ బిట్టా ప్రవీణ్ కుమార్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార వ్యాపార సంస్థలు తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలు, వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్



వైజరు, కార్యకర్తలు, ఫుడ్ హ్యాండ్లర్లు, ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు, హోటల్, రెస్టారెంట్ ప్రతినిధులకు అవగాహన కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ అవగాహన పత్రాలను అందజేశారు. సదస్సు ముగింపులో వక్తలు మాట్లాడుతూ "సురక్షిత ఆహారం, ఆరోగ్యకరమైన జీవితం" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వ్యాపారులు, వినియోగదారులు అంతా కలిసి ఆహార భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆకాంక్షించారు.

# తనికెళ్ళ గ్రామ పీర్ల దర్బార్ కమిటీ సభ్యులు షేక్ సోంద్ మియా మరణం తీరని లోటు : షేక్ రంజాన్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం తనికెళ్ళ గ్రామానికి చెందిన పీర్ల దర్బార్ కమిటీ సభ్యులు షేక్ సోంద్ మియా ఆదివారం మృతి చెందారు. ఈ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది వారికి సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని పీర్ల దర్బార్ చైర్మన్ షేక్ రంజాన్, వైస్ చైర్మన్ షేక్ ఇమామ్ సాహెబ్ తెలియజేశారు. వారిది నాగిలిగొండ గ్రామం అయినప్పటికీ 35 సంవత్సరముల క్రితం తనికెళ్ళ గ్రామం వచ్చి ఇక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని అందరితో కలిసి మెలసి ఉండేవారు. మంచి వ్యక్తిత్వం కల్గినటువంటి వారు తనికెళ్ళ గ్రామంలో పీర్ల దర్బార్ (సావిడి) శిథిలమైన స్థితిలో ఉన్నప్పుడు పీర్ల దర్బార్ నిర్మాణం చేయలనే కోరికతో తనికెళ్ల గ్రామం లో పీర్ల దర్బార్ (సావిడి) నిర్మాణములో సోంద్ పాత్ర ప్రముఖమైనది, అలాగే నిర్మాణం జరిగినప్పటి నుండి పీర్ల పండుగ ఉత్సవాలు జరిపించడంలో, పండుగ నిర్వహణలో పనిచేయటంలో అందరికీ సహకరిస్తూ పండుగని జయప్రదం చేయటంలో కీలక పాత్ర పోషించినటువంటి వారు కానీ వారు లేని లోటును భర్తీ చేయడం కష్టమే సాధ్యంకాదుకూడా, ఏ పనినైనా పట్టుదలతో పనిని పూర్తిఅవగాహనతో పూర్తి చేసే వారు ఏదేమైనప్పటికీ సోంద్ మరణం తీరని లోటని వారి ఆశయాలతో, వారి స్ఫూర్తితో ముందుకు పోవాలని



తెలియజేస్తూ షేక్ సోంద్ ఘనంగా నివాళులు అర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ విశ్వాసం, సానుభూతి తెలియజేశారు . అదేవిధంగా షేక్ ఇమామ్ సాహెబ్ సయ్యద్ జమల్, షేక్ రహిమద్, షేక్ నాగుల్ మీరా, షేక్ రంజాన్, షేక్ బడే, షేక్ చోటే, ఖాజా, నజిరుద్దీన్, లాల్, సయ్యద్ నాగుల్మీర, జాని, మదార్, రహీం, లాలుసాహెబ్ తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు.

# ఖమ్మం నగరానికి వరదల నుంచి రక్షణ కవచం మున్నేరు రిటైనింగ్ వాల్ వర్షాకాలానికి పూర్తి అవుతుందా

**రూ.690 కోట్లతో ప్రతిష్టాత్మకంగా**

**చేపట్టిన ప్రాజెక్టుపై నగర ప్రజల్లో ఆందోళన**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరాన్ని వరదల బీభత్సం నుంచి శాశ్వతంగా రక్షించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం ఇప్పుడు ప్రజల్లో ఆసక్తితో పాటు ఆందోళనకూ కారణమవుతోంది. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పనులు పూర్తిస్థాయిలో ముగుస్తాయా, ఈ ఏడాది వరదల ప్రభావాన్ని తట్టుకునే స్థాయిలో రక్షణ వ్యవస్థ అందుబాటులోకి వస్తుందా అనే సందేహాలు నగరవాసుల్లో వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టు ఖమ్మం నగర భవిష్యత్తుకు కీలకంగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా మున్నేరు వరదలు నగరాన్ని ముంచెత్తిన నేపథ్యంలో శాశ్వత పరిష్కారం కోసం రూ.690 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.పనుల పురోగతిపై మంత్రి తుమ్మల ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తూ వేగవంతం చేయాలని ఆదేశిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పనుల వేగంపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 2024లో కురిసిన భారీ వర్షాలు, ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన వరదలతో మున్నేరు ఉగ్రరూపం దాల్చింది. 33 అడుగుల రికార్డు స్థాయి నీటిమట్టం నమోదై నగరంలోని పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వందలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి.ప్రభుత్వ అంచనాల ప్రకారం దాదాపు రూ.790 కోట్ల మేర ఆస్తి, మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లింది. వ్యాపార సంస్థలు, ఇళ్లు, రహదారులు, విద్యుత్ వ్యవస్థలు, డ్రైనేజీ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నాయి. గతంలో ఎన్నడూ



లేని విధంగా మున్నేరు తన ఉగ్రరూపాన్ని ప్రదర్శించింది. 2024 వరదల సమయంలో మున్నేరు నదిలో సుమారు మూడున్నర లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం నమోదైంది. ఈ ప్రవాహాన్ని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో మరింత భారీ వరదలు వచ్చినా ఖమ్మం నగరానికి ముప్పు లేకుండా రిటైనింగ్ వాల్ డిజైన్ రూపొందించినట్లు అధికారులు చెబుతున్నారు.జూన్ నెలలోనే వర్షాకాలం ప్రారంభమయ్యే అవకాశం ఉండటంతో ఇంకా



మిగిలిన పనులను వేగంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో పనులు శరవేగంగా సాగుతుండగా మరికొన్ని ప్రాంతాల్లో సాంకేతిక సమస్యలు, ఇతర కారణాలతో జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది.ప్రతి రోజు విలువైనదిగా మారిన ఈ సమయంలో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంట్రాక్టు సంస్థలు సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని నగరవాసులు అభిప్రాయపడుతున్నారు. రిటైనింగ్ వాల్ అందుబాటులోకి వస్తేమున్నేరు పరివాహక ప్రాంతాల్లో నివసించే వేలాది కుటుంబాలకు రక్షణ లభిస్తుంది. వరదల భయంతో ప్రతి ఏటా ఎదురయ్యే ఆందోళనకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉంటుంది. నగర అభివృద్ధికి కొత్త ఊపు వస్తుంది. ఆస్తి, ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చు. భవిష్యత్తులో మున్నేరు సమీప ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధికి భరోసా ఏర్పడుతుంది.గత వరదల బీభత్సాన్ని ప్రత్యక్షంగా చూసిన ఖమ్మం ప్రజలు ఈసారి అలాంటి పరిస్థితి పునరావృతం కాకూడదని కోరుకుంటున్నారు. రూ.690 కోట్ల భారీ వ్యయంతో నిర్మిస్తున్న మున్నేరు రిటైనింగ్ వాల్ కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదు. లక్షలాది మంది ప్రజల భద్రతకు, నగర భవిష్యత్తుకు సంబంధించిన అంశంగా మారింది.మున్నేరు మళ్లీ ఉగ్రరూపం దాల్చేలోపు రిటైనింగ్ వాల్ పూర్తి అవుతుందా, గత ఏడాది ఎదురైన విపత్తు నుంచి ఖమ్మం ఈసారి పూర్తిస్థాయిలో రక్షణ పొందుతుందా అనే ప్రశ్నలకు సమాధానం రానున్న కొద్ది వారాల్లోనే తేలనుంది. ఖమ్మం ప్రజల భద్రతకు రక్షణ కవచంగా భావిస్తున్న మున్నేరు రిటైనింగ్ వాల్ సమయానికి పూర్తి కావడమే ఇప్పుడు అందరి ఆకాంక్ష.

# ఆధారాలు లేని కేసులు చెల్లవు, న్యాయపోరాటానికి సిద్ధం

**విలేకరి రామకృష్ణ కు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుంది....... కందాల**



తిరుమలాయపాలెం, జూన్ 08: శుభోదయ : పాలేరు నియోజకవర్గంలో ఆదివారం పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి బచ్చోడు (విలేకరి) గుజ్జ రామకృష్ణ ఇంటికొచ్చి అతనిపై పెట్టిన కేసు గూర్చి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిలేకరి రామకృష్ణపై పెట్టిన కేసు రాజకీయ కక్షతో కూడుకున్నదేనని కందాళ విమర్శించారు. అక్రమ కేసులను చట్టబద్ధంగా ఎదుర్కొంటామని ప్రకటించారు. మహిళా వైద్యురాలిని బెదిరించి డబ్బు డిమాండ్ చేశాడని, అనధికార వీడియోలు తీశాడన్న అభియోగాలపై రామకృష్ణపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీన్ని ఖండించిన కందాళ "ఆరోపణలు చేస్తే సరిపోదు, ఆధారాలు చూపించాలి. బెదిరించాడనడానికి ఒక్క వీడియో, ఒక్క ఆడియో క్లిప్ అయినా ఉందా? ప్రాథమిక దర్యాప్తు లేకుండా నేరుగా కేసు పెట్టడమే కక్షసాధింపుకు నిదర్శనం" అని వ్యాఖ్యానించారు. సుబ్లేడు పీహెచ్‌సీలో అవినీతి, అవకతవకలను వార్తల ద్వారా బయటపెట్టినందుకే రామకృష్ణను టార్గెట్ చేశారని కందాళ ఆరోపించారు. "జర్నలిస్టుగా ప్రజా సమస్యలు రాసినందుకు అధికారులతో కలిసి తప్పుడు కేసు పెట్టారు. ఇది పత్రికా స్వేచ్ఛను హరించే చర్య" అని పేర్కొన్నారు. న్యాయస్థానంలో నిజానిజాలు తేలుస్తామని, బాధ్యులపై పరువు నష్టం దావా వేస్తామని తెలిపారు. రామకృష్ణకు పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాష బోయిన వీరన్న, బెల్లం వేణు, చావా వేణుగోపాల్ ,సుద్ధవాగుతండ సర్పంచ్ ఆర్మీ రవి, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ లో నిర్లక్ష్యం తగదు

**- అర్హత కలిగిన ప్రతీ ఓటరు జాబితాలో ఉండాల్సిందే**



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమ అమలు లో ఎలాంటి నిర్లక్ష్యం తగదని నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్ సూచించారు. మండల కేంద్రంలో ఆదివారం బీఎల్వీ లకు సర్ కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం రాజేశ్వరపురం లోని సర్ కార్యక్రమం ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 25 నుంచి జూలై 24 వరకు సర్ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కోన్నారు. బీఎల్ఎ లు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు పూరించి సేకరించాలని సూచించారు. వలసలు, మరణించిన, డబుల్ ఓటర్ల తొలిగింపు కోసమే తప్పా అర్హులను తొలిగించేందుకు ఎంత మాత్రం కాదని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతీ ఓటరు పేరు జాబితాలో ఉంటుందని పేర్కోన్నారు. ఆధార్ కార్డు గుర్తింపు కు మాత్రమే పరిగణించాలని, పుట్టిన తేది నిర్ధారణ కు ఇతర పత్రాలను పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్స్ ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-2007-2008 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**



నేటిశుభోదయ:తలకొండపల్లి :రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-2008 సంవత్సరంలో టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకోవడం జరిగింది.18సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు.తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించడం.జరిగింది. అనంతరం చనిపోయిన విద్యార్థులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. కార్యక్రమంలో హాజరైన ఉపాధ్యాయులు రాంపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసినా కాశన్న ఉపాధ్యాయులు వెంకటస్వామి,ప్రమోద్,బద్రి నాయక్, అశోక్,మైపాల్ రెడ్డి, మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# శామీర్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో మారని తీరు

**ఏసీబీ కేసు తర్వాతా చలనం లేని యంత్రాంగం**

**సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఎదురుచూపులు.. కొత్త తహసీల్దార్‌పై ప్రజల ఆశలు**



శామీర్‌పేట, జూన్ 7: జిల్లాలో చర్చనీయాంశంగా మారిన శామీర్‌పేట్ తహసీల్దార్ కార్యాలయం పనితీరుపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇటీవల అవినీతి ఆరోపణల నేపథ్యంలో జరిగిన పరిణామాలు రెవెన్యూ శాఖపై ప్రజల దృష్టిని మళ్లించగా, కార్యాలయ సేవల విషయంలో మాత్రం ఆశించిన మార్పు కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఆదాయ, కుల, నివాస, వెరిఫికేషన్ ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే దరఖాస్తుదారులు వారాల తరబడి, కొన్నిసార్లు నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పరిస్థితి కొనసాగుతోందని బాధితులు వాపోతున్నారు. సకాలంలో సేవలు అందకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల ఎస్సీ వెరిఫికేషన్ సర్టిఫికెట్ కోసం రెండు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానంటూ ఓ బాధితుడు ఆవేదన వ్యక్తం చేసిన ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం, సిబ్బంది స్పందన లోపం ప్రజలను మరింత ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపిస్తున్నారు.కొద్ది రోజుల క్రితం అప్పటి తహసీల్దార్ అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ కేసులో చిక్కుకోవడం జిల్లావ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే ఆ ఘటన తర్వాత కూడా కార్యాలయ పనితీరులో పెద్దగా మార్పు కనిపించడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. కింది స్థాయి సిబ్బంది వ్యవహారశైలిపై కూడా ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని తెలుస్తోంది.కొత్త తహసీల్దార్‌కు సవాళ్లే సవాళ్లుఇటీవల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌కు రెవెన్యూ పరిపాలనను గాడిలో పెట్టడం ప్రధాన సవాల్‌గా మారింది. విస్తారమైన మండల పరిధిలో ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రజలకు వేగవంతమైన సేవల అందజేత, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజా సంఘాలు సూచిస్తున్నాయి.పారదర్శకతపై ప్రజల డిమాండ్అవినీతికి ఆస్కారం లేకుండా కార్యాలయ వ్యవస్థను బలోపేతం చేయాలని, దరఖాస్తుల పరిష్కారానికి నిర్దిష్ట కాలపరిమితి అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న అంశాలపై సమీక్ష నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకుంటేనే రెవెన్యూ శాఖపై విశ్వాసం పునరుద్ధరించబడుతుందని అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం శామీర్‌పేట్ తహసీల్దార్ కార్యాలయం ముందు నిలిచిన ప్రధాన పరీక్ష ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడమేనని స్థానికులు పేర్కొంటున్నారు.

## నేడు యూనియన్ కొమురయ్య కాంస్య విగ్రహ పునఃప్రతిష్ఠాపన

**ప్రతిష్టించనున్న యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని–ార్యక్రమానికి**

**యూనియన్లకతీతంగా తరలి రావాలి– వర్కర్స్ యూనియన్ నేతలు సీతారామయ్య, రాజ్ కుమార్**



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి, స్వాతంత్ర్య సమరయోధులు మనుబోతుల కొమురయ్య (యూనియన్ కొమురయ్య) కాంస్య విగ్రహాన్ని సోమవారం సాయంత్రం 4.00గంటలకు యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రతిష్టించనున్నట్లు ఆ యూనియన్ కేంద్రకమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో ఎనిమిది గంటల పనివిధానాన్ని సాధించిన ఘనత కొమురయ్యదేనన్నారు. విచ్చలవిడిగా కొనసాగుతున్న కాంట్రాక్టు విధానాన్ని కొమురయ్య పోరాటాల ఫలితంగానే వెనక్కు పంపించగలిగాడని, ఆనాడు బావుల్లో పనిచేసే మహిళా కార్మికులకు సర్ఫేస్ ఉద్యోగాలు కల్పించడంలో, పది సంవత్సరాలలోపు పిల్లలతో పనిచేయించుకునే విధానాన్ని వ్యతిరేకించిబాల కార్మిక వ్యవస్థకు అనాడే స్వస్థిపలికించాడని, రేగే, జాదవ్ కమిటీల ద్వారా, ముజుందాస్, దాస్గుప్తా, రఘునాథ్ రెడ్డి అవార్డుల ద్వారా, పలు జాతీయ వేతన ఒప్పందాలు, సమ్మెపోరాటాల ద్వారా కార్మికులకు ఎన్నో హక్కులు సాధించినపెట్టిన ఘనత కేవలం కొమురయ్యకే దక్కుతుందని పేర్కొన్నారు. సింగరేణి కార్మికవర్గంకోసం, ఈ ప్రాంత ప్రజలకోసం అయన అందించిన సేవలకు మరింత గుర్తింపు తెచ్చేదుకు కస్య విగ్రహాన్ని పునప్రతిస్తున్నామని, కార్యక్రమానికి సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు, అన్నివర్గా ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.ం

## జర్నలిస్టుపై అక్రమ కేసు : మాజీ ఎమ్మెల్యే అండ

**– ఆధారాలు లేని కేసులు చెల్లవు, న్యాయపోరాటానికి సిద్ధం**




తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: విలేకరి రామకృష్ణపై పెట్టిన కేసు రాజకీయ కక్షతో కూడుకున్నదేనని మాజీ ఎమ్మెల్యే కందాళ విమర్శించారు. ఆదివారం బచ్చోడులో బాధితుడి కుటుంబాన్ని పరామర్శించిన ఆయన, అక్రమ కేసులను చట్టబద్ధంగా ఎదుర్కొంటామని ప్రకటించారు. మహిళా వైద్యురాలిని బెదిరించి డబ్బు డిమాండ్ చేశాడని, అనధికార వీడియోలు తీశాడన్న అభియోగాలపై రామకృష్ణపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీన్ని ఖండించిన కందాళ "ఆరోపణలు చేస్తే సరిపోదు, ఆధారాలు చూపించాలి. బెదిరించాడనడానికి ఒక్క వీడియో, ఒక్క ఆడియో క్లిప్ అయినా ఉందా? ప్రాథమిక దర్యాప్తు లేకుండా నేరుగా కేసు పెట్టడమే కక్షసాధింపుకు నిదర్శనం" అని వ్యాఖ్యానించారు. సుబ్లేడు పీహెచ్‌సీలో అవినీతిని, అవకతవకలను వార్తల ద్వారా బయటపెట్టినందుకే రామకృష్ణను టార్గెట్ చేశారని కందాళ ఆరోపించారు. "జర్నలిస్టుగా ప్రజా సమస్యలు రాసినందుకు అధికారులతో కలిసి తప్పుడు కేసు పెట్టారు. ఇది పత్రికా స్వేచ్ఛను హరించే చర్య" అని పేర్కొన్నారు. న్యాయస్థానంలో నిజానిజాలు తేలుస్తామని, బాధ్యులపై పరువు నష్టం దావా వేస్తామని తెలిపారు. రామకృష్ణకు పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. "నేను నిజాలు రాశాను. ప్రభుత్వ ఆసుపత్రిలో అక్రమాలను వెలుగులోకి తెచ్చాను. అందుకే నాపై బ్లాక్‌మెయిల్ ఆరోపణలు చేశారు. న్యాయం గెలిచే వరకు పోరాడతాను" అని రామకృష్ణ వెల్లడించారు. "రామకృష్ణ మంచివాడు. పేదల గొంతుకగా నిలుస్తుంటాడు. అతనిపై కావాలనే కేసు పెట్టారు" అని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.



## కల్కి భగవాన్ కల్యాణోత్సవం లో పాల్గొన్న జగ్గారెడ్డి



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:సంగారెడ్డి పట్టణం లో పిఎస్ఆర్ గార్డెన్ లో కల్కి భగవాన్ భక్త బృందం ఆధ్వర్యం లో కల్కి భగవాన్ మూర్తులకు కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరయ్యారు. కల్కి భగవాన్ దంపతుల విగ్రహ మూర్తులకు పూలమాలలు సమర్పించారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కల్కి భగవాన్ కృపా కటాక్షాలు ప్రజలందరి పై ఉండాలని , ప్రజలందరూ సుఖ శాంతులతో జీవించాలని ఆకాక్షించారు. ప్రతీ ఏటా క్రమం తప్పకుండా కల్యాణం నిర్వహిస్తున్న కల్కి భగవాన్ భక్త బృందాన్ని ఆయన అభినందించారు.కల్కి భగవాన్ ఆలయ కోసం స్థలాన్ని సేకరించామని , ఆలయ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఆలయ నిర్మాణం కోసం తన పూర్తి సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా కల్కి భక్త బృందానికి జగ్గారెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కల్కి భక్త బృంద సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## కష్టపడే తత్వమే ఉన్నత శిఖరాలకు చేర్చింది

**– రామోజీ రమేష్ కు శుభాకాంక్షలు తెలియజేసిన తోడేటి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇంటిలిజెన్సీ అడిషనల్ ఎస్పీ గా విధులు నిర్వహిస్తున్న రామోజి రమేష్ ఎస్పీ గా ఉద్యోగ ఉన్నతి పొందినందుకు బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం నగర నాయకులు తోడేటి లింగరాజు యాదవ్ ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లింగరాజు యాదవ్ రామోజీ రమేష్ ను కలిశారు. పోలీస్ డిపార్ట్మెంట్లో అంచలంచలుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరినందుకు చాలా గర్వంగా ఉందని కొనియాడారు. డిపార్ట్మెంట్లో అందర్నీ కలుపుకొని పోయే మనస్తత్వం రామోజీకి ఉందని, అంత మాత్రమే కాకుండా తన వీధి నిర్వహణలో ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. తను ఎక్కడ నిధులు నిర్వహించిన అక్కడి ప్రజలతో పాటు తోటి సిబ్బందితో కలగలుపుగా పనిచేస్తారని, ఈ క్రమశిక్షణ రామోజీని ఉన్నత స్థాయికి చేర్చిందని తోడేటి లింగరాజు యాదవ్ తెలిపారు. రామోజీ రమేష్ ఎస్పీగా ప్రమోషన్ పొందడం అభినందనీయమని అన్నారు. రానున్న రోజుల్లో ఇంకా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని లింగరాజు యాదవ్ ఆకాంక్షించారు.

# ముప్పై ఏళ్ల ముచ్చట

# ఘనంగా జల్లేపల్లి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: కాలం మారింది.. బాధ్యతలు పెరిగాయి. తలలు పండినా బాల్యపు జ్ఞాపకాలు మాత్రం చెక్కుచెదరలేదు. సరిగ్గా 32 ఏళ్ల క్రితం ఒకే బల్లపై కూర్చుని చదువుకున్న ఆ స్నేహితులంతా ఒకేచోట చేరి అప్పటి తీపి గుర్తులలో మునిగి తేలారు. జల్లేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1993–94 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సీ (పదో తరగతి) చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానికంగా అత్యంత వైభవంగా జరిగింది. ముప్పై రెండు వసంతాల సుదీర్ఘ విరామం తర్వాత క్లాస్‌మేట్స్ అందరూ ఒకరినొకరు పేరుపేరునా పలకరించుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. నాటి మధుర స్మృతులను నెమరువేసుకుంటూ ఆనందబాష్పాలు రాల్చారు.

**- గురువులకు పాదాభివందనం**

ఘన సత్కారం, తాము ఈరోజు సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలబడటానికి కారణమైన నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఈ సందర్భంగా విద్యార్థులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఉపాధ్యాయులను వేదికపైకి పిలిచి పాదాభివందనం చేసి శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థుల ఆత్మీయతకు గురువులు సైతం భావోద్వేగానికి లోనయ్యారు. తమ చేతుల్లో పెరిగిన మొక్కలు నేడు సమాజానికి నీడను ఇచ్చే వృక్షాలుగా మారాయని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు.

**- విజయవంతం చేసిన మిత్రులు**



ఈ ఆత్మీయ కలయికను విజయవంతం చేయడంలో పూర్వ విద్యార్థులు మట్టా రాము, రామాసహాయం వెంకటరెడ్డి, ఎం.డి. జరీనా బేగం, సి.హెచ్. మాధవి, ఉప్పల సరిత, బుర్రి రవికుమార్, డి. నెహ్రు, పసలాది దర్గయ్య, ఒంకోజు బ్రహ్మాచారి, కారింగుల అనీల్ కుమార్ తదితరులు ముఖ్య భూమిక పోషించారు. నాటి స్నేహితులందరూ కలిసి మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేసి, గ్రూప్ ఫోటోలు దిగడంతో ఈ సమ్మేళనం ముగిసింది. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు మనోహరరాజు, ధర్మరాజు పూర్వ విద్యార్థుల లో మట్టా రాము, రామాసహాయం వెంకటరెడ్డి, ఎం.డి. జరీనా బేగం, సి.హెచ్మా. మాధవి , ఉప్పల సరిత, బుర్రి రవికుమార్, డి. నెహ్రు, పసలాది దర్గయ్య, ఒంకోజు బ్రహ్మాచారి, కారింగుల అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల సందడి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మండలం లోని వివిధ గ్రామాలలో అదివారం బోనాల సందడి నెలకొంది. మండలం లోని ఆచార్లగూడెం లో గంగమ్మ తల్లి దైవం కు బోనాల పండగ ను నిర్వహించారు. గ్రామం లో మహిళలు బోనాలను ఎత్తుకుని ప్రదర్శన నిర్వహించారు. దేవాలయం వద్ద భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆటా, పాటలతో సందండి చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు లిక్కి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు. మండలం లోని రాయగూడెం లో బొడ్రాయి వద్ద బోనాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిన వేణు, సొసైటీ చైర్మన్ తీగ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చయతాంబులాల వేడుకకు హాజరైన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కొరట్లగూడెం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగుల్ పాషా, హుస్సేన్ బి ల దంపతుల కుమార్తె నిశ్చయతాంబులాల వేడుకకు ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూర నాగరాజు హాజరై హసీనా ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోరట్లగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి సుబ్బారావు ,షేక్ లాల్ పాషా, షేక్ మహబూబ్ పాషా ,గడిపల్లి నవీన్ , షేక్ సోహేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ




వైరా కమ్మ జన సేవాసమితి వారి ఆధ్వర్యంలో వైరా ,తల్లాడ, కొణిజర్ల మండలాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో మార్చి 2026 లో వ్రాసిన 10వ తరగతి పరీక్షలలో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు రూ 5000 లు చొప్పున నగదు ప్రోత్సాహకం అందచేసారు. ఈ కార్యక్రమానికి వైరా కమ్మజన సేవా సమితి అధ్యక్షులు కట్టా కృష్ణార్జున రావు, అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, విద్యార్థులలో స్ఫూర్తి నింపే విధంగా లక్ష్య నిర్దేశం చేసారు. విశిష్ట అతిథిగా వైరా మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ హాజరైనారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధి కారి చావా శ్రీనివాసరావు, బిక్కసాని దామోదర్ రావు ఖమ్మం కమ్మ సంఘం సభ్యులు, పోతినేని భూమేష్ , దొండపాటి రమేష్ , మందడపు మధుసూదన్ రావు, రామనేని రామస్వామి,కమ్మ జన సేవా సమితి ప్రధాన కార్యదర్శి చింతనిప్పు రాంబాబు, ఉపాధ్యక్షులు, అడపా రామకోటయ్య, జాయింట్ సెక్రటరీ సూర్యదేవర శ్రీధర్, కోశాధికారి ఏనుగు హనుమంతరావు, సభ్యులు బండి కృష్ణ ప్రసాద్ ,శ్రీరామనేని భాస్కర్ ,పాలేటి నరసింహారావు ,కాపా వీరభద్రరావు హాజరైనారు.




## ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలిగా మైదం.లత

**–కొండా దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన లత**



వరంగల్ ప్రతినిధి, జూన్ 07 (నేటి శుభోదయ):వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో మౌలిక వసతులు, సిబ్బంది కొరత, వైద్య పరికరాల అవసరాలు, ఆరోగ్యశ్రీ రివాల్వింగ్ ఫండ్, నర్సింగ్ పాఠశాల భవనం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన ఎంజీఎం అభివృద్ధి కమిటీ ఈనెల బుధవారం 3న సమావేశం జరిగింది.ఈ నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ సమక్షంలో ఎంజీఎం అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా వరంగల్ తూర్పు పడమరికోట ప్రాంతానికి చెందిన మైదం లత ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలిగా నియమితులయ్యారు ఈ సందర్భంగా ఆమె మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం లత మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు, ఎన్నికకు నాకు సహకరించిన తూర్పు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఆసుపత్రిలో ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అభివృద్ధి కమిటీ సభ్యురాలిగా బాధ్యతాయుతంగా పనిచేస్తానన్నారు.ఎంజీఎం ఆసుపత్రి ఉత్తర తెలంగాణ ప్రజలకు ఆరోగ్య భరోసాగా నిలుస్తోందని, ఆసుపత్రిలో మౌలిక వసతుల మెరుగుదల, రోగులకు అవసరమైన సౌకర్యాల కల్పన, వైద్య సేవల నాణ్యత పెంపు కోసం అధికారులతో సమన్వయం చేస్తూ పనిచేస్తానని మైదం.లత అన్నారు.

## ధరల పెరుగుదలను నిరసిస్తూ జూన్ 10న కలెక్టరేట్ ముట్టడి: సీపీఐ



నేరెడ్ మెట్ జూన్ 7: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ తదితర నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 10న నిర్వహించే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ మల్కాజిగిరి మండల కార్యదర్శి కాసర్ల నాగరాజు పిలుపునిచ్చారు.ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, పెరుగుతున్న ధరల భారం సామాన్య ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ధరలను నియంత్రించడంలో విఫలమైందని విమర్శించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన పలు హామీల అమలులో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదలపై నిరసనగా చేపట్టనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి సభను జయప్రదం చేయండి: కేఎల్ఆర్

**జనసమీకరణపై నియోజకవర్గ నేతలతో కిచ్చెన్న చర్చ**





(నేటిశుభోదయ మహేశ్వరం జూన్ 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం, తుక్కుగూడలో , జల్ పల్లి డివిజన్ల నాయకులతో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈనెల 10న సాయంత్రం 4గంటలకు భారత్ ఫ్యూచర్ సిటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ, స్కిల్ యూనివర్శిటీ భవనాలను ప్రారంభించిన అనంతరం బహిరంగ సభ ఉంటుందని కేఎల్ఆర్ తెలిపారు.బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు కిచ్చెన్న.మహేశ్వరం నియోజకవర్గం నుంచి దాదాపు 30 వేల మందిని జనాన్ని తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులకు, ముఖ్య కార్యకర్తలకు సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్దిదారులందరినీ సభకు వచ్చేలా ఏర్పాట్లు చేయాలని కోరారు.ఈ ప్రాంతానికి, మన మహేశ్వరం నియోజకవర్గానికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చే ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.ఈరోజు తొలుత కందుకూరు, మహేశ్వరం మండలాలు, తుక్కుగూడ, జల్ పల్లి నాయకులతో ముందస్తు ఏర్పాట్లు, జన సమీకరణపై కేఎల్ఆర్ చర్చించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ ఛైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహా మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**–అంగరంగ వైభవంగా బోనాల ఊరేగింపు.**



ఏన్కూర్, నేటి శుభోదయ::ఏన్కూర్ మండల పరిధిలోని జన్నారం ఎస్టీ కాలనీలో ఘనంగా ఆంజనేయస్వామి ఆలయం, బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేళ తాళాలతో మహిళలు ఉదయాన్నే గ్రామదేవతలైన బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి తదితర నాభి శిలాలకు జలాభిషేకాలు చేశారు. అనంతరం గ్రామంలోని మహిళలు, చిన్నారులు అంతా కలిసి తమ తమ ఇంటి వద్ద పాలు పొంగించి బోనాలు తయారుచేసి గ్రామంలో ఊరేగింపు నిర్వహించి గ్రామదేవతలకు ప్రసాదం సమర్పించారు. జన్నారం ఎస్టీ కాలనీ గ్రామపంచాయతీలో గల కోనయపాలెం తండాలో ముత్యాలమ్మ తల్లికి బోనాల సమర్పించారు. గ్రామ సర్పంచ్ బానోత్ మణి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ,చల్లటి మంచినీటిని అందజేశారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతల నరసింహారావు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తాజా మాజీ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి కి పరామర్శ



ఖమ్మం, నేటి శుభోదయ :: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి కి కొద్ది రోజుల క్రితం గుండెకు సంబంధించి శస్త్ర చికిత్స జరిగింది. ఆదివారం ఖానాపురంలోని జ్యోతి రెడ్డి స్వగృహంలో 36 ,45,52, డివిజన్ ల తాజా మాజీ కార్పొరేటర్ లు పసుమర్తి రాం మోహన్ రావు , బుడిగం శ్రీనివాస్ రావు , బుర్రి వెంకట కుమార్ లు జ్యోతి రెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. విశ్రాంతి తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం తాను ఆరోగ్యంగా ఉన్నానని తనను చూడటానికి వచ్చినందుకు ధన్యవాదములు తెలిపారు.

## మహేశ్వరం మండల కేంద్రంలో ఫ్యూచర్ సిటీ శంకుస్థాపనకు కాంగ్రెస్ శ్రేణుల సన్నాహాలు



(నేటిశుభోదయ మహేశ్వరం జూన్ 07:)ఈ నెల 10వ తేదీన ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి విచ్చేయనున్న నేపథ్యంలో మహేశ్వరం మండలంలోని కాకి ఈశ్వర్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.జనసమీకరణ,కార్యక్రమ ఏర్పాట్లు మరియు కార్యకర్తల సమన్వయంపై నిర్వహించిన ఈ సమావేశానికి మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి,పీసీసీ సభ్యుడు దీప్ భాస్కర్ రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ఫ్యూచర్ సిటీ తెలంగాణ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలవనుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.అమీర్‌పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నాన్‌పల్లి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీహెచ్ యాదయ్య,ఆవుల యాదయ్య,గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు ఆవుల రఘుపతి,వర్కల యాదగిరి గౌడ్,బస్వా యాదయ్య గౌడ్, తొంట లక్ష్మీ ప్రసాద్,కడల భాస్కర్,నీగోళ్ల బాల్‌రాజ్,వార్డు సభ్యులు దప్పు జనార్దన్,ఎండీ షఫీ,మహేశ్వరం నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్ర చంద్రమోహన్,గల్లా అనిల్,వంశీ గౌడ్,కంది వినయ్,సీహెచ్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి అభివృద్ధి ప్రదాత ఆకుల రాజేందర్

: ప్రెస్ క్లబ్ నాయకుల ప్రశంసలు

పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేసిన నాయకుడు



నేరెడ్ మెట్,జూన్ 7 :మల్కాజిగిరి అభివృద్ధి చరిత్రలో మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు సునీల్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి గిరి గడ్డమీది, ఉపాధ్యక్షుడు లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజిగిరి నియోజకవర్గంలో ఆయన హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజిగిరి ప్రజల దాహార్తిని తీర్చిన అపర భగీరథుడిగా ఆకుల రాజేందర్ గుర్తింపు పొందారని అన్నారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకుల నిర్మాణం, ఆధునిక నీటి సరఫరా పైప్‌లైన్ల ఏర్పాటు వంటి కీలక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారని గుర్తు చేశారు. మల్కాజిగిరి భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రపంచ బ్యాంకు నుంచి వందల కోట్ల రూపాయల నిధులు సమీకరించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన దూరదృష్టి గల నాయకుడని కొనియాడారు.రైల్వే గేట్ల సమస్యతో దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణానికి ప్రత్యేక కృషి చేశారని తెలిపారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్ ఆర్‌యూబీ, ఉత్తమ్‌నగర్ ఆర్‌యూబీ, వాజ్‌పేయినగర్ ఆర్‌యూబీ వంటి కీలక ప్రాజెక్టులకు టెండర్లు పిలిపించి పనులు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకున్నారని వివరించారు. ఉత్తమ్‌నగర్ ఆర్‌యూబీ పనులు ప్రారంభమైనప్పటికీ, అప్పటి కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ జోక్యం కారణంగా వాజ్‌పేయినగర్ ఆర్‌యూబీ పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ, తాను మల్కాజిగిరి వాసినని, నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలు ప్రత్యక్షంగా తెలుసునని అన్నారు. రాజకీయ పార్టీలు వేర్వేరు అయినప్పటికీ ప్రజా ప్రయోజనాల విషయంలో అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని పేర్కొన్నారు.పార్టీల పేరుతో లేదా వ్యక్తిగత అహంకారాలతో అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డంకులు సృష్టించడం సమంజసం కాదన్నారు. ప్రజల అవసరాలే ప్రథమ ప్రాధాన్యంగా భావించి నాయకులు వ్యవహరించాలని సూచించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు, డిఫెన్స్ కాలనీలో ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణం, ఇండోర్ స్టేడియం ప్రతిపాదనలతో పాటు అనేక మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తు చేశారు.మల్కాజిగిరి అభివృద్ధి కోసం భవిష్యత్తులోనూ రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పనిచేస్తే నియోజకవర్గం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.

## 22వ వార్డులో నీటి సదుపాయాల మెరుగుదలకు మోటర్ల ఏర్పాటు



వికారాబాద్ జూన్ 07నేటి శుభోదయ:వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో ప్రజలకు మెరుగైన నీటి సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో లంక లక్ష్మీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు పీర్లు నిలబెట్టే దుర్గా ముందు ఉన్న బోరు మరియు చెనగల్లిలోని మరో బోరుకు మోటర్లను ఏర్పాటు చేశారు. ఈ పనుల ద్వారా స్థానికులకు తాగునీటి సరఫరా మరింత సులభంగా అందేలా చర్యలు చేపట్టారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, సల్మాన్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది సామెల్ పాల్గొన్నారు. స్థానికులు ఈ చర్యపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తున్న వార్డు నాయకత్వాన్ని అభినందించారు.

## కుల్కచర్లలో జోరుగా అక్రమ ఇసుక రవాణా







వికారాబాద్ జూన్ 6 నేటి శుభోదయ :కుల్కచర్ల,పరిగి మండలం: పోలీసులు, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో కుల్కచర్ల మండలంలో అక్రమ ఇసుక రవాణా విస్తృతంగా కొనసాగుతోంది. మండలంలోని పలు గ్రామాల పరిధిలోని వాగులు, చెరువులు, కుంటల నుండి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు.

రాత్రి వేళల్లో ఎక్కువగా ఈ అక్రమ రవాణా జరుగుతుండటంతో అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ట్రాక్టర్‌కు సుమారు ?2500 నుండి ?3000 వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం.ఇసుక తవ్వకాల వల్ల పర్యావరణానికి నష్టం జరుగుతోందని, భూగర్భ జలాలపై ప్రభావం పడుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని చోట్ల రైతుల భూములు కూడా దెబ్బతింటున్నాయి.స్థానిక ప్రజలు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు.వెంటనే అక్రమ ఇసుక రవాణాపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాడ్ చేస్తున్నారు.

## శ్రమ దోపిడీకి గురవుతున్న స్వీపర్లు

- ఏఐటియుసి నాయకులు శింగు




ఖమ్మం, నేటి శుభోదయ : ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు తెలిపారు. రాష్ట్రంలో వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న వారు 50వేల మందికి పైగా ఉన్నారని వీరికి గుర్తింపు కానీ, కనీస వేతనం కానీ దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఏఐటియుసి కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో స్వీపర్ల జిల్లా స్థాయి సమావేశం ఎస్కె గౌస్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శింగు -నర్సింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్వీపర్లను గుర్తించే పరిస్థితి కూడా లేదని గత ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లను సర్వీస్ పర్సన్గా గుర్తించారని ఆయన తెలిపారు. శ్రమకు గుర్తింపు ఇవ్వలేదని, అతి తక్కువ వేతనాలు ఇచ్చి ఎక్కువ పని చేయించుకుంటున్నారని ఆయన తెలిపారు. పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల పేరుతో జాయింట్ అకౌంట్లు ఓపెన్ చేసి ఆ ఖాతాల్లో నుంచి స్వీపర్లకు వేతనాలు ఇస్తున్నారని అరకొర వేతనాల నుంచే చీపుర్లు, ఇతర సామాగ్రి ఇచ్చే పేరుతో కోత విధిస్తున్నారని తెలిపారు. స్వీపర్లకు కనీస వేతనం నెలకు రూ. 26వేలు చెల్లించాలని అది కూడా - నేరుగా స్వీపర్ల ఖాతాల్లోనే జమ చేయాలని శింగు నర్సింహారావు డిమాండ్ చేశారు. స్వీపర్ల సమస్య పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఆందోళన చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో శ్రామిక మహిళా జిల్లా బాధ్యులు సిహెచ్ సీతామహాలక్ష్మి, స్వీపర్ల సంఘం నాయకులు ఎల్. మీరా, పుల్లారావు, దేవా, అన్నపూర్ణ, శిరీష, రాణి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ స్వయంగా పనులు చేస్తూ మరమ్మత్తులు

సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్



మంథని / పెద్దపల్లి , జూన్ -07, నేటిశుభోదయ : పెద్దపల్లి జిల్లా అంతర్గశీ మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామంలోని ఆర్వో మంచినీటి శుద్ధి వాటర్ ప్లాంట్ గత కొద్ది సంవత్సరాలుగా నిరుపయోగంగా మారడంతొ వాటర్ ప్లాంట్ ప్రజలకు ఉపయోగపడే విధంగా గ్రామ సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్ స్వయంగా ప్లాంట్ వద్ద పనులు చేస్తూ మరమ్మత్తులు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్ మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల నుండి గ్రామంలో ఉన్నటువంటి మంచినీటి శుద్ధి వాటర్ ప్లాంట్ ప్రజలకు ఉపయోగపడకుండా ఎవరు పట్టించుకోక పోవటంతో నిరుపయోగంగా మూలకుపడడంతో ఈ సమస్యను ప్రజలు నా దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనిలో భాగంగానే ప్రజలకు నేను ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే అర్వో వాటర్ ప్లాంట్ కు మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు మంచినీరు అందే విధంగా కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగానే గ్రామ సర్పంచ్ తాను తనవంతుగా స్వయంగా పనులు చేస్తూ మరమ్మత్తులు మొదలుపెట్టి రెండు, మూడు రోజులలో గ్రామ ప్రజలకీ స్వచ్ఛమైన మంచినీరు ప్రతి ఇంటికి అందే విధంగా ఆర్వో ప్లాంట్ ను శుద్ధిచేసి ప్రజలకు మంచినీరు అందిస్తానని గ్రామ సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్ ప్రజలకు హామీ ఇస్తూ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్, పాలకవర్గం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.సర్పంచ్ హే స్వయంగా పనులు చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తుండటం తో ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

## కవిత కు ధన్యవాదాలు ప్రజా ప్రతినిధులు గొంతు విప్పాలి

నెమలికొండ వేణుమాధవ్



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:హైస్పీడ్ రైల్ స్టేషన్ అంశంపై ప్రజాప్రతినిధులు స్పందించాలని సామాజిక కార్యకర్త నెమలికొండ వేణుమాధవ్ కోరారు. ముంబై--హైదరాబాద్ హైస్పీడ్ రైల్ (బుల్లెట్ ట్రైన్) ప్రాజెక్టులో జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన టీఆర్ఎస్ అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవితకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.సంగారెడ్డిలో ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో వేణుమాధవ్ మాట్లాడుతూ, జహీరాబాద్ తెలంగాణకు పశ్చిమ ద్వారంగా, పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా గుర్తింపు పొందిందన్నారు. పాత డీపీఆర్‌లో ప్రతిపాదించిన హైస్పీడ్ రైల్ స్టేషన్ కొనసాగితే సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గం, పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, మెదక్ పార్లమెంట్ సభ్యుడు ఎం. రఘునందన్ రావు, జిల్లా ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు మరియు అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఈ అంశంపై స్పందించి, జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్ కోసం కృషి చేయాలని ఆయన కోరారు. పదవుల కోసం పెదవులు ముయవద్దని ఆయన సూచించారు.కవిత కు ధన్యవాదాలు ప్రజా ప్రతినిధులు గొంతు విప్పాలి. నెమలికొండ వేణుమాధవ్ హైస్పీడ్ రైల్ స్టేషన్ అంశంపై ప్రజాప్రతినిధులు స్పందించాలని సామాజిక కార్యకర్త నెమలికొండ వేణుమాధవ్ కోరారు. ముంబై--హైదరాబాద్ హైస్పీడ్ రైల్ (బుల్లెట్ ట్రైన్) ప్రాజెక్టులో జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన టీఆర్ఎస్ అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవితకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.సంగారెడ్డిలో ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో వేణుమాధవ్ మాట్లాడుతూ, జహీరాబాద్ తెలంగాణకు పశ్చిమ ద్వారంగా, పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా గుర్తింపు పొందిందన్నారు. పాత డీపీఆర్‌లో ప్రతిపాదించిన హైస్పీడ్ రైల్ స్టేషన్ కొనసాగితే సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గం, పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం. రఘునందన్ రావు, సురేష్ శెట్కార్, ఇతర జిల్లా ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు మరియు అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఈ అంశంపై స్పందించి, జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్ కోసం కృషి చేయాలని ఆయన కోరారు. పదవుల కోసం పెదవులు ముయవద్దని ఆయన సూచించారు.ప్రాంతీయ అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల పెంపు, భవిష్యత్ తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్ అంశాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని వేణుమాధవ్ అన్నారు.జిల్లా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రజాప్రతినిధులందరూ రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గజ్వేల్‌లో ఘనంగా ప్రీ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ, ఎఐ వర్క్‌షాప్




గజ్వేల్, 07 జూన్ 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రీ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ, ఎఐ వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న కొత్త టెక్నాలజీని ఫోటోగ్రాఫర్లు అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ వర్క్‌షాప్ ఫోటోగ్రాఫర్ల వృత్తి నైపుణ్యాలను పెంచడానికి, వ్యాపార రంగంలో రాణించడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్ల సంఘ భవన నిర్మాణానికి కావాల్సిన నిధులను ఖచ్చితంగా మంజూరు చేయిస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రముఖ కెమెరా కంపెనీల సౌజన్యంతో నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో ప్రముఖ ఎడిటింగ్ నిపుణులు ఎడిట్ పాయింట్ రమేష్, గజ్వేల్ మండల ఫోటో ఒ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లిబత్తుల నాగరాజు, అసోసియేషన్ సభ్యులు, నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబర్‌పేట్ న్యూ పటేల్‌నగర్ శ్రీ బుజిలీ మహంకాళి దేవాలయ నూతన అధ్యక్షుడిగా బందారం అనిల్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



( నేటి శుభోదయ హైదరాబాద్ జూన్ 07:)అంబర్‌పేట్ న్యూ పటేల్‌నగర్‌లోని శ్రీ బుజిలీ మహంకాళి దేవాలయ కార్యవర్గం,బస్తీ పెద్దలు నిర్వహించిన సమావేశంలో శ్రీ బందారం అనిల్ గౌడ్‌ను దేవాలయ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బందారం అనిల్ గౌడ్ మాట్లాడుతూ,తనపై విశ్వాసం ఉంచి ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించిన దేవాలయ కార్యవర్గ సభ్యులకు,బస్తీ పెద్దలకు,యువతకు మరియు కాలనీవాసులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో లభించిన ఈ బాధ్యతను తాను హోదాగా కాకుండా సేవా అవకాశంగా,పవిత్రమైన కర్తవ్యంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధి,ఆధ్యాత్మిక కార్యక్రమాల విస్తరణ,భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన,యువతను దేవాలయ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం,అలాగే సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.దేవాలయ అభివృద్ధికి కార్యవర్గ సభ్యులు,కాలనీ పెద్దలు,యువత,మహిళలు మరియు భక్తులందరి సహకారం అవసరమని,అందరి సూచనలు,సలహాలను స్వీకరిస్తూ దేవాలయాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉంటానని అన్నారు.శ్రీ బుజిలీ మహంకాళి అమ్మవారి కృపతో సమిష్టిగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో దేవాలయ కార్యవర్గ సభ్యులు,కాలనీ పెద్దలు,మహిళలు,యువత మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షుడు బందారం అనిల్ గౌడ్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## తిమ్మాపూర్ సమీపంలో టిప్పర్-లారీ ఢీ,

ఇద్దరికి గాయాలు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు,



,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి,జూన్ 07:కొత్తూరు మండలం తిమ్మాపూర్ గ్రామ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడగా ఘటనకు కారణమైన లారీ డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారుపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం గౌతాపూర్ గ్రామానికి చెందిన వడిత్య రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఘటన వెలుగులోకి వచ్చింది మాచారం గ్రామానికి చెందిన లావ్యా మోహన్ టిప్పర్ డ్రైవర్ పందుతో కలిసి 06వ తేదీ రాత్రి కంకర అన్‌లోడ్ చేసేందుకు ఏపి-39-ు-2326 నంబరు గల టిప్పర్‌లో బాలానగర్ నుంచి గచ్చిబౌలికి వెళ్లారుఅన్‌లోడ్ పూర్తి చేసి 07వ తేదీ తెల్లవారుజామున బాలానగర్‌కు తిరిగి వస్తుండగా తిమ్మాపూర్ గ్రామ పరిధిలోని హెచ్‌ఐఎల్ కంపెనీ సమీపంలో జడ్చర్ల రహదారిపై ఎడమ వైపున నిలిపి ఉంచిన కె ఎ-56-2216 నంబరు గల లారీ వెనుక భాగాన్ని టిప్పర్ బలంగా ఢీకొట్టిందిఈ ప్రమాదంలో లావ్యా మోహన్‌కు ఎడమ కాలికి తీవ్ర గాయం తలకు గాయాలు కాగా టిప్పర్ డ్రైవర్ పందుకు కూడా గాయాలయ్యాయి క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా మొదట షంషాబాద్‌లోని ఆర్కాన్ ఆసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన చికిత్స కోసం షాద్‌నగర్‌లోని శివరాం నాయక్ ఆసుపత్రికి తరలించారు లారీ డ్రైవర్ మొడాల శేఖర్ రోడ్డుపై ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఇండికేటర్లు లేదా భద్రతా సూచనలు ఏర్పాటు చేయకుండా వాహనాన్ని నిర్లక్ష్యంగా నిలిపివేయడం వల్లే ప్రమాదం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు

## ఇది ఏ ఒక్కరి సమస్యనో కాదు మన అందరిదీ సమస్య

- పార్టీలకు అతీతంగా ఏకమయ్యే సమయం వచ్చింది

- రాజకీయాలకతీతంగా పోరాడుదాం

- జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్ పిలుపు



షాద్నగర్ నియోజకవర్గం నేర్ శుభోదయ ప్రతినిధి జూన్ 07 : ప్రతిపాధిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ సిద్ధాపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాలు, తాండాల యువకులు, అన్ని రాజకీయ పార్టీల నేతలు, జేఏసీ నాయకులు కలిసి ఆదివారం బహిరంగ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డంపింగ్ యార్డ్ రాకుండా అడ్డుకునేందుకు ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై చర్చించారు.ఈ సమావేశంలో స్థానిక యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ గళాన్ని వినిపించారు. నాయకులను కలిసి రావాలని కోరారు. ఊరి ముంగిట చెత్త కుప్పలను సహించేది లేదని యువకులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో భవిష్యత్తు పోరాట కార్యాచరణపై పెద్దలు రాజకీయ నేతలు యువతకు దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా రాజకీయాలకతీతంగా, బేషజాలాలు పక్కన పెట్టి అందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.ఇది ఏ ఒక్కరి సమస్యనో, లేదా ఒక పార్టీకి సంబంధించిన విషయమో కాదు. మన భవిష్యత్తును, మన ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.యువత చేపట్టే ప్రతి పోరాట కార్యక్రమానికి తాము ముందుండి మద్దతుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. పార్టీలను పక్కన పెట్టి మన ప్రాంత భవిష్యత్తు కోసం కొట్లాడాల్సిన సమయం ఆసన్నమైందని... వీలైతే జాయింట్ యాక్షన్ కమిటీ లో మార్పులు చేర్పులు చేసుకుందామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని ప్రధాన పార్టీల నాయకులు, యువకులు గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## తేనేటీ విందులో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ ::: టి పిసిసి సభ్యులు, కొణిజర్ల మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వడ్డే నారాయణ రావు నివాసంలో ఏర్పాటు చేసిన తేనీటి విందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం హాజరయ్యారు.ఈ సందర్భంగా వడ్డే నారాయణ రావు పెద్ద గోపతి, చిన్న గోపతి గ్రామ పంచాయతీల అభివృద్ధి దృష్ట్యా సోలార్ పవర్ విద్యుత్ సౌకర్యాన్ని మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ని కోరారు. వెంటనే ఆమోదించారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గ్రామాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ దుర్గాప్రసాద్, కొణిజర్ల మండలానికి చెందిన సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**-పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మనీషా లక్ష్మి.**



ఏన్కూర్, నేటి శుభోదయ:::ఏన్కూరు మండల పరిధిలోని కాలనీ నాచారం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వైరా బిఆర్ఎస్ నాయకురాలు మనిషా లక్ష్మి మదన్ లాల్ బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కేసు పల్లి గ్రామానికి చెందిన గూగుల్ మోతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె దశదిన కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. శ్రీరామ్ పురం తండా గ్రామంలో ఆంగో శ్రీను ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఎర్రబోడు తండా గ్రామంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడుతూ.... వైరా నియోజకవర్గంలో రాబోయేది బిఆర్ఎస్ పార్టీ అని నాయకులు, కార్యకర్తలు అధైర్య పడద్దని ఆమె తెలిపారు. కార్యకర్తలకు ఎలాంటి కష్టమొచ్చిన నేనుంటా అంటూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జరా సాంబయ్య, బానోతు వెంకన్న, నాయకులు మల్లెంపాటికి మాధవరావు, మల్లెంపాటి హరిబాబు, అజ్మీరా రైలు, చీటీ ముత్యం, గణేశుల బాబు, పుల్లయ్య, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత




వైరా, నేటి శుభోదయ ::: గొల్లపూడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శ్రీ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ - ఎస్ ఆర్ డి ఎస్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ సర్వేవర్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ గడ్డం రాంబాబు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలోనే మానవాళిని క్యాన్సర్ అనే మహమ్మారి పట్టిపీడిస్తోంది అన్నారు. ప్రతి ఒక్కరు వారి యొక్క రోజువారి పనులు లో భాగంగా క్యాన్సర్ నివారణ పైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈరోజు జాతీయ క్యాన్సర్ సర్వేర్స్ డే పురస్కారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో మనం ఆహారం పట్ల జాగ్రత్త తీసుకోకపోతే ప్రతి కుటుంబంలో కూడా క్యాన్సర్ కేసులు పెరిగే అవకాశం ఉంది కావున ప్రతి ఒక్కరు కూడా వారు ఏమి తింటున్నారు, అనే దానిపైన అవగాహన కలిగి ఉండాలి. తద్వారా శరీరం అనారోగ్యం బారిన పడకుండా కాపాడుకోవచ్చు అన్నారు. క్యాన్సర్ ను జయించిన వాళ్లను ఆదరించాలని కోరారు. వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ తో పోరాడి జయించిన వారి యొక్క అనుభవాలను స్వయంగా వారి ద్వారానే తెలియజేయడం జరిగింది. వారిని ప్రోత్సహించి కావాల్సిన ధైర్యాన్ని నించటం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో సీబీఐ ఆర్ సి టి సీనియర్ ఫ్యాకల్టీ షేక్ వహీద్ పషా పాల్గొని మాట్లాడుతూ ప్రతిరోజు మనం వాడే వస్తువులు తినే ఆహారం ద్వారానే క్యాన్సర్ విజృంభిస్తుంది కావున ప్రతి ఒక్కరం కనీస స్పృహ కలిగి ఉండాలి. తద్వారా క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో యస్ ఆర్ డి ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రతాప్ , గ్రామంలోని ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఈదురు గాలివాన బీభత్సానికి కుప్పకూలిన విద్యుత్ స్తంభాలు



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )జూన్ 07:సిరికొండ మండలం పలు గ్రామ ల్లో ఆదివారం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. బలమైన గాలుల ప్రభావంతో పలుచోట్ల ఇళ్ల రేకులు ఎగిరిపోయాయి. ఒక్కసారిగా వీచిన ఈదురు గాలులకు గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు విరిగి పడి విధ్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది సిరికొండ బైపాస్ రోడ్‌లో తాళ్ల శ్రీను ఇంటి సమీపంలో భారీ చెట్టు విరిగి పడింది. ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. చెట్టు రోడ్డుపై పడటంతో కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఘటన జరిగిన సమయంలో రోడ్డుపై వాహనాలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. కురిసిన వర్షాలు,చెట్టు పడిన శబ్దానికి పరిసర ప్రాంతాల ప్రజలు బయటకు వచ్చి పరిస్థితిని పరిశీలించారు. సమాచారం అందుకున్న స్థానిక యువకులు వెంటనే స్పందించి చెట్టు కొమ్మలను తొలగించే పనులు చేపట్టారు. దీంతో రహదారిపై రాకపోకలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి. ప్రధాన రహదారుల వెంట ఉన్న పాత చెట్లు ప్రమాదకరంగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని ప్రమాదకర చెట్లను గుర్తించి తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదు ఇటువంటి సందర్భాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.





## శేరిలింగంపల్లి అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వాలి

**ఉద్యమ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..:శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనల కోసం విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కొత్త హామీలు ఇవ్వడానికి ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన ప్రాంతంగా గుర్తింపు పొందిందన్నారు. ఐటీ రంగ విస్తరణ, ఫ్లైఓవర్లు, రోడ్ల అభివృద్ధి, మిషన్ భగీరథ, నిరంతర విద్యుత్ సరఫరా వంటి కార్యక్రమాలతో శేరిలింగంపల్లి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సాధించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చాలా కాలం గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో పూర్తిస్థాయి పురోగతి కనిపించడం లేదన్నారు. మహిళలు, రైతులు, యువత, నిరుద్యోగులు, మధ్యతరగతి ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ వాటి అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని, మౌలిక వసతుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సమస్యలు, రోడ్ల నిర్వహణ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన అనేక అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పూర్తి చేయకుండా కొత్త శంకుస్థాపనలు చేయడం ప్రజలను మభ్యపెట్టడమేనని పేర్కొన్నారు. అలాగే శేరిలింగంపల్లి రాజకీయాల గురించి మాట్లాడే ముందు స్థానిక కాంగ్రెస్ నాయకత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా అరికేపూడి గాంధీ గారు ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీలో ఉన్నారో, ఆయన రాజకీయ వైఖరి ఏమిటో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. పార్టీ మార్పులు, రాజకీయ అవకాశవాదం గురించి మాట్లాడే నాయకులు ముందుగా తమ వైఖరిని ప్రజల ముందు స్పష్టంగా ఉంచాలని అన్నారు. శేరిలింగంపల్లి ప్రజలు రాజకీయ ప్రసంగాల కోసం కాకుండా అభివృద్ధి ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారని, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన ప్రధాన సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. ప్రజలకు జవాబు చెప్పాల్సిన సమయం వచ్చింది. శంకుస్థాపనల కంటే హామీల అమలే ముఖ్యమని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలి. శేరిలింగంపల్లి ప్రజలకు వాస్తవాలు చెప్పి, అభివృద్ధిపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి. ఉద్యమకారుడు శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ డిమాండ్ చేసారు.

## శేరిలింగంపల్లి సమగ్ర అభివృద్ధికి సరికొత్త నాంది:

**నేడే పలు ప్రాజెక్టుల శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు..**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..:శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర ముఖచిత్రాన్ని మార్చేలా సరికొత్త అభివృద్ధి పనులకు వేదిక సిద్ధమైంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ చేతుల మీదుగా సోమవారం (08-06-2026) సాయంత్రం 5:00 గంటలకు పలు ప్రతిష్టాత్మక అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ,ప్రారంభోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. రూపురేఖలు మారనున్న నియోజకవర్గం ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి కల్పించడంతో పాటు, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ఈ క్రింది కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్నారు:మియాపూర్ చౌరస్తా ఫ్లైఓవర్లింగంపల్లి ఆర్ఓబీ (ఆర్వో బి) ఫ్లైఓవర్ గచ్చిబౌలి ఐఐటీ జంక్షన్ ఫ్లైఓవర్ ఖాజాగూడ జంక్షన్ ఫ్లైఓవర్విద్యా రంగానికి పెద్దపీట వేస్తూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణ పనులు. విజయవంతం చేయాలని పిలుపు:నియోజకవర్గ ప్రగతి ప్రస్థానంలో మైలురాయిగా నిలిచే ఈ మహత్తర కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా కొండాపూర్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ హృదయపూర్వక ఆహ్వానం పలికారు.

## విజ్ఞాన-విద్యా కేంద్రంగా"వంగర":

**వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల:**



హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళిఆర్షం) నేటిశుభోదయ (జూన్ 7); మాజీ ప్రధానమంత్రి దివంగనేత పివి నరసింహారావు స్వగ్రామైన "వంగర" విజ్ఞాన విద్యా, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ కూడా చైర్మన్ వెనకాల వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదివారం నాడు హనుమకొండ జిల్లా భీమదేవరపెల్లి మండలం వంగర గ్రామాన్ని ఆయన సందర్శించారు. వంగర లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న "పీవీ విజ్ఞాన వేదిక" (పీవీ జ్ఞాన కేంద్రం) అభివృద్ధి పనులను కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కడా చైర్మన్ మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనుల పురోగతిని మంత్రి



స్వయంగా నిరంతరం పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. పీవీ నర్సింహా రావు కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం చేసేలా, వంగర గ్రామాన్ని ఒక ప్రముఖ పర్యాటక మరియు విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. వంగర పర్యటనలో భాగంగా విజ్ఞాన వేదికలో నిర్మిస్తున్న పలు విభాగాలను సందర్శించారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల నిర్వహణ కోసం సిద్ధమవుతున్న పెద్ద ఆడిటోరియం, సెమినార్ హాల్, పీవీ నర్సింహా రావు అరుదైన జీవిత విశేషాలు, ఆయన రాజకీయ ప్రస్థానాన్ని ప్రతిబింబించేలా ఏర్పాటు చేస్తున్న ఫోటో గ్యాలరీ, సందర్శకులకు మానసిక ప్రశాంతతను చేకూర్చే ధ్యాన కేంద్రాన్ని సందర్శించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న సైన్స్ మ్యూజియం పనుల పురోగతిని..

## భారతీయ జనతా పార్టీ మహేశ్వరం మండల కార్యవర్గ సమావేశం



(నేటిశుభోదయ మహేశ్వరం జూన్ 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు (తెల్గమల్ల యాదిష్) ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దలు అందెల శ్రీరాములు యాదవ్ మరియు బొక్క నర్సింహారెడ్డి, మాట్లాడుతూ పార్టీ బలోపేతం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల ప్రచారం, గ్రామ స్థాయిలో పార్టీ విస్తరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం దేశ అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే రాబోయే రోజుల్లో ప్రతి బూత్ స్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. యువత, మహిళలు మరియు కొత్త కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడంతో పాటు సోషల్ మీడియా వేదికల ద్వారా పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ విజయాలను ప్రజలకు చేరవేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో సమస్యల మీద (రోడ్లు, కరెంటు, మంచినీరు) పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలు సంకల్పించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు తెల్గమల్ల యాదిష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్, మెదక్ పార్లమెంట్ ఇంచార్జీ బొక్క నర్సింహారెడ్డి , కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బాస్వ పాపయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కదరి జంగయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, మాజీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ కాసుల అనంతయ్య గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పాతర్ల సుదర్శన్ యాదవ్, ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతు నాయక్ , ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి మునవత్ పాండు నాయక్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ మాధవచారి, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు కాసాని వెంకటేష్ గౌడ్ , ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్, జిల్లా దిశ అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటి మెంబర్ అంబోజి శ్రీనివాస్, మండల జనరల్ సెక్రటరీ శ్రవణ్ మరియు ఉపేందర్, సర్పంచ్ లూ, మండల కార్యవర్గ సభ్యులు, మోర్చాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, శక్తికేంద్ర ఇంచార్జీలు, పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బిజెపి మహేశ్వరం మండల్ సోషల్ మీడియా కన్వీనర్ మోతే యాదయ్య.



## కుక్కల రామకృష్ణ ఆర్కే కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన

**డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ దళితరత్న**

**తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం జడ్పీ సర్కిల్ 40వ డివిజన్ టీఎంహెచ్డీ నగర అధ్యక్షులు కుక్కల రామకృష్ణ ఆర్కే దళిత రత్న అవార్డు గ్రహీత పుట్టినరోజును పుష్కరించుకొని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ నగర కమిటీ ఆధ్వర్యంలో నగర ప్రధాన కార్యదర్శి పగిడి ముక్కుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వారి నివాసం లో ఏర్పాటు చేసినటువంటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న యువ నాయకుడు కుక్కల రామకృష్ణ ఆర్కే ముందు రోజుల్లో ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారి కుటుంబం సుఖ శాంతంతో జీవించాలని ఆశిస్తూ శాలువా కప్పి స్వీట్లు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సంఘాలు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ బద్రు నాయక్, రైల్వే ఉద్యోగి దుబాసి శ్రీను, టీఎంహెచ్డీ రఘునాథపాలెం మండల అధ్యక్షులు కాంపాటి ఉపేందర్, పాగా యోనా, మేకలరవి, చాట్ల రాము, తదితరులు పాల్గొన్నారు.



## పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల విస్తరణ

**: ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**- విద్యుత్ డిమాండ్ పెరిగినా రాష్ట్రంలో ఎక్కడా కోతలు లేవు- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మరిన్ని ఉపకేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధం**

**- 2030 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తే లక్ష్యం- ప్రత్యేక రైతు డిస్కం ద్వారా రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా కొనసాగింపు**

**- రాష్ట్రంలో 85 గ్రామాలను సోలార్ గ్రామాలుగా అభివృద్ధి చేస్తాం, గిరిజనుల భూములకు సోలార్ పంప్ సెట్ ఏర్పాటు- ఖమ్మం పాకబండలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి తుమ్మల**




ఖమ్మం, నేటి శుభోదయ ::: పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌలిక వసతులను నిరంతరం విస్తరిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఆదివారం ఖమ్మం నగరంలోని పాకబండ వద్ద నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (ఎన్‌పీడీసీఎల్) ఆధ్వర్యంలో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉపకేంద్రంలోని కంట్రోల్ రూమ్, ఆధునిక పరికరాలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రికి అధికారులు సాంకేతిక వివరాలను వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ఉపకేంద్రాన్ని నిర్మించడం జరిగిందని, కంట్రోల్ రూమ్ నుంచే నిర్వహించే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంతో పోలిస్తే ఖమ్మం జిల్లాలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగినప్పటికీ వ్యవసాయం, పరిశ్రమలు, గృహ అవసరాలు సహా అన్ని రంగాలకు ఎలాంటి కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. 2023లో రాష్ట్ర పీక్ డిమాండ్ 15 వేల మెగావాట్లు ఉండగా ప్రస్తుతం 18,548 మెగావాట్లకు పెరిగిందన్నారు. మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ, పరిశ్రమలు, ఫార్మాసిటీ, డేటా సెంటర్లు, వ్యవసాయ రంగ విస్తరణ వంటి కారణాలతో భవిష్యత్తులో విద్యుత్ అవసరాలు మరింత పెరుగుతాయని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి 2030 నాటికి 20 వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని 85 గ్రామాలను పూర్తిస్థాయి సోలార్ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, బోనకల్ మండలంలో సోలార్ ఆధారిత విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గిరిజనుల భూముల సాగుదారులకు ఇందిరా గిరి జల వికాస పథకం క్రింద సుమారు 6 లక్షల ఎకరాలకు సోలార్ పంపుసెట్ల ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా విద్యుత్ రంగాన్ని బలోపేతం చేస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాల్లో సుమారు 3,500 మెగావాట్ల మేర డిమాండ్ పెరిగినా రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ కోతలు విధించలేదన్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్ కొరత పరిస్థితులు ఉన్నప్పటికీ తెలంగాణలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కొనసాగుతోందని పేర్కొన్నారు. ఖమ్మం నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అవసరమైన మేరకు కొత్త విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు పంపితే వెంటనే పరిశీలించి మంజూరు చేస్తామని చెప్పారు. రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా కొనసాగుతుందని, రాష్ట్రంలోని 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ప్రభుత్వం ప్రతి నెల 1150 కోట్ల భారీ మొత్తంలో సబ్సిడీ అందిస్తోందన్నారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక రైతు డిస్కం ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఉచిత విద్యుత్‌పై జరుగుతున్న దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దని సూచించారు. గ్రామాల్లో విద్యుత్ వైర్లు, స్తంభాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా లూజ్ వైర్లను వెంటనే బిగించే చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ శాఖ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించామని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగరం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మరిన్ని ఉపకేంద్రాలు, ట్రాన్స్‌మిషన్ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలను బలోపేతం చేయాలని అధికారులను సూచించారు. అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపును వేగవంతం చేయాలని ఆదేశించారు. రోడ్లు, భవనాలు, విద్యుత్, మున్సిపల్, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తవుతాయని తెలిపారు. ప్రభుత్వ ఆధీనంలో ఖాళీగా ఉన్న భూముల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై కార్యాచరణ రూపొందించాలని సూచించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో విద్యుత్ వినియోగం నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ 30 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నగరంలో మరో ఐదు విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు అవసరమైన భూముల కేటాయింపును వారం రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా, ఎన్పిడిసియల్ ఎస్ఈ శ్రీనివాస చారి, మాజీ మేయర్ పూనుకొల్లు నీరజ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## 10లోగా ఓటరు జాబితా అనామలీస్ లను పూర్తిగా పరిష్కరించాలి

: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి
- అనామలీస్ ల సవరణకు బీఎల్ఓలు ఇంటింటి పరిశీలన తప్పనిసరి
- రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామంలో, ఖమ్మం నగరంలో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్.ఐ.ఆర్) మ్యాపింగ్ లో అనామలీస్ ల సవరణకు బీఎల్వోలు క్షేత్రస్థాయిలో ఇంటింటి పరిశీలన తప్పనిసరి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు.ఆదివారం ఖమ్మం నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. రఘునాథ పాలెం మండలంలోని కోటపాడు గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆనతరం అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి కలెక్టర్ ఖమ్మం నగరంలో రెండవ డివిజన్ పాండురంగాపురంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో 2002 ఎస్ఐఆర్ ఓటరు జాబితాలో నమోదైన ఓటర్లు, వారి వారసులు, కుటుంబ సభ్యులను ప్రస్తుత ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియలో గుర్తించిన అనామలీస్ లను వెంటనే సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు.జూన్ 10లోగా ఓటరు జాబితా అనామలీస్ లను పూర్తిగా పరిష్కరించాలని, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అవగహన కల్పిస్తూ సరైన వారి తండ్రి, తల్లి, నాన్నమ్మ, తాతయ్య ఓటర్ల కార్డులతో మ్యాపింగ్ చేయాలని సూచించారు.అనామలీస్ ల సవరణకు



బీఎల్ఓలు ఇంటింటి పరిశీలన తప్పనిసరి చేయాలని, సూపర్వైజర్, అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 25 నుంచి జులై 24 వరకు నిర్వహిస్తామని, డబుల్ ఓట్లు, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ఘనంగా ప్రీ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ, ఎఐ వర్క్‌షాప్

ఫోటోగ్రాఫర్ల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తామని హామీ

మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి



గజ్వేల్, 07 జూన్ 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రీ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ, ఎఐ వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా గజ్వేల్ సిఐ రవికుమార్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి లు హాజరయ్యారు. వీరిని ఫోటో గ్రాఫర్ల సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న కొత్త టెక్నాలజీని ఫోటోగ్రాఫర్లు అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ వర్క్‌షాప్ ఫోటోగ్రాఫర్ల వృత్తి నైపుణ్యాలను పెంచడానికి, వ్యాపార రంగంలో రాణించడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్ల సంఘ భవన నిర్మాణానికి కావాల్సిన నిధులను ఖచ్చితంగా మంజూరు చేయిస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రముఖ కెమెరా కంపెనీల సౌజన్యంతో నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో ప్రముఖ ఎడిటింగ్ నిపుణులు ఎడిట్ పాయింట్ రమేష్, గజ్వేల్ మండల ఫోటో ఒ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లిబత్తుల నాగరాజు, అసోసియేషన్ సభ్యులు, నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడే మృగశిర కార్తె-చేప మందు పంపిణీ...

**నేడే జూన్ 8, 2026 సోమవారం రాత్రి 9 గంటలకు పంపిణీ మొదలవుతుంది.**

**జూన్ 9 మంగళవారం రాత్రి వరకు నిరంతరాయంగా 24 గంటల పాటు జరుగుతుంది.. హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్**



రాజేంద్ర నగర్,జూన్07(నేటి శుభోదయ):బత్తిని గౌడ్ కుటుంబం 176 ఏళ్లుగా ఉచితంగా ఇస్తున్న సంప్రదాయం.ఉబ్బసం,శ్వాసకోశ సమస్యలు ఉన్నవాళ్లకు బతికున్న కొర్రమీను చేపపిల్ల నోట్లో పసుపు మూలిక పేస్ట్ పెట్టి మింగిస్తారు.శాఖాహారులకు బెల్లంతో ప్రసాదం ఇస్తారు.తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది.1.4 లక్షల చేప పిల్లలను సిద్ధం చేశారు.క్యూలైన్ల దగ్గర ఫ్యాన్లు,కూలర్లు,తాగునీరు,మెడికల్ క్యాంపులు,అంబులెన్సులు,ఫైర్ ఇంజన్లు అన్నీ ఉన్నాయి.రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా ఏర్పాట్లు పరిశీలించారు.మందు తీసుకున్నాక 45 రోజుల పాటు కఠిన డైట్ ఫాలో అవ్వాలి.ఆరుద్ర,పునర్వసుపుష్యమి కార్తెల్లో మందు బిళ్లలు కూడా వేసుకోవాలి.దేశం నలుమూల నుంచి లక్షల మంది వస్తున్నారు కాబట్టి తెల్లవారుజామునే వెళ్తే క్యూ తక్కువగా ఉంటుందని బత్తిని కుటుంబ సభ్యులు తెలిపారు.

# అనుబంధాల వెల్లువ.. 'అక్కిరెడ్డి' కుటుంబ సమ్మేళనం

**వెల్లటూరులో ఘనంగా ఆత్మీయ వేడుక**
**తరలివచ్చిన వంశస్థులు, బంధుమిత్రులు**
**పూర్వీకుల స్మరణ.. ప్రతి ఏటా నిర్వహించాలని నిర్ణయం**



వనపర్తి జిల్లా చిన్నంబావి, జూన్ 7 : (నేటి శోభోదయ)ఆధునిక ఉరుకుల పరుగుల జీవితంలో యాంత్రికంగా మారుతున్న బంధాలను పునరుద్ధరించుకునేందుకు ఆ కుటుంబం అంతా ఒకే చోటుకు చేరింది. ఒకరినొకరు పలకరించుకుంటూ.. పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ రోజంతా ఆనందోత్సాహాల మధ్య గడిపింది. వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం వెల్లటూరు గ్రామంలో ఆదివారం స్వర్గీయ అక్కిరెడ్డి -- నరసమ్మ దంపతుల వంశస్థుల ఆత్మీయ సమ్మేళనం కనులపండువగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

### పూర్వీకుల బాటలో నడవాలి:

కార్యక్రమం ప్రారంభంలో కుటుంబ పెద్దల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంశ పెద్దలు మాట్లాడుతూ.. పూర్వీకులు మనకు అందించిన సంస్కృతి, నైతిక విలువలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. తరతరాలుగా వస్తున్న కుటుంబ ఐక్యత, పరస్పర సహకారం, ప్రేమాభిమానాలను ఇలాగే కొనసాగించాలని పిలుపునిచ్చారు.

### ఆకట్టుకున్న సాంస్కృతిక పోటీలు:

సమ్మేళనంలో భాగంగా చిన్నారులు, యువతకు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, వినోదాత్మక పోటీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. కొత్తగా పరిచయమైన చిన్ననాటి బంధువులతో సెల్ఫీలు దిగుతూ, పాత ముచ్చట్లు చెప్పుకుంటూ రోజంతా సందడిగా గడిపారు. బంధుత్వాల విలువను పెంచే ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలను ప్రతి సంవత్సరం నిర్వహించాలని ఈ సందర్భంగా తీర్మానించారు. అనంతరం అందరికీ సామూహిక భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో ప్రముఖులు ఆర్.వెంకట్రామ్ రెడ్డి, మధు భాస్కర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, జగ్గారి శ్రీధర్ రెడ్డి, జగ్గారి శ్రీకాంత్ రెడ్డి, జగ్గారి శ్రీనాథ్ రెడ్డి, ఏ.పురంధర్ రెడ్డి, ఏ.శివానంద రెడ్డి, కే.వెంకట కృష్ణారెడ్డి, కే.మహేశ్వర్ రెడ్డి, పి.శేషి రెడ్డి, కే.బాలస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 36 ఏళ్ల తర్వాత.. 'చిన్ననాటి' స్నేహాల కలయిక..!

**పెద్దమారూరు జెడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**
**గురువులకు ఘన సన్మానం.. మధుర జ్ఞాపకాల నెమరువేత**



వనపర్తి జిల్లా చిన్నంబావి, జూన్ 7 : (నేటి శుభోదయ)పాఠశాల రోజుల్లోని మధుర జ్ఞాపకాలు, చిన్ననాటి స్నేహాలు, గురువుల బోధనలు మరోసారి సజీవంగా మారాయి. వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్దమారూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1989-90 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానికంగా కనులపండువగా నిర్వహించారు. సుమారు 36 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత క్లాస్‌మేట్స్ అంతా ఒకే వేదికపై కలుసుకోవడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో, విభిన్న రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సమేతంగా ఈ వేడుకకు హాజరై సందడి చేశారు.

### గురు బ్రహ్మా.. గురు విష్ణుః

ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన రిటైర్డ్ ఉపాధ్యాయులు మోహన్, అప్పగారి నరసింహారెడ్డి, పీటీ వెంకటరాంరెడ్డి, లంబ నరసింహారెడ్డితో పాటు నాటి స్కూల్ అటెండర్ మోహన్‌లను పూర్వ విద్యార్థులు శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు చాటుకున్నారు. ఈ సందర్భంగా సన్మానం అందుకున్న గురువులు మాట్లాడుతూ.. విద్యార్థి దశ జీవితంలో అత్యంత విలువైన కాలమని, అప్పట్లో ఏర్పడిన స్నేహాలు జీవితాంతం నిలిచిపోతాయని భావోద్వేగానికి లోనయ్యారు. జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా కన్నతల్లిదండ్రులను, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు హితవు పలికారు.

### ఆనందోత్సాహాల మధ్య..

చిన్ననాటి అల్లరి పనులు, తరగతి గది ముచ్చట్లు, స్నేహితులతో గడిపిన మధుర క్షణాలను గుర్తుచేసుకుంటూ పూర్వ విద్యార్థులు రోజంతా ఎంతో ఆనందంగా గడిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, అనుభవాల పంచుకోవడం అందరినీ ఆకట్టుకున్నాయి.

### హాజరైన పూర్వ విద్యార్థులు:

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎం.డి. రుక్మద్దీన్, బి. మోహన్ గౌడ్, టి. రాము, పి. సందీప్, ఎ. మధు, వి. శంకర్, ఎం. రాజు, ఎం. నాగిరెడ్డి, ఎ. అంజి, వి. వెంకటయ్య, కె. రమణ, ఎం.డి. మాసూం, ఎం.డి. చాంద్, డి. ఆనంద్, నరేందర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, నరసింహ, మంజుల, సాయిగీత, కృష్ణవేణి, రమాదేవి, శ్రీదేవి, బాలేశ్వరమ్మ, రాధ, శారద, రాణి, సుకన్య, జగదీశ్వరి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పారాక్వాట్ పచ్చని పొలాల్లో మృత్యుపాశం

**- విరుగుడు లేని విషానికి 'నిషేధం 'ఎప్పుడు**

**పాణాలను హరించే కాలకూట విషం**



గార్లదిన్నె, నేటి శుభోదయ ::: రైతన్న కష్టంతో పచ్చగా కళకళలాడాల్సిన పొలాలు, నేడు ఒక భయంకరమైన విషపు నీడలో చిక్కుకున్నాయి. కలుపు మొక్కలను చంపడానికి వాడే పారాక్వాట్ అనే రసాయనం, కేవలం గడ్డిని మాత్రమే కాదు. రైతన్నల ప్రాణాలను కూడా నిశ్శబ్దంగా బలి తీసుకుంటోంది.పొలాల్లో కొట్టే ఈ మందు, నేడు పల్లెటూరి ప్రాణాలకు ఒక ఉరితాడులా మారుతోంది. ఈ విషానికి విరుగుడు లేకపోవడం వల్ల, క్షణికావేశంలో దీనిని తాగిన వారు ప్రాణాలు కాపాడుకోలేక నరకయాతన అనుభవిస్తున్నారు. 70 దేశాలు ఇప్పటికే దీనిని తరిమికొట్టినా, మన దగ్గర ఇంకా విచ్చలవిడిగా అమ్ముతుండటం విచారకరం.

- క్షణికావేశం, ఆపై మృత్యువుతో పోరాటం

గ్రామీణ ప్రాంతాల్లో చిన్నపాటి మనస్పర్థలు, అప్పుల బాధ లేదా కుటుంబ కలహాలు కారణం ఏదైనా కావచ్చు, క్షణికావేశంలో రైతు చేతికి చిక్కేది పొలంలో ఉండే ఈ గడ్డి మందే.

నిస్సహాయత "నన్ను కాపాడండి, నా పిల్లలు ఏమైపోతారు" అని బాధితులు ఆసుపత్రిలో వేడుకుంటున్నా, వైద్యులు సైతం ఏమీ చేయలేని పరిస్థితి.

విరుగుడు లేదు ప్రపంచవ్యాప్తంగా ఈ విషానికి ఇప్పటికీ సరైన విరుగుడు కనుగొనబడలేదు. ఇది శరీరంలోకి వెళ్ళిందంటే మరణ శాసనం రాసుకున్నట్టే.

- ఊపిరిని బంధించే కర్కశత్వం

పారాక్వాట్ శరీరంలోకి ప్రవేశించాక అత్యంత క్రూరంగా ప్రవర్తిస్తుంది: పల్మనరీ ఫైబ్రోసిస్ ఊపిరితిత్తుల కణజాలాన్ని రాయిలా గట్టిపడేలా చేస్తుంది. బాధితుడు స్పృహలో ఉన్నా, గాలి పీల్చుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతూ ప్రాణాలు వదులుతాడు.

- అవయవాల వైఫల్యం

ఊపిరితిత్తులతో పాటు కిడ్నీలు, కాలేయం క్రమంగా కుప్పకూలుతాయి.

నరకయాతన: ఈ విష ప్రభావం వల్ల మనిషి వెంటనే చనిపోడు; రోజులు లేదా వారాల పాటు నరకాన్ని అనుభవిస్తూ మృత్యువు వైపు సాగుతాడు

- ప్రపంచం వద్దన్నా మనకెందుకు ఈ మొండితనం

ఈ రసాయనం యొక్క తీవ్రతను గుర్తించి బ్రిటన్, స్విట్జర్లాండ్, చైనా, యూరోపియన్ యూనియన్ సహా సుమారు 70కి పైగా దేశాలు దీనిని పూర్తిగా నిషేధించాయి.

మన దేశంలో కొన్ని పంటలకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, పత్తి, మిర్చి, మక్కజొన్న వంటి పంటల్లో విచ్చలవిడిగా వాడుతున్నారు.

లైసెన్సు నిబంధనలు ఉన్నా, క్షేత్రస్థాయిలో నియంత్రణ లేకపోవడంతో ఇది కిరాణా కొట్టులో వస్తువులా సులభంగా లభిస్తోంది.

- నేలతల్లికి కూడా తీరని నష్టం

ఇది కేవలం మనుషులకే కాదు, పర్యావరణానికి కూడా గొడ్డలి పెట్టు:

జీవవైవిధ్యం: భూమిలో మేలు చేసే వానపాములు,

సూక్ష్మజీవులను నాశనం చేస్తుంది.

కలుషితం: వర్షపు నీటితో కలిసి బావులు, చెరువుల్లోకి చేరి నీటి వనరులను విషతుల్యం చేస్తోంది.




ఆహార భద్రత: పంటల ద్వారా ఈ రసాయన అవశేషాలు మనం తినే ఆహారంలోకి చేరి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి.

--- పరిష్కారం దిశగా అడుగులు

కలుపు నియంత్రణకు పారాక్వాట్ ఒక్కటే మార్గం కాదు. సురక్షితమైన ప్రత్యామ్నాయాలు ఉన్నాయి:

కలుపు తీసే చిన్నపాటి యాంత్రిక పరికరాలు .

మల్చింగ్ పద్ధతులు మరియు అంతర పంటల సాగు.

సహజ సిద్ధమైన కలుపు నివారణ పద్ధతులు.

- నియంత్రణ కాదు, నిషేధమే శరణ్యం

తెలంగాణ ప్రభుత్వం పారాక్వాట్ విక్రయాలపై ఇటీవల కొన్ని ఆంక్షలు విధించినప్పటికీ, క్షేత్రస్థాయిలో అవి కేవలం కాగితాలకే పరిమితం కాకూడదు. కేవలం 'నియంత్రణ' తో సరిపెట్టుకుంటే చాలదు, 70 దేశాలు ఇప్పటికే తరిమికొట్టిన ఈ కాలకూట విషంపై 'సంపూర్ణ నిషేధం' విధించడమే సబబు.

- కఠిన చర్యలు వ్యవసాయ అధికారుల రాతపూర్వక అనుమతి (లేనిదే ఏ ఒక్క లీటరు మందు కూడా విక్రయించకుండా విక్రయ కేంద్రాలపై ఉక్కుపాదం మోపాలి.

ప్రత్యామ్నాయ సాగు: గడ్డి మందుపై ఆధారపడకుండా, కలుపు నివారణకు వాడే యాంత్రిక పరికరాలపై రైతులకు భారీగా సబ్సిడీలు అందించి ప్రోత్సహించాలి.

- అవగాహన కల్పించాలి

ఈ రసాయనం వల్ల కలిగే ప్రాణాపాయంపై గ్రామస్థాయిలో రైతులకు, వారి కుటుంబాలకు విస్తృత అవగాహన కల్పించాలి.

పారాక్వాట్ రహిత సమాజాన్ని నిర్మించుకోవడం ద్వారానే మన అన్నదాతను, నేలతల్లిని కాపాడుకోగలం. ప్రభుత్వం ఇకనైనా మేల్కొని, నియంత్రణల నుంచి నిషేధం దిశగా అడుగులు వేయాలి!- డా. ఆర్ఎస్ఎస్ స్వతంత్ర శాస్త్రవేత్త రామిశెట్టి శివశంకర్,చైర్మన్, డా. ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్.

## గూడ్స్ వెహికల్ పై కేసు నమోదు

**- గూడ్స్ వెహికల్ లో మనుషులను చేరవేస్తే కేసులు పెడతాం : యస్ ఐ**

చింతూరు, నేటి శుభోదయ ::: జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ,చింతూరు ఏ ఎస్ పి హేమంత్ , సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి వాహనాలు తనిఖీ చేశారు. భద్రాచలం నుండి కోరుకొండకు వెళ్లే బొలెరో వెహికల్ లో 20 మందికి ప్రయాణం చేస్తుండగా ఎస్ఐ సంతోష్ కుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు . అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కు సమర్పించినట్లు తెలిపారు. .ఇకపై కూలీలను గాని, విహారయాత్రలకు వచ్చేవారు గానీ గూడ్స్ వెహికల్ లో ప్రయాణిస్తే వెహికల్ సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు . చింతూరు నుండి మారేడుమిల్లి వెళ్ళు ఘాటి రోడ్లో ఎట్టి పరిస్థితుల్లో గూడ్స్ వెహికల్ లో మనుషుల్ని ఎక్కి ప్రయాణించవద్దని తెలియజేస్తున్నాము.అదేవిధంగా మైనర్లకు కూడా వాహనాలు నడపడానికి ఇవ్వకూడదని, ప్రతి ఒక్కరూ రోడ్డు సేఫ్టీ నియమాలు పాటించాలని తెలియజేశారు మైనర్లకు వాహనాలు ఇచ్చినచో వాటిని కూడా సీజ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు.



# జగమంతా కల్తీ, జర భద్రం అప్రమత్త అవసరం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆహార భద్రత విషయంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి. కల్తీ కి నిలయంగా సమాజం మారుతుంది. పాలల్లో గోరియా కలపటం, ప్లాస్టిక్ బియ్యాన్ని తయారు చేయడం, వివిధ హోటలలో నిల్వ ఉంచిన మాంసం, చికెన్ ఉంచటం, కుళ్ళిపోయి పురుగులు పట్టిన వంటకాలలో వాడడం జరుగుతుంది. చెడిపోయిన అల్లం వెల్లుల్లితో కలిపి మసాలా లు విక్రయాలు చేయటం. పంటలు పండించడం విషయంలో సేంద్రియ ఎరువులు వాడకుండా ఇష్టానుసారంగా వేరువేరు లో వాడటం వల్ల భూసారం తగ్గిపోతుంది. భవిష్యత్తులో విస్తీర్ణం తగ్గి దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉంది. పెరుగుతున్న జనాభా కానగుణంగా ఆహార నిల్వలను పెంచుకునే విధంగా పంటలు విస్తీర్ణాన్ని పెంచి ఆహార కొరత నివారించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉంది. పంట పొలాలను రియల్ ఎస్టేట్ వెంచర్లు చేయకుండా అపార్ట్మెంట్ కట్టకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. దీనివల్ల వ్యవసాయ భూముల విస్తీర్ణం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గిపోయి ఆహార కొరత ఏర్పడి ప్రమాదం. దీనిపై అప్రమత్తంగా ఉండాలి. కల్తీలను నివారించాలి. రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు కొరత లేకుండా, కొత్త వంగడాలని ప్రోత్సహించే ఆహార పంటలను వాటి ఉత్పత్తి లు పెంచాలి. అదేవిధంగా పండ్లతోటలను వాటి ఉత్పత్తులను పెంచే ఆహార భద్రతకు పాటుపడాల్సిన అవసరం ఉంది.

# ఇందిరమ్మ గృహప్రవేశాలకు ప్రోటోకాల్ ఏంటి..

**ఆహ్వానిస్తే వెళ్లాం.. దానికి రాద్ధాంతం ఎందుకు..**

**బీఆర్ఎస్ నాయకులపై మాజీ జెడ్పిటిసి దామోదర్ రెడ్డి ఆగ్రహం..**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 07 :ఇందిరమ్మ గృహప్రవేశాలకు లబ్ధిదారులు సంతోషంగా ఆహ్వానిస్తారు.. మేం పెద్ద మనసుతో వెళ్తాం.. చీరా, సారె పెడతాం.. దానికి ప్రోటోకాల్ ఏముంటుంది..? అనవసరంగా ఎందుకు రాద్ధాంతం చేస్తారు.. అంటూ బి ఆర్ ఎస్ నాయకులపై మాజీ జడ్పిటిసి దామోదర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ సీనియర్ నేత కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది బిఆర్ఎస్ సర్పంచులు ఇందిరమ్మ గృహప్రవేశాలకు తమను పిలువ లేదంటూ పత్రికలకు ఎక్కుతున్నారని, గృహప్రవేశాలకు ఇంటి యజమాని పిలవాలి తప్ప కాంగ్రెస్ పార్టీకి సంబంధం ఏముందని ప్రశ్నించారు. ప్రోటోకాల్ గురించి అవగాహన లేకుండా తెలిసి తెలియక పత్రికలకు ఎక్కి పరువు పోగొట్టుకోవడం కరెక్ట్ కాదని హెచ్చరించారు. గతంలో పిఎసిఎస్ భవన ప్రారంభోత్సవంలో స్థానిక బీఆర్ఎస్ సర్పంచ్ ను పిలవడమే కాకుండా ఆయన పేరు కూడా శిలాఫలకం మీద వేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రోటోకాల్ విషయంలో సమస్య ఉంటే అధికారులకు చెప్పాలని, అధికారులతో సమస్య ఉంటే తమకు చెబితే పరిష్కరిస్తామని అంతే తప్ప అనవసరమైన వివాదాలకు అవకాశం ఇవ్వొద్దని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కృష్ణారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు ఉన్నారు..

# తెలంగాణ క్రికెట్ హక్కుల కోసం ప్రజాఉద్యమం

**: టిసిఏ సెక్రటరీ గురువా రెడ్డి**




హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద తెలంగాణ క్రికెట్ హక్కుల కోసం నిర్వహించిన ప్రజా ఉద్యమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టిసిఏ) ప్రధాన కార్యదర్శి గురువా రెడ్డి పాల్గొని మాట్లాడారు. హెచ్ సిఏ నిర్వహించతలపెట్టిన టిజి -20 లీగ్ కు చట్టబద్ధత లేదని,రూల్ 28 ప్రకారం గవర్నింగ్ కౌన్సిల్ ను ఎన్నుకునే బాధ్యత హెచ్ సి ఏ సరసభ్య సమావేశంలో ఎన్నిక ద్వారా నియమించ బడాలి.రూల్ 30 ప్రకారం హెచ్ సి ఏ గవర్నింగ్ కౌన్సిల్ బిసిసిఐ వారి లిఖిత పూర్వక అనుమతి తీసుకోవాలి.ఇవేమీ పాటించకుండా స్వయంప్రకటిత గవర్నింగ్ కౌన్సిల్ బిసిసిఐ వారి పర్మిషన్ లేకున్నా పర్మిషన్ వచ్చిందని ప్రజలు మోసగిస్తోంది.దీని పర్యవసానంగా రూల్ 31ప్రకారం హెచ్ సి ఏ గుర్తింపు రద్దు, అందులో పాల్గొనే ఆటగాళ్లు, అధికారులు,సంస్థలను నిషేధం విధించబడుతుంది. ఈ రూల్ 31 తిలక్ వర్మ, సిరాజ్ లకు కూడా వర్తిస్తుంది.ఆంధ్రవలసవాదులు చాముండేశ్వర్,బస్వరాజ్, అంబటి రాయుడు,తిలక్ వర్మ, సిరాజ్, భరణి కుమార్ లు తెలంగాణ క్రికెట్ ను ప్రక్షాళన చేయాల్సిన ఖర్మ మాకు పట్టలేదని బురద గుంటలో కూరుకుపోయిన హెచ్ సి ఏ ను ప్రక్షాళన చేసేది టిసిఏ అని గురువారెడ్డి అన్నారు. ఆగం రావు తో సహా గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులందరూ క్రిమినల్స్ అని, తెలంగాణ జిల్లాలను క్రికెట్ పేరుతో అమ్ముకుంటున్నారని, ఇది చెల్లదని, గురువారెడ్డి అన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సి ఏ) కేవలం హైదరాబాద్‌కే పరిమితమైందని, జిల్లా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన ఆటగాళ్లు అవకాశాల కోసం హైదరాబాద్‌పై ఆధారపడాల్సి వస్తోందని ఆయన అన్నారు. ఎంపికల విధానం, క్లబ్ వ్యవస్థ, టోర్నమెంట్ నిర్వహణ, పరిపాలనా నిర్ణయాలపై పలు ప్రశ్నలు లేవనెత్తుతూ, తెలంగాణ జిల్లాల ఆటగాళ్లకు సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. టిజి -20 లీగ్ నిర్వహణ, అనుమతులు, హెచ్ సిఏ పరిపాలన, క్లబ్ సభ్యత్వాలు, ఆర్థిక లావాదేవీలు, పెండింగ్ ఫిర్యాదులు, అవినీతి ఆరోపణలపై ప్రభుత్వం, దర్యాప్తు సంస్థలు, సంబంధిత అధికార యంత్రాంగం సమగ్ర విచారణ జరపాలని గురువా రెడ్డి కోరారు. గతంలో నమోదైన ఫిర్యాదులు, ఆడిట్ అంశాలు, ఆరోపణలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిఐడి ని డిమాండ్ చేశారు. మాజీ శాసన సభ్యులు,టిసిఏ కో చైర్మన్ ఎండల లక్ష్మినారాయణ మాట్లాడుతూ తెలంగాణ జిల్లాల క్రికెటర్లకు సమాన అవకాశాలు, పారదర్శక ఎంపికలు, పెండింగ్ ఫిర్యాదులపై విచారణ, తెలంగాణ క్రికెట్ అభివృద్ధికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని, సంబంధిత క్రికెట్ పరిపాలనా సంస్థలను కోరారు. "పిల్లల భవిష్యత్తు కోసం, తెలంగాణ క్రికెట్ హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.

టిసిఏ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో వేలాది మంది యువ క్రికెటర్ల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని, ప్రతిభ ఉన్నా అవకాశాలు దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా క్రికెటర్ల హక్కులు, పారదర్శక ఎంపికలు, సమాన అవకాశాలు, తెలంగాణ క్రికెట్ అభివృద్ధి కోసం టిసిఏ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ గుజరాత్,



మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో బహుళ క్రికెట్ అసోసియేషన్లు ఉండి స్థానిక ప్రతిభకు అవకాశాలు కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా జిల్లా క్రికెటర్లకు తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ ధర్నాలో చిత్తరంజన్,యుగంధర్,టి జయపాల్,రామ్ చల్లా, వరుణ్ రెడ్డి, నరోత్తం రెడ్డి,ఝాన్సీ లక్ష్మి, జి.శ్రీనివాస్,గౌరవ్ శర్మ, శశాంక్,అనూష,వినోద అనేక మంది క్రికెటర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న పాలెపు వెంకటరమణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గల 27 డివిజన్ లో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు పాల్గొన్ని సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, 44 వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డు వద్దు..ఐటీ కారిడార్ ముద్దు

**బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు ఎమ్మె సత్యనారాయణ.**

**డంపింగ్ యార్డు ఏర్పాటు ఉద్యమంలో బిఆర్ఎస్ ముందుంటుంది**

**బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ నేతలు..**

**సిద్దాపూర్ లో వంటా వార్పు కార్యక్రమం.**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 07: డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా సిద్దాపూర్ లో ఆదివారం బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో నేతలు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానికులు ప్రతి ఇంటి నుండి బియ్యాన్ని తీసుకువచ్చి డంపింగ్ యార్డ్ ప్రతిపాదిత స్థలంలో వంటలు చేసి అక్కడే భోజనాలు చేశారు. ప్రాణాలు పణంగా పెట్టైనా సరే డంపింగ్ యార్డ్ ను అడ్డుకొని తీరుతామని ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక చేశారు.పార్టీలు కాదు ప్రాణాలు ముఖ్యం అని ఇతర పార్టీ నేతలకు సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాల కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ మాట్లాడుతూ..బిఆర్ఎస్ ప్రభుత్వం ఐటీ పార్క్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని అసైన్ భూములను టిజిఐఐసికి అప్పజెప్పితే కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి ప్రజల జీవితాలను అంధకారం చేస్తే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఐటీ పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు వస్తాయి మా బతుకులు బాగుపడతాయి అని ఆశించిన యువత డంపింగ్ యార్డ్ ప్రకటనతో భయాందోళనలో ఉన్నారని అన్నారు.ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా డంపింగ్ యార్డ్ ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు.స్థానిక ప్రజలకు యువతకు నేను విజ్ఞప్తి చేస్తున్న పార్టీలకతీతంగా ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు కలిసి రావాలని అన్నారు.నలుగురుతో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం ఎలాగైతే రాష్ట్రాన్ని సాధించుకుందో డంపింగ్ యార్డ్ ను సైతం ఇక్కడి నుంచి పంపించేంతవరకు తమ పోరాటం ఆగదని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజా ఉద్యమాలు చేపడితే పార్టీలకతీతంగా మద్దతు తెలిపి వారితో కలిసి పని చేస్తామని చెప్పారు.నేడు చుట్టూ ఉన్న 30 గ్రామాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీతో కలిసి రావడానికి సిద్ధమవుతుంటే అధికార పార్టీ నాయకులు యువకులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందన్నారు. డంపింగ్ యార్డ్ వద్దనుకుంటే మాతో కలిసి రండి లేదా మీరు ప్రజా ఉద్యమాలు చేపడితే మీతో మేము కలిసి రావడానికి సిద్ధంగా ఉన్నాం.బిఆర్ఎస్ పార్టీ చేసే ఉద్యమాలను ప్రభుత్వం పోలీసులచే అడ్డుకునే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ సలహాదారు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,కన్వీనర్ లు బొజ్జ శ్రీనివాస్ రెడ్డి,వడ్డే బాలయ్య,నేతలు కడల శ్రీశైలం,నరేందర్ రెడ్డి,బాబు రాజు నాయక్,రెడ్యానాయక్,వడ్డే మల్లేష్,రాజు నాయక్, నాను నాయక్,జాంప్ల,చందర్ నాయక్, వడ్డే మహేష్, కుమ్మరిగూడెం పాండు,జామకాయల కృష్ణయ్య, ఎమ్మె రాఘవేందర్, గూడూరు శ్రీను,ఎమ్మె మల్లేష్, దండు తిరుపతయ్య, బుడుగు ఆంజనేయులు, యాదగిరి, గుని మహేష్, శ్రీనివాసు, ఎమ్మె జంగయ్య, అంబటి మల్లేష్,ఎమ్మె నరసింహ, ఎమ్మే కృష్ణయ్య, బీరప్ప,శ్రీకాంత్,ఐలేష్,ఆర్ల నరసింహ, జామకాయల నందు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ మృత దేహానికి అంత్యక్రియలు

# నిర్వహించిన అన్నం శ్రీనివాసరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని మదర్ థెరిసా అనాధ ఆశ్రమంలో ఒక మహిళ అనాధ ఆమె పేరు రిబ్కా అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాన్ని అంత్యక్రియలు చేయమని అన్నం ఫౌండేషన్ కి లిఖితపూర్వకంగా పత్రాన్ని అందజేశారు . వెంటనే స్పందించిన అన్నం ఫౌండేషన్ మదర్ థెరిసా ఆశ్రమానికి చేరుకొని వాళ్ల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని అన్నం ఫౌండేషన్ కి తరలించి గౌరవప్రదంగా తెల్ల వస్త్రంతో చుట్టి పూలు పూలదండలతో గౌరవించి బల్లేపల్లిలోని వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్. ఈ కార్యక్రమంలోఅన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి సన్నిధానం నిర్మాణానికి,

**మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్ విరాళం,**



,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి 07:నిర్మాణంలో ఉన్న అయ్యప్ప స్వామి సన్నిధానం అభివృద్ధి కోసం మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్ తన వంతు ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు అయ్యప్ప స్వామి సన్నిధానం నిర్మాణం భక్తులందరికీ ఉపయోగపడే విధంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్ అందించిన విరాళానికి కృతజ్ఞతలు తెలుపుతూ సన్నిధానం నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారుఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో గ్రామంలో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు.



# శ్రీ శ్రీ కిట్టు గురుస్వామి ఆధ్వర్యంలో సహిత చండీ హోమం

**హైందవ బంధువులు అందరూ ప్రతి ఒక్కరు పాల్గొనాలి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 07:అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మరియు శ్రీ బాల శ్రీ శాస్త శ్రీ పీఠం సంయుక్తంగా నిర్వహించు శ్రీ రుద్ర సహిత చండీ హోమం శ్రీ శ్రీ కిట్టు గురుస్వామి ఆధ్వర్యంలో 25 -6- 2026 నుంచి 29 -6- 2026 వరకు జరుగును. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్నటువంటి చర్యలు కావచ్చు లేదా వాతావరణం లో వచ్చే మార్పులు కావచ్చు హైందవ సంస్కృతిలో మనకు ఋషులు లేక పెద్దలు కావచ్చు హోమాలు యాగాలకు అత్యున్నత స్థానం కల్పించారు ఈ హోమాధులను దృష్టిలో పెట్టుకొని సామాన్య ప్రజలకు దరిద్రం దూరం అయి మరియు ఆరోగ్యం కోసం కావచ్చు శుభ ఫలితాలను అందజేయడం కోసం బాలశాస్త్ర శ్రీ పీఠం ఆధ్వర్యంలో శ్రీ రుద్ర సంధి హోమం సహిత చండీ హోమం ప్రముఖ చారిత్రాత్మక అమ్మపల్లి నర్ కూడా దేవాలయం ఎదురుగా ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం ఎదుట ఈనెల 25 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు ఈ పూజా కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని చండీ దేవుని కృపకు పరమశివుని ఆశీస్సులకు పాత్రులు కాగలరని కోరుతున్నారు ఈ పూజా కార్యక్రమంలో లక్ష్మీ గణపతి హోమం అయ్యప్ప హోమం సుబ్రహ్మణ్యస్వామి హోమం నవగ్రహ భద్రకాళి హోమాలు జరగనున్నట్లు ఆయన వెల్లడించారు అఖిలభారత అయ్యప్ప దీక్షా సమితి పర్యవేక్షణలో శాస్త్రవేత్తంగా వేద పండితులు ద్వారా నిర్వహించబడుతుంది అను సూచించారు అన్ని రకాలు గాఅమ్మ వారి ఆశీర్వాదాలు ఉంటాయన్నారు. ఎక్కడైతే అమ్మవారి చండీయాగం జరుగుతుందో అక్కడ అమ్మవారు నెలకొని ఉంటారన్నారు.

# ఖమ్మం జిల్లా టిజి -20 జట్టుకు ఎంపికైన

**సహేంద్ర మల్లు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, అమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నందిని విక్రమార్క ల కుమారుడు సహేంద్ర మల్లు ఆదివారం నిర్వహించిన టిజి -20 ఆటగాళ్ల వేలం లో ఖమ్మం ఏసెస్ జట్టుకు ఎంపిక కావడం ఎంతో ఆనందదాయకం.రాష్ట్ర స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ వేలంలో సహేంద్ర మల్లు ఎంపిక కావడం, అలాగే ఖమ్మం జట్టు తరఫున బరిలోకి దిగడం ఖమ్మం జిల్లా ప్రజలకు గర్వకారణం.సహేంద్ర మల్లు ని క్రీడల వైపు ప్రోత్సహించి, ఆయన ప్రతిభను వెలికితీసిన తల్లిదండ్రులు మల్లు భట్టి విక్రమార్క, నందిని విక్రమార్క కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.శసహేంద్ర మల్లు భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి, ఖమ్మం జిల్లా, తెలంగాణ రాష్ట్రానికి మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నారు.

# కొనుగోలు చేసిన భూమిలో ఇల్లు కూల్చడం సరికాదు

**మరుపట్ల సాయి కుమార్ ఆవేదన -నా భూమి దక్కే వరకు పోరాటం ఆగదు**

**-న్యాయం జరగకుంటే కోర్టు మెట్లు ఎక్కుతా**



వరంగల్ ప్రతినిధి, జూన్ 07 (నేటి శుభోదయ) :మున్సిపల్ అధికారులు కొనుగోలు చేసిన ఇల్లును కూల్చివేయడానికి ప్రధానంగా స్థల వివాదాలు,60 గజాల భూమి కొనుగోలు చేసి ఇంటి నిర్మాణం చేపట్టాక ప్రభుత్వ స్థలమని మున్సిపల్ అధికారులు ఇల్లును కూల్చివేసి నేలమట్టం చేయడం సరైన కాదని ఆదివారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వారి యొక్క ఆవేదనను బాధితుడు కాంగ్రెస్ నాయకులు సాయికుమార్ వెల్లబుచ్చారు..గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ గాంధీ నగర్ లోని సర్వే నెంబర్ 107లో భూమిని అప్పటి ప్రభుత్వం దళితుల ఏక్ ఫసల్ పంట పండించుకునేందుకు కేటాయించింది.ఇందులో అసలు పట్టాదారుడు నుండి తన సోదరికి 60 గజాల భూమిని ఇంటి నిర్మాణం కోసం కొనుగోలు చేశామని అన్నారు. నేను రాజకీయంగా ఎదుగుతున్న కొద్ది, నేనంటే కొందరు గిట్టని నాయకులు నాపై అనేక అభండరాలు వేస్తూ,ఇబ్బందులకు గురి చేస్తూ. మానసికంగా దెబ్బతీస్తున్నారని ఆవేదన చెందారు.ప్రజలేగాక, ఉద్యోగులు, వ్యాపారస్తులు శాశ్వత నివాసాలు ఏర్పాటు చేసుకుంటు న్నారు.ఇందు కోసం అనువైన స్థలాలను కొనుగోలు చేస్తున్నారు. దీన్ని ఆసరాగా తీసుకుంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొందరు అక్రమ దందాకు తెరలేపారు. గాంధీ నగర్ లో ప్రభుత్వ స్థలమని మున్సిపల్ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి ఇంటిని జెసిబితో కూల్చివేయడం సరైనది కాదని మున్సిపల్ అధికారులను కోరారు.

ప్రభుత్వ భూమి ఎవరి ఆధీనంలో ఉంది నీగ్గు తేల్చాలి

గాంధీ నగర్ లో అనేకమంది పేదలు 60 గజాలలో ఇంటి నిర్మాణం చేసుకొని జీవనం సాగిస్తున్నారని అందులో భాగంగానే తాము కూడా 60 గజాల నివాస స్థలం కొనుగోలు చేశామని సర్వే నెంబర్లు 107లో అసలు ప్రభుత్వ భూమి ఎంత ఉన్నది అది ఎవరి ఆధీనంలో ఉందో అధికారులు నిగ్గు తేల్చాలని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. నిజాలు తేల్చే వరకు తన న్యాయపోరాటం ఆగదని అవసరమైతే కోర్టు మెట్లు ఎక్కడానికి సిద్ధంగా ఉన్నానని సాయి కుమార్ తెలిపారు.

# పెట్రోల్ బంకు లో అక్రమ దందా !

**- క్యాన్ లో నుంచి పెట్రోల్ పోస్తున్న వైనం.**



ఏన్కూరు, నేటి శుభోదయ::ఏన్కూరు మండల వ్యాప్తంగా పలు పెట్రోల్ బంకు సిబ్బంది నేరుగా ట్యాంకు లో పెట్రోల్ పోయకుండా క్యాన్ లో నుంచి పెట్రోల్ వాహన ట్యాంకులు నింపుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాహనదారులు ఇలా ఎందుకు నింపుతున్నారని ప్రశ్నిస్తే మా యజమాని ఈ విధంగానే పెట్రోలు పొయ్యమన్నట్లు తెలిపారు.ఈ విధంగా ఏమైనా అక్రమాలకు పాల్పడుతున్నట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కొన్ని పెట్రోల్ బంకులలో వాటర్ క్యాన్ లో ,డ్రమ్ముల్లో పెట్రోల్ డీజిల్ నింపుతూ వాహనదారులను పట్టించుకోవటం లేదని ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. బంక్ యజమానులతో కొమ్మక్కై డ్రమ్ములో, వాటర్ క్యాన్లు పెట్రోల్ ,డీజిల్ పోయడమే కాకుండా అధిక ధరలకు అమ్ముతున్నట్లు కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులు చెబుతున్నప్పటికీ పెట్రోల్ బంక్ యజమానులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తిస్తున్నారు వాహనదారుల నుంచి నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి.



## అలరించిన "సంగీత రాత్రి"- స్వరధునికి ఘనంగా గళార్చన





ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఆధ్వర్యంలో ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం ఎస్పీ బాలు 80 వ జయంతి సందర్భంగా ఆయన పాడిన పాటలతో గాయకులు ఘన నివాళులర్పించారు

గాయనీగాయకులు వంజా మాలతి నాయుడు,ఆరేపల్లి పున్నయ్య,ఎస్. ప్రకాష్, ఎస్వీ రమణ, స్వప్న, శ్రీదేవి, స్నేహ, ఎం.నాగభూషణం, జనార్ధన్, కామేశ్వరావు, రామకృష్ణ, మోజీ, ఆలపించిన గీతాలు ప్రేక్షకులను అలరించాయి. స్వరమాధూరి అధ్యక్షుడు ఆదిరాజు పురుషోత్తమరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.పుసులూరి శ్రీలత వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## నేడే పాలమాకుల గ్రామానికి అభివృద్ధి పనులు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాక

**:కోడి గంటి చంద్రారెడ్డి.**



రాజేంద్ర నగర్,జూన్07(నేటి శుభోదయ):పాలమాకుల గ్రామానికి అభివృద్ధి పనులు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతులు మీదుగా నిర్వహించడం జరుగుతుందా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడి గంటి చంద్ర రెడ్డి సూచించారు. శంషాబాద్ మండల మాజీ జడ్పిటిసి,మాజీ వైస్ ఎంపీపీ,సర్పంచ్లకు,మాజీ ఎంపీటీసీలు,పిఎసిఎస్ చైర్మన్ లు,డైరెక్టర్లు,వార్డు సభ్యులు,పార్టీ పదాధికారులకు,సీనియర్ నాయకులకు,మీడియా మిత్రులకు,పత్రికా సోదరులకు,ప్రాణ సమానమైన పార్టీ కుటుంబ సభ్యులందరికీ పార్టీ సందేశం ఏమనగా నేడు ఉదయం10.00 గంటలకు పాలమాకుల గ్రామంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించబడుతుందని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే చంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్ పాల్గొనుచున్నారు.కావున పైన తెలిపిన పార్టీ పదాధికారులు,నాయకులు,కార్యకర్తలు రావాల్సిందిగా కోరుతూ సమయపాలన పాటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము అని పార్టీ సీనియర్ నాయకులు కే చంద్రారెడ్డి కోరారు.

### 16వ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**-బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడాక మూడు డివిజన్లు కలిపి మండలం ఏర్పాటు**




వరంగల్ ప్రతినిధి, జూన్ 07 (నేటి శుభోదయ):దేశంలో గుణాత్మకమైన మార్పును సాధించే దిశగా బీఆర్ఎస్ ఉద్యమ స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు పురోగమించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మ రెడ్డి పిలుపునిచ్చారుగ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ లో ధర్మారం,జాన్‌పాక గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్‌కు వెన్నెముకలాంటివారని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. రానున్న రోజుల్లో




బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం 15వ,16,17వ డివిజన్లను మరియు సమీప ప్రాంతాలను కలుపుకుని ధర్మారాన్ని మండల కేంద్రంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.ప్రజల పరిసరాల రీత్య వరంగల్ నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెరగనున్న సర్కిళ్లను దృష్టిలో పెట్టుకొని ధర్మారం కి సర్కిల్ మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని అన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో రెండున్నర సంవత్సరాలుగా కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అంచనాలను అందుకోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలను అమలు చేయకుండా ప్రజలను నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వమే భరోసా అని అన్నారు.రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పాలనలోనే సాధ్యమైందని, రానున్న రోజుల్లో ప్రజల మద్దతుతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ అనుబంధ కమిటీల ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి పబ్‌లో 'గలీజ్' దందా బట్టబయలు..

### 9 మంది అదుపులోకి




కూకట్పల్లి, జూన్ 07(నేటిశుభోదయ)హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ప్రాంతంలో ఉన్న కింగ్స్ అండ్ క్వీన్స్ పబ్‌పై సైబరాబాద్ పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. డీసీపీ రితిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో పలు అక్రమ కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయి.పోలీసుల విచారణలో యువకులను ఆకర్షించేందుకు యువతులతో చాటింగ్ చేయించడం, నిబంధనలకు విరుద్ధంగా తెల్లవారుజాము వరకు పబ్ నిర్వహించడం, ప్రత్యేక డ్యాన్స్ ఫ్లోర్ల ద్వారా కస్టమర్లను ఆకర్షించడం వంటి అంశాలు బయటపడ్డాయి.ఈ సందర్భంగా పబ్ మేనేజర్‌తో పాటు యువతులు, కస్టమర్లు కలిపి మొత్తం 9 మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. పబ్ నిర్వహణలో పలు నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.నగరంలో అసాంఘిక కార్యకలాపాలు, చట్టవిరుద్ధంగా నడుస్తున్న పబ్‌లపై కఠిన చర్యలు కొనసాగుతాయని సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు.

## "క్రికెట్ ఆడేవాడు కుస్తీ ఏంటి కుస్తీ నుంచి మళ్ళీ రన్నింగ్ ఏంటి"




హైదరాబాద్, నేటి శుభోదయ :: ప్రస్తుతం సోషల్ మీడియాలో, సినిమా సర్కిల్స్‌లో 'పెద్ది' సినిమా కథాంశంపై కొంతమంది నెటిజన్లు ఏదో ఎగతాళిగా పోస్ట్‌లు పెడుతున్నారు. ఒకే వ్యక్తి విభిన్న క్రీడల్లో రాణించడం అసాధ్యమనే కోణంలో ట్రోలింగ్ చేస్తున్నారు. కానీ, క్రీడా చరిత్రను ఒక్కసారి తిరగేస్తే, ఇలాంటి మార్పులు కేవలం సాధ్యమే కాదు. చరిత్రలో అద్భుతాలు సృష్టించాయని స్పష్టమవుతుంది. సినిమా అనేది సమాజానికి లేదా నిజ జీవితానికి ప్రతిబింబం. ఒక పాత్ర ఒక రంగం నుంచి మరొక రంగానికి మారినప్పుడు దాని వెనుక బలమైన కారణాలు, శారీరక సామర్థ్యం ఉంటాయి.రామ్ చరణ్ చేసిన 'పెద్ది' పాత్రను ఎగతాళి చేసే వారు ఒక క్రీడాకారుడి ప్రతిభను, పట్టుదలను తక్కువగా అంచనా వేస్తున్నట్లే లెక్క. ప్రపంచవ్యాప్తంగా ఒక ఆటలో అగ్రస్థానంలో ఉండి, ఆ తర్వాత పూర్తిగా భిన్నమైన మరొక ఆటలోకి ప్రవేశించి సంచలనాలు సృష్టించిన మహామహులు ఎందరో ఉన్నారు. వారి గురించి తెలిస్తే 'పెద్ది' పాత్ర తీరుతెన్నుల గురించి ఎవరూ కామెంట్ చేయడానికి సాహసించరు. అలాంటి మల్టీ స్పోర్ట్స్ పర్సన్స్ విషయానికి వస్తే..

**- ఆండ్రూ ఫ్లింటాఫ్**

ఇంగ్లాండ్ క్రికెట్ చరిత్రలోనే అత్యంత ప్రతిభావంతుడైన ఆల్ రౌండర్లలో ఆండ్రూ ఫ్లింటాఫ్ ఒకరు. యాషెస్ సిరీస్ హీరోగా, మైదానంలో పరుగుల వరద పారించి, వికెట్లు పడగొట్టిన ఈ స్టార్ ఆల్ రౌండర్, క్రికెట్‌కు గుడ్ బై చెప్పిన తర్వాత ఏం చేశాడో తెలుసా? అందరినీ ఆశ్చర్యపరుస్తూ ప్రొఫెషనల్ హెవీవెయిట్ బాక్సర్‌గా రింగ్ లోకి అడుగుపెట్టారు. కఠినమైన శిక్షణ తీసుకుని, బాక్సింగ్‌లో కూడా తన పవర్ ఏంటో నిరూపించుకున్నారు.

**- జాంటీ రోడ్స్**

క్రికెట్ ప్రపంచంలో 'ఫ్లయింగ్ సౌతాఫ్రికన్'గా పేరుగాంచిన జాంటీ రోడ్స్ ఫీల్డింగ్ విన్యాసాలు అందరికీ గుర్తే. మైదానంలో చిరుతపులిలా దూకుతూ రనౌట్లు, క్యాచ్‌లు పట్టే జాంటీ రోడ్స్, కేవలం క్రికెటర్ మాత్రమే కాదు, ఒక అద్భుతమైన హాకీ ప్లేయర్ కూడా. 1996 సౌతాఫ్రికా హాకీ ప్లేయర్‌గా ఒలింపిక్స్‌లో ప్రాతినిధ్యం వహించిన రికార్డు కూడా ఆయనకు ఉంది. ఒక అంతర్జాతీయ స్థాయి అథ్లెట్ ఏ క్రీడలోనైనా రాణించగలడనడానికి జాంటీ రోడ్సే సాక్ష్యం.ఇక 'పెద్ది' విషయానికి వస్తే, ఊర్లో సరదాగా ఫ్రెండ్స్‌తో కలిసి క్రికెట్ ఆడే ఒక సాధారణ యువకుడు. అతనిలో సహజంగానే ఒక మంచి అథ్లెట్ ఉన్నాడు. తన శారీరక బలాన్ని, పట్టుదలను గుర్తించి, అత్యంత కఠినమైన, సాంప్రదాయ క్రీడ అయిన 'కుస్తీ'ని సీరియస్‌గా నేర్చుకుంటాడు. కుస్తీలో రాణించాలంటే అపారమైన స్టామినా, మైండ్ గేమ్ అవసరం. క్రీడాకారుల జీవితాల్లో గాయాలు చాలా సహజం. ఈ క్రమంలో ఒక ఆటగాడికి కాలు సహకరించకపోతే కెరీర్ ముగిసిపోయిందని అందరూ అనుకుంటారు. కానీ, గుండె నిండా పట్టుదల ఉన్నవాడు ఆగిపోడు. కుస్తీకి అవసరమైన భారీ కండరాల బలం తగ్గినా, తనలో ఉన్న రన్నింగ్ సామర్థ్యాన్ని నమ్ముకుని ఆ వైపు అడుగులు వేస్తాడు. ఇది కేవలం సినిమా కథ కాదు. గాయాల వల్ల తమ క్రీడలను మార్చుకుని ఒలింపిక్స్‌లో మెడల్స్ గెలిచిన ఎందరో రియల్ హీరోల కథ. ఒక క్రీడాకారుడికి బేసిక్ ఫిట్‌నెస్, రన్నింగ్ సామర్థ్యం, మానసిక దృఢత్వం ఉంటే అతను ఏ క్రీడనైనా త్వరగా అందిపుచ్చుకోగలడు.కాబట్టి, స్క్రీన్ మీద 'పెద్ది' చేసే ప్రయాణాన్ని లాజిక్ లేనిదిగా భావించి ఎగతాళి చేసే వాళ్లంతా ముందుగా క్రీడా చరిత్రను, ఒక అథ్లెట్ యొక్క శారీరక పరిణామ క్రమాన్ని తెలుసుకోవాలి. నిజ జీవితంలో ఆండ్రూ ఫ్లింటాఫ్, జాంటీ రోడ్స్ వంటి వాళ్ళు చేసిన విన్యాసాలనే మన నేటివిటీకి, ఎమోషన్స్‌కు జోడించి 'పెద్ది' పాత్ర రూపంలో థియేటర్లలోకి తీసుకొచ్చారు. ఆ పాత్రకు గౌరవం ఇవ్వకపోయినా పర్లేదు కానీ, ఎగతాళి మాటలతో కామెంట్స్ చేయడం ఆపండి మరి.

## ఆహారం మిగిలి ఉంటే వృధా చేయకండి సమాచారం ఇవ్వండి




**జన చైతన్య సమితి కార్యదర్శి సాంబశివరావు.**





పెదకూరపాడు,జూన్ 7(నేటి శుభోదయ):ఆహారం మిగిలి ఉంటే వృధా చేయకండి సమాచారము ఇవ్వండి మిగిలిన ఆహారాన్ని వృధా కాకుండా పేదలకు పెడతామని జనచైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు.గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం సిరిపురం గ్రామానికి చెందిన స్ఫూర్తి ఫౌండేషన్ నిర్వాహకులు కడియాల శివప్రసాద్ తండ్రి బాలయ్య పెద్దకర్మ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫంక్షన్లో భోజనం మిగిలిన విషయాన్ని పల్నాడు జిల్లా పెదకూరపాడు గ్రామానికి చెందిన జనచైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావుకు తెలిపారు.సాంబశివరావు వారి బృందంతో సిరిపురం వెళ్లి ఆహారాన్ని సేకరించి పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లూరు శాంతి కాలనీలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జన చైతన్య సమితి ప్రతినిధి షేక్ లియాఖాత్ ఆలీ మాట్లాడుతూ..కోటి విద్యలు కూటి కొరకేనని అన్నారు.ఈ కార్యక్రమంలో జనచైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు,ప్రతినిధులు మన్నవ శ్రీహర్ష,గోపి,గంధం వీర్లంక,కిన్నెర

## కేతగుడిపిలో 36 మందికి పైగా కాంగ్రెస్‌లో చేరిక

**డాక్టర్ షేక్ మహబూబ్ వలి సారథ్యంలో కార్యక్రమం**







మార్కాపురం/తర్లపాడు,జూన్ 07(నేటి శుభోదయ):ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఆధ్వర్యంలో మార్కాపురం జిల్లా తర్లపాడు మండలం కేతగుడిపి గ్రామంలో ఆదివారం 36 మందికి పైగా వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కేతగుడిపి గ్రామ ప్రజలు డాక్టర్ షేక్ మహబూబ్ వలిని ఆహ్వానించి, ఆయన సారథ్యంలో కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు, దృశలువలు వేసి ఘనంగా సత్కరించారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలు,పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని గమనిస్తున్నామని పేర్కొన్నారు.ఆయన నాయకత్వంలో తమ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.పార్టీలో చేరిన వారిలో బేతం కొండయ్య,బేతం, జాను, బేతం దానియేలు, సంతోష్,చిన్న గురవయ్య, కమలమ్మ, సెలో మీరు, గురవయ్య, బేతం పీటర్, గురువమ్మ,వెంకట స్వామీ,డోలు కోటయ్య,కాటకాల బల్కాసయ్య, ఇలియాక గలయ, కాటకాల బాలయ్య, ప్రశాంతి, సుశీలమ్మ, చిన్నయ, కే కాస్యమ్మ,జన్నిపోగు ఏసు,ం గీతం కాశయ్య,పి సన్నీ, పి సామెల్, నయొమని, బేతం కమనీ, బేతం కోటయ్య తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సమాన హక్కులు,గౌరవం కల్పిస్తుందని అన్నారు.పార్టీలో ఆధిపత్యం ఎవరి చేతిలోనూ ఉండదని,ప్రతి సామాన్య కార్యకర్తకు కూడా గౌరవప్రదమైన బాధ్యతలు అప్పగిస్తామని చెప్పారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవారికి తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు.రానున్న రోజుల్లో జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో తమ ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున చేరికల కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించారు.బీజేపీ పాలనపై ప్రజలు విసిగిపోయారని, రాష్ట్రంలోని ఇతర పార్టీలు కూడా కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నందున మైనారిటీలు, దళితులు, బడుగు బలహీన వర్గాలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ మహబూబ్ సుభాని,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు